జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 17 జూలై 2025 | సంపుటి: 18 | సంచిక: 131 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆషాఢ మాసము , దక్షణాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 06:00 AM , సూర్యాస్తమయం : 06:51 PM. దిన ఆనందాది యోగము : మిత్ర యోగము, ఫలితము: మిత్రుల వలన లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## జమ్మూ కశ్మీర్‌కు పూర్తి స్థాయి రాష్ట్ర హోదా

**ప్రధాని మోడీకి కాంగ్రెస్ నేతల లేఖ**

న్యూఢిల్లీ,జూలై16(ప్రజాజ్యోతి): జమ్మూ కశ్మీర్‌కు పూర్తి స్థాయి రాష్ట్ర హోదా కల్పించాలని కాంగ్రెస్ నాయకులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ

మిగతా1 2లో..

## మధ్యాహ్నం వేళల్లోనూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**ఆకస్మిక తనిఖీలు చేపడతామన్న ట్రాఫిక్ డిసిపి**

హైదరాబాద్,జూలై16(ప్రజాజ్యోతి): హైదరాబాద్ లో వాహనదారులకు ట్రాఫిక్ పోలీసులు షాక్ ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల విషయంలో మరింత స్పీడ్ పెంచేందుకు సిద్ధమవుతున్నారు.

మిగతా 2లో..

# కలిసి ముందుకు..!!

## తెలుగు రాష్ట్రాల జలవివాదాలకు చెక్

- ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు అంగీకారం
- సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఇరు రాష్ట్రాల సీఎంలు భేటీ
- ఇచ్చిపుచ్చుకునే వాతవరంలో చర్చలు జరిగాయన్న నిమ్మల



న్యూఢిల్లీ,జూలై16(ప్రజాజ్యోతి): తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి అడుగు పడింది. చర్చల ద్వారా పరిష్కరించుకోవడంతో పాటు కమిటీ ఏర్పాటు చేసి ముందుకు సాగాలని నిర్ణయించారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వరంలో జరిగిన భేటీ సుహృద్భావ వాతావరణంలో జరిగింది.. జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి.. నీటిపారుదల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు.. గోదావరి, కృష్ణా జలాల వినియోగం, ప్రాజెక్టుల నిర్మాణాలపై చర్చ సాగింది.. గంటన్నరపాటు సాగిన ఈ భేటీ ముగిసిన తర్వాత ఏపీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ.. సమావేశంలో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.. ఇచ్చిపుచ్చుకునే

మిగతా 2లో..

## బనకచర్లపై భేటీలో చర్చకు రాలేదు

- అపెక్స్ కమిటీ కాదు కనుక ప్రస్తావించలే
- కృష్ణా, గోదావరి జలాలపై ఉన్నతస్థాయి కమిటీ
- టెలమెట్రీల ఏర్పాటుకు ఇరు రాష్ట్రాలు అంగీకారం
- సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ,జూలై16(ప్రజాజ్యోతి): తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి జలాల అంశంలో ఉన్న సమస్యలపై చర్చించడానికి అధికారులు, ఇంజినీర్లతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ కమిటీ నివేదిక మేరకు తదుపరి చర్యలు ఉంటాయన్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్ర జలశక్తిశాఖ నిర్వహించిన సమావేశం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఏపీ ప్రభుత్వం నుంచి గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు కడతామన్న ప్రతిపాదన చర్చకు రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అజెండాలో వారు కడతామనే ప్రతిపాదనే చర్చకు రానప్పుడు ఆపాలన్న చర్చే ఉండదన్నారు. ఇది అపెక్స్ కమిటీ భేటీ- కాదని చెప్పారు. తెలంగాణ హక్కులను కేసీఆర్ గతంలో ఏపీకి ధారాదత్తం చేశారు. ఆయన చేసిన తప్పులను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో కేంద్ర ప్రభుత్వం కేవలం నిర్వాహక పాత్రే పోషించింది. కేంద్రం ఎవరివైపూ మాట్లాడలేదని రేవంత్‌రెడ్డి అన్నారు. అంతకుముందు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. అన్ని రిజర్వాయర్లు, కెనాల్స్ వద్ద యుద్ధప్రాతిపదికన టెలీమెట్రీలు ఏర్పాటు చేసేందుకు ఏపీ ప్రభుత్వం

మిగతా 2లో..

## త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్

**ఎంపిటిసి, జడ్పీటీసీ స్థానాల ఖరారు**

**రాష్ట్రంలో మొత్తం 31 జడ్పీ స్థానాలు**

**566 ఎంపీపీ, జడ్పీటీసీ, 5,773 ఎంపీటీసీ స్థానాలు**




హైదరాబాద్,జూలై16(ప్రజాజ్యోతి): త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో ప్రభుత్వం జడ్పీటీ-సీ, ఎంపీపీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ స్థానాలను ఖరారు చేస్తూ ప్రకటన చేసింది .జడ్పీటీసీ, ఎంపీటీ-సీ స్థానాలను తెలంగాణ ప్రభుత్వం ఖరారు చేసింది. రాష్ట్రంలో మొత్తం 31 జడ్పీ స్థానాలు, 566 ఎంపీపీ, జడ్పీటీ-సీ స్థానాలు.. 5,773 ఎంపీటీసీ స్థానాలు ఉన్నట్లు- తెలిపింది. 12,778 గ్రామ పంచాయతీలు, 1.12 లక్షల వార్డులు ఉన్నట్లు- పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం పంచాయతీ రాజ్ శాఖ సన్నాహాలు చేస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 2లో..

# నిధులు రాహుల్‌కు.. నీళ్లు బాబుకు..

- బూడిద తెలంగాణ ప్రజలకు..
- ఎక్స్ వేదికగా కేటీఆర్ వ్యంగ్య విమర్శలు
- సవాళ్లు విసరడం.. పారిపోవడం రేవంత్ నైజం
- ఇలాంటి వారు పదవుల్లోకి వస్తారని అంబేడ్కర్ ఊహించలేదు
- దళిత బంధు సాధనసమితి సమావేశంలో కేటీఆర్ ఫైర్

హైదరాబాద్,జూలై16(ప్రజాజ్యోతి): న్యూఢిల్లీలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్.. తన ఎక్స్ ఖాతా వేదికగా బుధవారం స్పందించారు. ముసుగు వీడింది, నిజం తేటతెల్లమయ్యిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 48వ ఢిల్లీ పర్యటన గుట్టు రట్టయ్యిందని వ్యంగ్యంగా పేర్కొన్నారు. నిధులు రాహుల్ గాంధీకి, నీళ్లు చంద్రబాబుకి అన్నారు. తెలంగాణా వ్యతిరేకిని ముఖ్యమంత్రిగా గెలిపించినందుకు.. బూడిద తెలంగాణ ప్రజలకి! అని తెలిపారు. బనకచర్ల గురించి చర్చే రాలేదని బుకాయించి.... గురుదక్షిణగా గోదావరి జలాలను అప్పచెప్పడం కోసమా నువ్వు గద్దెనెక్కింది? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీ-ఆర్ సూటిగా ప్రశ్నించారు. జై తెలంగాణ అనడానికి ఉన్న సిగ్గు.... నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల హక్కులను

మిగతా 12లో..

## టిజిబిజికెఎస్ ఇంచార్జ్‌గా మాజీ మంత్రి కొప్పల

- కార్మిక సంఘం నుంచి కవితకు ఉద్వాసన
- కేటీఆర్‌తో సమావేశమైన సంఘం నేతలు
- బీఆర్ఎస్‌కు అనుబంధంగా కార్మిక సంఘం

హైదరాబాద్,జూలై16(ప్రజాజ్యోతి): బిఆర్ఎస్ అనుబంధ సింగరేణి కార్మిక సంఘం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టిజిబిజికెఎస్ నుంచి ఎంఎల్‌సి కల్వకుంట్ల కవితను తొలగిస్తూ పార్టీ నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు టిజిబిజికెఎస్ వ్యవహారాల ఇంచార్జ్‌గా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకు టిజిబిజికెఎస్‌ను కల్వకుంట్ల కవిత గౌరవ అధ్యక్షురాలిగా ఉన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం కెటిఆర్‌తో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. తెలంగాణ బొగ్గుగని

మిగతా 2లో..



## మహిళలకు స్వయం ఉపాధి పథకాలు

- కోటిమందిని కోటీశ్వరులు చేసే బాధ్యత
- పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటుకు కృషి
- ఇందిరాశక్తి సంబరాల సభలో మంత్రి శ్రీధర్ బాబు

పెద్దపల్లి,జూలై16(ప్రజాజ్యోతి): మహిళలకు ఉపాధి కల్పించే కార్యక్రమాలు చేపట్టామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉండేలా కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. పెద్దపల్లిలో ఏర్పాటు-చేసిన ఇందిరాశక్తి సంబరాల సభకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, ఎమ్మెల్యే విజయరమణరావుతో కలిసి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

మిగతా 2లో..

## బనకచర్లపై చర్చ జరగలేదని అంటారా ?

**సిఎం రేవంత్ వ్యాఖ్యలపై హరీష్ రావు మండిపాటు**

హైదరాబాద్,జూలై16 (ప్రజాజ్యోతి): తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీలో మొదటి అంశమే బనకచర్ల అని భారత రాష్ట్ర సమితి నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కానీ.. బనకచర్ల ప్రస్తావనే రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని.. ఆయన మాటలు, చేతలకు పొంతన

మిగతా 12లో..

## ఏసీబీ వలలో పంచాయతీరాజ్ చీఫ్ ఇంజినీర్

**లంచం తీసుకుంటుండగా కనకరత్నం పట్టివేత**

హైదరాబాద్,జూలై16 (ప్రజాజ్యోతి): తెలంగాణ పంచాయతీరాజ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ కనకరత్నం ఏసీబీ వలలో చిక్కారు. డీఈ బదిలీ విషయంలో ఆయన రూ. 50వేలు డిమాండ్ చేశారు. లంచం డబ్బు

మిగతా 12లో..

## దసరా నాటికి ఉప్పల్ ఫ్లై ఓవర్ పూర్తి

**పనుల తీరును పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి**

హైదరాబాద్,జూలై16(ప్రజాజ్యోతి): ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నారపల్లి వరకు 8 కిలోమీటర్ల మేరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పేనులు శరవేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బుధవారం ప్రభుత్వం విఫ్ బీర్ల ఐలయ్య, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి వంతెన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట భువనగిరి వరంగల్ జాతీయ రహదారిపై దాదాపు 8 సంవత్సరాల క్రితం ప్రారంభించిన పనులు ఆర్థిక వనరులు, ఇతర కారణాల వల్ల తీవ్ర జాప్యం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం రాగానే ఈ పనులపై ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర మంత్రి నితిన్ గట్కారీతో సైతం చర్చలు జరిపి పనుల్లో వేగం పెంచామన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మొన్నటి వరకు పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ను సైతం మార్చి కొత్తవారికి పనులు అప్పగించామని కోమటిరెడ్డి వివరించారు. ప్రత్యేక శ్రద్ధతో పనుల్లో వేగాన్ని పెంచి పరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు. నగరంలో పివి ఎక్స్‌ప్రెస్ హైవే తర్వాత అతిపెద్ద ఫ్లైఓవర్ గా పేరున్నదని స్పష్టం చేశారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటు-లోకి తీసుకొస్తామని మంత్రి తెలియజేశారు.



నిర్మాణ పనులు అర్ధంతరంగా ఆపేయడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. గుంతల రోడ్డుపై అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కొన్ని కారణాల వల్ల కారిడార్ పనులు పూర్తి కాలేదని, ఈ విషయంలో ఎవరినీ తప్పు పట్టాల్సిన అవసరం లేదన్నారు. తొలుత నిర్మాణ పనులు చేపట్టిన గాయత్రీ సంస్థ తప్పుకోవడంతో పనులను మరో సంస్థకు అప్పగించామన్నారు. త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసి దసరా నాటికి అందుబాటు-లోకి తీసుకొస్తామని మంత్రి తెలిపారు.

# సంపాదకీయం

## చంద్రబాబుకు తలొగ్గుతున్న కేంద్రం !

దొడ్డిదారిన దోపిడీచేయాలి. ఏదో రకంగా డబ్బులు వెనకేసుకోవడం రాజకీయ నాయకులకు అలవాటుగా మారింది. ముఖ్యంగా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల పాలకులు అడ్డగోలు దోపిడీకి పాల్పడుతున్నా.. కేంద్రం చోద్యం చూస్తోంది. ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబుకు ఇప్పుడు బిజెపి వంతపాడుతోంది. ఆయన తానా అంటే..కేంద్రం తందానా అంటోంది. కారణం..బాబు ఎంపిల మద్దతుతో ఎన్డిఎ ప్రభుత్వం కొనసాగడమే. చాపకింద నీరులా చంద్రబాబు కూడా తనకు అనుకూలంగా ఉన్న పనులను మెల్లగా కానిచ్చే స్తున్నారు. మోడీ, అమిత్ షాలు కూడా బాబు పురమాయిస్తున్న పనులకు తలూపుతున్నారు. విశాఖ ఉక్కుకు నిధులు కేటాయించారు. పోలవరంకు నిధులు ఇచ్చారు. అమరావతికి నిధులు మంజూరు చేశారు. విశాఖలో యోగా డేను పెట్టి ప్రధానిని రప్పించారు. కేంద్రమంత్రులు ఎపికి వచ్చి వాలుతున్నారు. బాబుతో సంప్రదిం పులు చేస్తున్నారు. అశోకగజపతిని గవర్నర్‌ను చేశారు. ఇందులో కొన్ని రాష్ట్ర ప్రయోజనాలకు ఉద్దేశించినవే. అమరావతిలో ఇప్పటికే 35వేల ఎకరాలు సేకరించినా, అది సరిపోదంటూ..మరింత భూమికి బాబు ఎసరు పెట్టారు. మరో 40వేల ఎకరాల కోసం ప్రయత్నాలు మొదలు పెట్టారు. విభజన తరవాత తొలి ఐదేళ్ల కాలంలో అమరావతిని పూర్తి చేయలేదు. పోలవరంను పట్టాలకెక్కించలేదు. పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయలేదు. ఇప్పటికీ వారు కూడు,గూడు కోసం అల్లాడుతున్నా పట్టించుకోవడం లేదు. పోలవరం ఇప్పటికీ పూర్తి కాలేదు. ఎపిలో కలుపుకున్న ఐదు మండలాల సంగతి మాట్లాడడం లేదు. భద్రాచలం ఇవోపై దాడి చేసినా కిమ్మనడం లేదు. పోలవరం ఇంకా పూర్తికాకముందే పోలవరం-బనకచర్ల లింకు ప్రాజెక్టుపై చంద్రబాబు హడావిడి చేస్తుండడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. నీటి సమస్యలపై ఏనాడూ చర్చలకు పిలవని కేంద్రం చంద్రబాబు చెప్పగానే బనకచర్లపై మాట్లాడుకుందాం రా.. అంటూ తెలంగాణ సిఎంకు కూడా కబురు పెట్టారు. అసలు నీటి సమస్యలు పక్కకు పోయాయి. కొత్తగా బనకచర్లపై కేంద్రం కూడా గంగిరెద్దులా తలూపుతోంది. అసలు ఈ ప్రాజెక్టు సాధ్యమా కాదా అన్న కోణంలో ఎవ్వరూ ఆలోచించడం లేదు. ఆలోచిస్తే ఎక్కడ తమ పీఠాలు కదులుతాయో అని బిజెపి నేతలు భయంతో ఉన్నారు. తెలంగాణ ప్రాజెక్టులపై మాత్రం మాట్లాడడం లేదు. కాళేశ్వరం అక్రమాలపై మాట్లాడిన వారు చర్యలు తీసుకోవడం లేదు. అసలు చంద్రబాబు చేస్తున్న హడావిడి అంతా చూస్తుంటే బనకచర్ల మరో కాళేశ్వరంగా మారడం ఖాయమని చెప్పవచ్చు. కేవలం డబ్బుల కోసమే ఈ ప్రాజెక్టుపై తెగ ప్రచారం చేస్తున్నారని చెప్పవచ్చు. ఎందుకంటే ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల అప్పులపాలైన ఏపీ సర్కారు, బనకచర్ల కోసం మరో రూ. 82వేల కోట్ల అప్పు చేసేందుకు ఎందుకు తెగిస్తోందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అసలు అక్కడ వరద జలాలే లేవని కేంద్ర సంస్థలు చెబుతున్నా.. ఈ ప్రాజెక్ట్ మరో కాళేశ్వరంలా మారి, ఏపీ పాలిట తెల్ల ఏనుగు అవుతుందని అక్కడి ఇరిగేషన్ నిపుణులు, మేధావులు హెచ్చరిస్తున్నా చందరబాబు మాత్రం ఎక్కిడికి వెళ్లినా బనకచర్ల అంటూ తీవ్రంగా ప్రచారం చేస్తున్నారు. మిగులు జలాలు అంటూ పలవరిస్తున్నారు. దీని వెనుక అసలు కారణం వేరే ఉందనే వాదన వినిపిస్తున్నది. గతంలో తెలంగాణలో కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి లాంటి కీలక ప్రాజెక్టులతో పాటు అటు- ఏపీలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ లాంటి భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టి లక్షల కోట్లు సంపాదించిన ఓ బడా కాంట్రాక్ట్ సంస్థే.. ఇప్పుడు ఈ బనకచర్ల ప్రాజెక్టునూ చేపట్టేందుకు ముందుకు వచ్చినట్లు తెలిసింది. అవసరమైతే తెలంగాణ ప్రభుత్వాన్ని ఒప్పిస్తానని ఆ కాంట్రాక్ట్ సంస్థ ఆఫర్ ఇచ్చినట్లు అక్కడి అధికార, రాజకీయ, మేధావి వర్గాల్లో చర్చ జరుగుతున్నది. మొత్తమ్మీద 40,500 ఎకరాల వ్యవసాయ భూములు, 17 వేల ఎకరాల అటవీ భూములు సేకరించి, 18 గ్రామాలను ముంచి, 10 లిఫ్టులు పెట్టి, నెలనెలా కరెంట్‌కు వేల కోట్లు- ఖర్చు పెడ్తూ 575 కిలోమీటర్లకు గోదావరి నీళ్లు ఎత్తిపోయడం అసాధ్యమని వేరుగా చెప్పనక్కరలేదు. ఎందుకంటే కాళేశ్వరంలో ఇలాగే జరిగింది. మహాద్భుత కట్టడంగా ఆనాడు కెసిఆర్ ప్రచారం చేసి లక్షకోట్లు తగలేశారు. గోడకేసిన సున్నంలా చేశారు. కేవలం తమవారి, తన పొలాలు పారించుకునేలా కాళేశ్వరం డిజైన్ చేసుకున్నారు. ఈ విమర్శలపై ఆరోపణలు వచ్చినా పెద్దగా విచారణ సాగడం లేదు. కాళేశ్వరంలో ఎవరు ఎంత తిన్నారో కానీ అధికారులు మాత్రం కోట్లకు పడగ లెత్తారు. ఇందులో భాగస్వాములు అయిన అధికారులు ఎసిబికి చిక్కి కేసులు ఎదుర్కొంటున్నారు. ఊచలు లెక్క పెడుతున్నారు. ఇకపోతే బనకచర్ల పేరుతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసి, శ్రీశైలం నుంచి కృష్ణా నీటిని మళ్లించే ఎత్తుగడ కూడా ఇందులో దాగివుందని స్పష్టమవుతున్నది. బీఆర్‌ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టులో కెసిఆర్ అవలంబించిన విధానాలనే బనకచర్ల ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు ఫాలో అవుతున్నారని అనిపిస్తోంది. 10 లిఫ్టులు, 38 కిలోమీటర్ల పొడవైన సొరంగాల ద్వారా 575 కిలోమీటర్ల దూరంలో ఉన్న బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌కు గోదావరి నీళ్లను తరలించేలా పీబీ లింక్ ప్రాజెక్టును రూ.82 వేల కోట్లతో నిర్మించాలని ఏపీ నిర్ణయించింది. ఇది అంచనా మాత్రమే. ప్రాజెక్టు పూర్తయ్యే సరికి మొత్తం ఖర్చు రూ.లక్ష కోట్లు- దాటనుంది. ఈ క్రమంలో ఇప్పటికే పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు నీళ్లను తరలించే సెగ్మెంట్ పనులకు టెండర్లను పిలిచేందుకు ఏపీ సర్కారు రెడీ అవుతోంది. పనిలో పనిగా సెగ్మెంట్ పనులను సైతం సమాంతరంగా చేసే అంశంపైనా కసరత్తు చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో కీలక పనులు దక్కించుకున్న ఓ బడా కాంట్రాక్ట్ సంస్థే బనకచర్ల మెయిన్ వర్క్స్ చేపట్టేందుకు ముందుకు వచ్చి నట్లు తెలిసింది.దాదాపు రూ.50 వేల కోట్ల పనులను అప్పనంగా పంచే ప్రయత్నాలు జరుగుతున్నాయనే చర్చ ఏపీ అధికార, రాజకీయ, మేధావి వర్గాల్లో జరుగుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో దాదాపు 56 సబ్ కాంట్రాక్ట్ పనులను ఆనాటి బీఆర్‌ఎస్ సర్కారు ఇచ్చిందని కాళేశ్వరం కమిషన్ విచారణలో ఇప్పటికే తేలింది. ఇప్పుడు బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలోనూ అదే రీతిలో సబ్ కాంట్రాక్టుల దందాకు తెరలేపు తున్నట్టు తెలుస్తోంది. లక్షల కోట్లతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మించినా ప్రయోజనం ఉండదని మేధావులు సైతు అంగీకరిస్తున్నారు. పోలవరం పూర్తయితే తప్ప నీటి చుక్క కూడా తరలించే పరిస్థితి లేనప్పటికీ చంద్రబాబు మాత్రం బనకచర్ల ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేస్తానని చెప్పడంపై ఏపీలో ఇరిగేషన్ నిపుణులు, మేధావులు, ఆర్థికవేత్తల నుంచి విస్మయం వ్యక్తమవుతోంది. ఈ క్రమం లోనే బనకచర్లకు వ్యతిరేకంగా విజయవాడ కేంద్రంగా ఇటీవల ఆలోచనాపరుల వేదిక పురుడుపోసుకుంది. ఈ మేరకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వేదిక బాధ్యులు మాజీ డీజీపీ ఏబీ వెంకటేశ్వర్రావు, కంభంపాటి పాపారావు, అక్కినేని భవాని ప్రసాద్, టి.లక్ష్మీ నారాయణ ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశారు. ఇప్పటికే 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకు పోయిన ఏపీపై బనకచర్ల ప్రాజెక్టు మరో గుదిబండలా మారబోతోందని, అందుకే ప్రాజెక్టును అడ్డుకోవాలని ప్రజల్ని హెచ్చరిస్తున్నారు. దీనితో అయినా కేంద్రం ఇలాంటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది.

## మహిళలకు స్వయం ఉపాధి పథకాలు

మొదటిపేజీ తరువాయి..

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. పెద్దపల్లి జిల్లాలో మహిళా సంఘాల నుంచి 9 బస్సులను ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. గతంలో కొందరు పెద్దమనుషుల నుంచే ఆర్టీసీ బస్సులు అద్దెకు తీసుకునేవారు. విద్యార్థుల యూనిఫాంలు కుట్టే పనులను మహిళా సంఘాలకే అప్పగించాం. సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు-, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే అవకాశం కూడా మహిళలకే ఇచ్చాం. పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటు- చేస్తాం. మాజీ సీఎం కేసీఆర్ ఆంధ్ర ప్రాంతానికి నీళ్లు ఇవ్వడం గురించి మాత్రమే ఆలోచించారు. రాష్ట్ర జలహక్కుల విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ మేం రాజీపడేది లేదని శ్రీధర్‌బాబు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఆడబిడ్డలు ఆశీర్వదిస్తేనే ఇల్లు అయినా, ప్రభుత్వం అయినా చల్లగా ఉంటు-ందన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. ఏ వ్యాపారమైన మహిళలకే ఇవ్వాలని మంత్రి సీతక్క చెప్పారు. ఇల్లు ఇచ్చినా, రేషన్ కార్డు ఇచ్చినా మహిళల పేరు మీదే ఇవ్వాలంటు-న్నారు. రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో ఒకేసారి రూ.21వేల కోట్లు- వేశాం. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లు వేశాం. తక్కువ ఇబ్బందులు, ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను రైతులు ఎంచుకోవాలని సూచించారు. బీజేపీపై మంత్రి సీతక్క హాట్ కామెంట్స్ చేశారు. తాము బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తీసుకొస్తుంటే బీజేపీ జీర్ణించుకోలేకపోతోందన్నారు. బీసీల రిజర్వేషన్లకు బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకమే అని ఫైర్ అయ్యారు. బీసీల సాధికారత కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బీసీలకు రిజర్వేషన్లు రావాలన్నారు మంత్రి సీతక్క. ఈ సందర్భంగా తన శాఖ పరిధిలోని అంశాలపై, ఇతర ప్రభుత్వ పథకాలపై మాట్లాడారు.

# కలిసి ముందుకు.!!

మొదటిపేజీ తరువాయి..

వాతావరణంలో చర్చలు జరిగాయని తెలిపారు మంత్రి నిమ్మల.. తెలుగు ప్రజలంతా ఒక్కటే అనే స్ఫూర్తితో ఈ రోజు చర్చలు జరిగాయి. మూడు అంశాలపై నిర్ణయాలు జరిగాయి.. రిజర్వాయర్ల ద్వారా బయటకు వెళ్లే నీటిని లెక్కలు వేసేందుకు టెలిమెట్రీ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు.. శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు ప్రజల ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. శ్రీశైలం ప్రాజెక్ట్ కు మరమ్మత్తులు సత్వరమే చేపట్టాలని నిర్ణయించారు.. గోదావరి నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం హైదరాబాద్ లో, కృష్ణా నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం జరిగాయని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆ క్రమంలో శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులు, రక్షణ చర్యలపై ఈ సందర్భంగా చర్చించామన్నారు. నిపుణుల కమిటీ- నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారని పేర్కొన్నారు. కృష్ణా నది బోర్డు అమరావతిలో ఉండేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే గోదావరి బోర్డు తెలంగాణలో ఏర్పాటు- చేసేలా నిర్ణయించామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్ట్ మరమ్మతులు చేసేందుకు ఏపీ అంగీకారించిదన్నారు. అలాగే -టె-లిమెట్రీ- ఏర్పాటు-కు సైతం అంగీకరించామని మంత్రి నిమ్మల వివరించారు. తెలుగు రాష్ట్రాల



అమరావతిలో పెట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు- పేర్కొన్నారు నిమ్మల రామానాయుడు.. ఇక, తెలంగాణ ప్రస్తావించిన పలు అంశాల్లో సాంకేతిక అంశాలు ఇమిడి ఉన్నాయి.. కాబట్టి, ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం నేతృత్వంలో ఇరు రాష్ట్రాలకు చెందిన సాంకేతిక నిపుణులు, పాలనాపరమైన అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీ- ఏర్పాటు- చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. బనకచర్ల ప్రాజెక్ట్ తో పాటు, ఇతర అన్ని అంశాలను కూడా ఈ ప్రత్యేక కమిటీ- పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటుంది. జాప్యం లేకుండా, వచ్చే సోమవారం కల్లా ఈ కమిటీ- ఏర్పాటు- చేయాలని కూడా నిర్ణయం తీసుకున్నట్టు- తెలిపారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై నిపుణులతో కమిటీ- ఏర్పాటు- చేస్తామని కేంద్రం జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ స్పష్టం చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఈ కమిటీని సోమవారం లోపు ఏర్పాటు చేస్తామన్నా రన్నారు. ఈ కమిటీలో కేంద్ర, రాష్ట్రాల నిపుణులు ఉంటారని చెప్పారన్నారు. ఈ సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందన్నారు. ఇరు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో చర్చలు జల వివాదాలపై సుమారు గంటన్నర పాటు- ఈ సమావేశం జరిగింది. అయితే ఈ సమావేశంలో పోలవరం- బనకచర్ల ప్రాజెక్ట్ ఆవశ్యతను సీఎం చంద్రబాబు వివరించినట్లు- తెలుస్తుంది. గోదావరి నుంచి సముద్రంలోకి ఏటా 2 వేల నుంచి 3 వేల టీ-ఎంసీల నీరు సముద్రంలో కలుస్తాయని తెలిపారు. ఈ నీటిని బనకచర్ల ద్వారా రాయలసీమకు మళ్లిస్తే ఆ ప్రాంతానికి లబ్ది చేకూరుతోందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సోదాహరణగా ఈ భేటీలో వివరించారని సమాచారం.అలాగే అందుకు సంబంధించిన సమగ్ర వివరాలను సైతం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు ఆయన అందజేశారు. ఏ ఒక్క రాష్ట్రానికి ఇబ్బంది కలిగించకుండా.. సముద్రంలోకి వెళ్లే గోదావరి మిగులు జలాలను మాత్రమే వినియోగించుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేసినట్లు- తెలుస్తుంది. ఇక తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ఎజెండాలోని 13 అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆ ప్రాజెక్టల విషయంలో సీఎం చంద్రబాబు ఎటువంటి అభ్యంతరం తెలపలేదని తెలుస్తుంది.

## బనకచర్లపై భేటీలో చర్చకు రాలేదు

మొదటిపేజీ తరువాయి..

అంగీకరించిందని తెలిపారు. కృష్ణా నదీజలాల వాడకం లెక్కలపై అనుమానాలున్నాయి. టెలిమెట్రీలు ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాం. కేంద్రం నిధులు ఇవ్వకపోయినా రాష్ట్రమే నిధులు కేటాయిస్తుందని చెప్పాం. వీటి ఏర్పాటుపై గత ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించింది. ఈ భేటీ- సందర్భంగా టెలిమెట్రీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

## త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్

మొదటిపేజీ తరువాయి..

జిల్లా పరిషత్ టెరిటోరియల్ కాన్‌స్టిట్యూఎన్సీలు, మండల పరిషత్ టెరిటోరియల్ కాన్‌స్టిట్యూన్సీ స్థానాల సంఖ్యను ఖరారు చేసింది. మొత్తం 566 జడ్పీటీసీ, మండల ప్రజా పరిషత్ స్థానాలు, అలాగే 5,773 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమం చేసిందని చెప్పవచ్చు. ఈ స్థానాలు ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఉన్నాయి. అయితే, ఈసారి జడ్పీటీ-సీ, ఎంపీపీ స్థానాల సంఖ్య 539 నుంచి 566కి పెరిగింది. ఇది 31 జిల్లా పరిషత్‌లలో నిర్వహించబడుతుంది. ఎంపీటీసీ స్థానాల సంఖ్య కూడా 5,817 నుంచి 5,773కి కొద్దిగా తగ్గింది. ఈ ఎన్నికలను ఆగస్టులో జడ్పీటీ-సీ, ఎంపీటీ-సీ స్థానాలకు, సెప్టెంబరులో గ్రామ పంచాయతీలకు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 రిజర్వేషన్‌ను అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం రాష్ట్ర జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడానికి తీసుకున్న చర్యగా చెప్పవచ్చు. ఈ రిజర్వేషన్ విధానం కింద గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మండల యూనిట్లుగా, ఎంపీపీలు, జడ్పీటీ-సీలు జిల్లా యూనిట్లుగా, జడ్పీ చైర్పర్సన్‌లు రాష్ట్ర యూనిట్‌గా పరిగణించబడతాయి. ప్రభుత్వం ఈ రిజర్వేషన్‌ను అమలు చేయడానికి ఒక ఆర్డినెన్స్ జారీ చేయనుంది. దీనిని రాష్ట్ర గవర్నర్‌కు పంపించారు. ఈ ఆర్డినెన్స్ చట్టపరమైన సవాళ్లను ఎదుర్కొనే అవకాశం ఉన్నందున, ప్రభుత్వం హైకోర్టు, సుప్రీంకోర్టులో కేవియట్‌లను దాఖలు చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ ఎన్నికలు రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీలకు కీలక పోటీ-గా ఉంటాయి. ఈ ఎన్నికల ద్వారా కాంగ్రెస్ పార్టీ గ్రామీణ స్థాయిలో తమ పట్టును బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## టిజిబిజికెఎస్ ఇంచార్జ్‌గా మాజీ మంత్రి కొప్పుల

మొదటిపేజీ తరువాయి..

కార్మిక సంఘం బిఆర్‌ఎస్ పార్టీకి అనుబంధంగా అనేక కార్యక్రమాలను చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ దిశగా సింగరేణి ప్రాంతంలో ఉన్న పార్టీ ఎంఎల్‌ఎలు, ఇంఛార్జీలు, మాజీ మంత్రులతో సమన్వయం చేసుకోవాలని కెటిఆర్ దిశానిర్ధేశర చేశారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కోసం పార్టీ తరఫున ఇంచార్జ్‌గా ఇకపై బొగ్గు గని కార్మిక సంఘం వ్యవస్థాపక సభ్యులు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వ్యవహరిస్తారని ప్రకటించారు. కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యకలాపాలను పార్టీ తరఫున ముందుకు తీసుకుపోవాలని, సింగరేణి సమస్యలపై మరింత పెద్దఎత్తున పోరాటం చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు- తెలిపారు. సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామిని అమలు చేసేదాకా ప్రభుత్వంపై ప్రజాక్షేత్రంతో పాటు- అనేక ఇతర రూపాల్లో ఒత్తిడి తీసుకురావాలని దిశానిర్ధేశర చేవారు. పది సంవత్సరాల బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి కార్మికుల కోసం, సింగరేణి సంస్థ కోసం చేసిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా కార్మికుల్లోకి తీసుకుపోవాలని కెటిఆర్ సూచించారు. పది సంవత్సరాల కాలంలో సింగరేణితో పాటు- ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్న ఏ-కై-క లక్ష్యంతో కెసిఆర్ పనిచేశారని తెలిపారు. కేవలం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా



ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ-కరణలను బిఆర్‌ఎస్ తీవ్రంగా వ్యతిరేకించిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అడ్డగోలుగా అమలు చేయడానికి వీలుకాని హామీలు ఇచ్చిన తీరుగానే సింగరేణికి కూడా మోసం చేసిందని, ఈ అంశాలను కార్మికుల దృష్టికి తీసుకుపోవాలని నిర్ణయించినట్లు- పేర్కొన్నారు. సింగరేణి గనుల ప్రైవేటీ-కరణ కోసం బిజెపితో కలిసి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలపై గళమెత్తాలని తెలిపారు. బొగ్గుగని కార్మిక సంఘానికి పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు సహకారం అందిస్తుందని వెల్లడించారు. కార్మికులకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు. కార్మికుల కోసం పార్టీ లీగల్ సెల్ కూడా పూర్తిస్థాయి అండగా ఉంటుందని, ఏ కార్మికునికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసినా... చట్టబద్ధంగా ఎదుర్కొనేందుకు పార్టీ లీగల్ సెల్ సహకారం అందిస్తుందని తెలిపారు. త్వరలోనే సింగరేణి ప్రాంతంలో బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం ఉంటుందని కెటిఆర్ వెల్లడించారు.

## మధ్యాహ్నం వేళల్లోనూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

మొదటిపేజీ తరువాయి..

మధ్యాహ్నం కూడా తనిఖీలు చేసేందుకు ప్లాన్ రెడీ చేస్తున్నట్లుట్రాఫిక్ జాయింట్ సీపీ జోయెల్ డేవిస్ తెలిపారు. ఇకనుంచి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో సర్ప్రైజ్ డే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు- చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్ అంటే వీకెండ్స్ నైట్ మాత్రమే చేస్తారు అనే భావనలో ప్రజలు ఉన్నారు.. ఇక నుంచి డే-టైమ్ లో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు.

జూన్ నెలలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో స్కూల్ బస్ డ్రైవర్ లు మద్యం సేవించి పట్టుబడటం ఆందోళన కలిగించిందని అన్నారు. 35 మంది స్కూల్ బస్ డ్రైవర్లు పట్టపగలు డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరకడం షాక్ కి గురి చేసిందని అన్నారు. బస్, వ్యాన్, ఆటో డ్రైవర్లు ఉదయం వేళలో మద్యం సేవించి వాహనాలు నడుపుతునట్లు- గుర్తించినట్లు చెప్పారు. ఉదయం వేళల్లో స్కూల్ బస్ డ్రైవర్లు, ఇతర వ్యాన్, ఆటో డ్రైవర్లు మద్యం సేవించి నడపటం వలన ప్రమాదాలు పెరుగుతున్నాయని.. ఇకనుంచి అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రుల్లోనే కాదు.. ఉదయం కూడా కొన్ని ఏరియాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేయాలని భావించినట్లు చెప్పారు. మైనర్ లు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ చెప్పారు.మొత్తం 4500 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసినట్లు-.. 2800 వాహనాల వెహికిల్ రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేసేందుకు ట్రాన్స్ పోర్ట్ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు- చెప్పారు.

## జమ్మూ కశ్మీర్‌కు పూర్తి స్థాయి రాష్ట్ర హోదా

మొదటిపేజీ తరువాయి..

ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఓ లేఖ పంపించారు. ఇది హోదా పునరుద్ధరణే అవుతుందని వివరించారు. 21 నుంచి ఆరంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలోనే కేంద్ర ప్రభుత్వం స్పందించాల్సి ఉంది. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాసంపూర్ణ స్థాయిలో దక్కేలా చేసేందుకు తగు బిల్లు తీసుకువచ్చి, చట్టం రూపొందించాలని ఈ లేఖలో వీరిరువురు తెలిపారు. రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేతగా రాహుల్ ఉన్నారు. బుధవారం వారు పంపించిన లేఖ రాజకీయ వర్గాలలో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆర్టికల్ 370 రద్దు తరువాత జెకె స్వరూపం మారింది. కేంద్ర పాలిత ప్రాంతం అయింది. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సి ఉంది. లడఖ్‌ను రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్‌లో చేర్చాలని కూడా ఈ లేఖలో తెలిపారు. ప్రధాని మోడీ ఈ విషయాలలో స్పందించాల్సి ఉందన్నారు. గడిచిన ఐదేళ్లుగా జమ్మూ కశ్మీర్ ప్రజలకు రాష్ట్ర హోదా లేకుండా పోయింది. అక్కడి జనం ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్రం స్పందించాల్సి ఉందని, జనాభిప్రాయం మేరకు ఇందుకోసం చట్టం తీసుకురావడమే ప్రధాన అంశం అవుతుందని తెలిపారు. జమ్మూకశ్మీరీల డిమాండ్‌లో నిజాయితీ ఉంది. పైగా రాష్ట్రహోదా చట్టబద్ధం. వారి రాజ్యాంగ , ప్రజాస్వామిక హక్కుగా రాష్ట్ర హోదా ఉందని తెలిపారు. గతంలో కేంద్ర పాలిత ప్రాంతాలకు రాష్ట్రాల హోదా కట్టబెట్టిన సందర్భాలు ఉన్నాయి. జమ్మూ కశ్మీర్



విషయంలో ఇందుకు విరుద్ధంగా జరిగింది. స్వాతంత్ర్య భారతదేశంలో తొలిసారిగా ఓ [illegible] రాష్ట్ర ప్రతిపత్తిని కుదించి కేంద్ర పాలిత ప్రాంతం (యుటి) చేసేశారని విమర్శించారు. ప్రధాని మోడీ పలు సార్లు రాష్ట్ర హోదా కల్పించడం జరుగుతుందని చెప్పారని, 2024 మే 19న భువనేశ్వర్‌లో జరిగిన సభలో ఈ రాష్ట్ర హోదా కల్పిస్తామని చెప్పారని, దీనిని తాము గుర్తు చేస్తున్నామని లేఖలో తెలిపారు. శ్రీనగర్‌లో కూడా మోడీ ఇదేచెప్పారని, పార్లమెంట్‌లో చెప్పినట్లు-గానే ఈ హామీ నిలబెట్టు-కుంటామని కేంద్రం చివరికి సుప్రీంకోర్టుకు కూడా తెలియచేసుకుందని ఇరువురు నేతలు తెలిపారు. సాధ్యమైనంత వరకూ తొందరల్లోనే పునరుద్ధరణ జరుగుతుందని చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తున్నామని లేఖలో పేర్కొన్నారు. కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్న లడఖ్ ప్రాంతీయుల హక్కులు వారి భూములు, గుర్తింపు, వారి సాంస్కృతిక విశిష్టతల పరిరక్షణకు ప్రత్యేకించి ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి కేంద్రం చర్యలు తీసుకోవల్సి ఉంది. ఇది ఈ యుటిని రాజ్యాంగపు ఆరో షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా సిద్ధిస్తుందని తెలిపారు. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణకు కాంగ్రెస్ నేతల లేఖ పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ సెషన్ నేపథ్యంలో ఈ డిమాండ్‌ను ఖర్గే, రాహుల్ ప్రధానికి తెలియచేయడాన్ని తాము స్వాగతిస్తున్నామని ఆయన స్పందించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో యూరియ రాలేదు..



**బెజ్జూర్ జూలై 16 (ప్రజాజ్యోతి) :** మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలో రైతులకు యూరియ అందడం లేదని తెలుసుకున్న, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు.డా.ఆర్ఎస్ ప్రవీణ్ రైతులతో కలిసి ఆందోళన చేపట్టారు.ఆఫీసులో యూరియా కోసం బారులు తీరిన రైతులను కలిశారు.వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ అధికారులు రైతులం దరికీ సమానంగా యూరియ పంపిణీ చేయకుండా, పార్టీ కార్యకర్తలకు ఎలా పంపిణీ చేస్తున్నారని నిలదీశారు.యూరియా బస్తాలు దళారులకు ఎలా అందుతున్నాయని,ఫెర్టిలైజర్ షాపుల్లో యూరియ బస్తాలు అదికదరలకు అమ్ముతున్నారని, వారిపై విజిలెన్స్ దాడులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ధర బస్తాకు రూ.265 అయితే, అధిక రేట్లకు ఎలా అమ్ముతు న్నారని మండిపడ్డారు. అధిక ధరలకు యూరియ అమ్ముతున్న దళారులపై పిడి యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలో రాజకీయ నాయకుల ప్రమేయం ఎందుకు ఉందని నిలదీశారు.రాజకీయ నాయకుల ఇండ్ల ముందు ప్రజలకు యూరియ ఎలా పంచుతారని ఆగ్రహంవ్యక్తం చేశారు. అందుకు కారకులైన డీలర్ల లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ పాలనలో ఎన్నడూ రైతులు యూరియ కోసం అవస్థలు పడలేదని గుర్తుచేశారు.రైతు బంధు,రైతు భరోసా,రైతు భీమా సకాలంలో సక్రమంగా అమలయ్యిందన్నారు. ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబుకు రైతులు,రైతుల సమస్యల పట్ల సోయి లేదని విమర్శించారు. కేవలం ఆయన సొంత రెబ్బెన గ్రామానికి యూరియ అందితే చాలని,సిర్పూర్ నియోజకవర్గం ఏమై పోయినా ఆయనకు సంబంధం లేదని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో బెజ్జూరు మండల బిఆర్ఎస్ కన్వీనర్ సారయ్య,ఖాజా,ఫసి రైతులు తదితరులు పాల్గొన్నారు.

11

బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రజా ప్రభుత్వ ఘనత
– ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్

**ఖానాపూర్ జూలై 16 (ప్రజా జ్యోతి) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ క్యాబినెట్ నిర్ణయం చేయడం తెలంగాణ ప్రజా ప్రభుత్వం గనతేనని ఆదివాసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద నాయక్అన్నారు ఈ సందర్భంగా బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ కుల జనన సామాజిక విప్లవానికి నాంది పలికే విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నందన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం బీసీలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు గత పది ఏళ్లలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చిన పాపనా పోలేదని విమర్శించారు నేడు ఇంద్రమ్మ ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు రైతు రుణమాఫీ రైతు భరోసా మహాలక్ష్మి ఉచిత బస్సు జీరో బిల్లు కరెంటు ఆరోగ్యశ్రీ 10 లక్షల ఎన్నోసంక్షేమ పథకాలు మంజురు చేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించిన ప్రభుత్వానికి బీసీలంతా రుణపడి ఉండాలన్నారు బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగా లేనప్పటికీ ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు వెళుతుందన్నారు పేదల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మంత్రి పొన్నం ప్రభాకర్ ఖానాపూర్ నియోజకవర్గసహస ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ నిరంతరం కృషి చేస్తున్నారని ఆదివాసి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గోవింద నాయక్ కొనియాడారు.

## విడిసి ఆధ్వర్యంలో 18న తిమ్మాపూర్ మహాలక్ష్మి పండుగ



**ఖానాపూర్ జూలై 16 (ప్రజాజ్యోతి) :** అమ్మలగన్న అమ్మ గ్రామ పొలిమేర దేవత శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మి అమ్మవారి పండుగ ఈనెల 18న విడిసి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని అధ్యక్షులు బిసి రాజన్న ఒక ప్రకటనలో తెలిపారు తిమ్మాపూర్ పరిధిలోగల మహా లక్ష్మి అమ్మవారి ఆలయం శివాజీ నగర్ కాలనీలో అత్యంత వైభవంగా శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంటకు శాంతినగర్ నుంచి అమ్మ వారి పట్టు వస్త్రాలుఒడి బియ్యం ఊరేగింపు మేల తాళాలు డబ్బు చప్పులు పోతరాజుల విన్యాసంతో పాటు శివసత్తుల పూనకాలతో జర్ప బడుతుందని అన్నారు ఈ కార్యక్రమాన్ని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రకటనలో కోరారు.

## ఐటిడిప పాఠశాలను తనిఖీ చేసిన ఎసిఎంవో శివాజీ



**ఖానాపూర్ జూలై 16(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని అడవి సారంగాపూర్లో గల ఐటి డిఎ పాఠశాలను ఏ సీఎం శివాజీ బుధవారం తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాల పారిశుభ్రతతో పాటు విద్యార్థులకు బోధన పద్ధతులను ఉపాధ్యాయుడని అడిగి విద్యార్థులతో సమస్యలను తెలుసుకున్నారు పాఠశాలకు నిత్యం హాజరుకావాలని అన్నారు ఈ కార్యక్రమంలో సెర్ఫ్ జంగు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## పాత ఎల్లాపూర్లో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం





**ఖానాపూర్ జూలై 16 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్లో బుధవారం ఎంపీడీవో సునీత ఎంపీ ఓ రత్నాకర్ రావు ఎస్ ఎస్ జి కల్పన ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత స్వచ్ఛ సర్వేక్షన్ బృందం పాల్గొంది. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2025 లో పాత ఎల్లాపూర్ గ్రామపంచాయతీ దినిలో భాగంగా గ్రామ పారిశుధ్య నిర్వహణ ప్రజారోగ్యంపై ఆరా తీసి అభివృద్ధిని గుర్తించడంలో భాగంగా గ్రామంలోని అంగన్వాడి పాఠశాల తనిఖీ మరుగు దొడ్లను సోక్పిట్ లనుసెగ్రిగేషన్ షెడ్ను సందర్శించడం జరిగింది.

## ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

కేంద్ర రోడ్డు రవాణా రహదారులు కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్ర







**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి జులై 16 ప్రజా జ్యోతి :** కొమురం భీం జిల్లాలోని ప్రజలు వివిధ అనారోగ్య సమస్యలపై ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించా లని కేంద్ర రోడ్డు రవాణా రహదారులు కార్పొ రేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్ర అన్నారు కొమురం భీం జిల్లాలోని వాం కిడి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనప కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు కోవ లక్ష్మిలతో కలిసి సందర్శించి ఔషధ నిల్వల గదిని పరిశీలించి ఆసుపత్రిలో అందు తున్న వైద్య సేవలపై రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా వైద్యులు సిబ్బందికి సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అవసరమైన మందులను అందు బాటులో ఉంచుకోవాలని సూచించారు జాతీయ ఆరోగ్య మిషన్ కింద వచ్చే నిధులను సద్వినియోగం చేసుకోవాలని గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు.

గర్భిణులు సకా లంలో అవసరమైన పరీక్షలు నిర్వహించుకునేలా వారికి అవగాహన కల్పిం చాలని గర్భస్థ సమయంలో పాటించవలసిన జాగ్రత్తలపై గర్భిణులకు వివరించాలని తెలిపారు. అనంతరం వాంకిడి మండలంలోని లింబుగూడ పి.వి.టి. జి. గ్రామంలో ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద 60 లక్షల రూపాయల నిధులతో నిర్మిం చిన బహుళార్థక ప్రయోజన కేంద్రాన్ని సంద ర్శించి అంగన్వాడి కేంద్రం, ఆరోగ్య కేంద్రం కంప్యూటర్ తరగతిగది పంచాయతీ కార్యదర్శి గదిని పరిశీలించారు. వెబ్ సైట్ ద్వారా ఖాన్ ఆన్లైన్ తరగతులను విద్యార్థులతో కలిసి వీక్షిం చారు. గ్రామాలలో బహుళార్థక ప్రయోజన కేంద్రాలు సంతృప్తికరంగా ఉన్నాయని ఈ కేంద్రాల ద్వారా అన్ని రకాల సేవలు ఒకే చోట అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు కేంద్ర సహాయ మంత్రి అధికారులతో కలిసి ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా సంక్షేమ అధికారి ఆడేపు భాస్కర్ జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలు మహిళలుకు పిల్లల సంక్షేమానికి కృషి

కేంద్ర రోడ్డు రవాణా రహదారులు కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్ర









**కొమరం భీం జిల్లా ప్రతినిధి జులై 16 ప్రజాజ్యోతి :** అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణులు బాలింతలు పిల్లలు, కిశోర బాలికల సంక్షేమానికి చర్యలు తీసుకోవడం జరుగుతుం దని కేంద్ర రోడ్డు రవాణా రహదారులు కార్పొ రేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్ర అన్నారు కొమురంభీం జిల్లా కేంద్రం లోని జనకాపూర్లో ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద 19 లక్షల రూపాయలతో నిర్మిం చిన ఆదర్శ అంగన్వాడి కేంద్రాన్ని కొమురం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనప కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి ఆసిఫా బాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మిలతో కలిసి సందర్శించి కేంద్రంలో గర్భి ణులు బాలింతలు పిల్లలకు అందిస్తున్న పోషక ఆహారంపై సమీక్షించి పిల్లలతో అక్షరాభ్యాసం చేయించి వంటశాలను పరిశీలించారు అంగన్వాడి కేంద్రంలో పిల్లలు టీచర్లు ఏక రూప దుస్తులు ధరించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భి ణులు బాలింతలు, చిన్నపిల్లలకు సరైన సమ యంలో పోషక ఆహారాన్ని అందించాలని బరువు ఎత్తు తక్కువ ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులు ఆం గ్లంలో వ్రాసిన కథలపై విద్యార్థులకు ప్రశంసా పత్రాలు ధ్రువపత్రాలు అందజేశారు భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ సౌజన్యంతో అందించిన సంచార సైన్స్ ప్రయోగశాలను పరిశీలించారు కొమురం భీం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి సిర్పూర్ ఆసిఫాబాద్ నియోజకవర్గాల శాసన సభ్యులు హరీష్ బాబు కోవ లక్ష్మిలతో కలిసి సందర్శించి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడు తున్న వారికి సేవలు అందిస్తున్న డయాలసిస్ సెంటర్ ను పరిశీలించి ఆసుపత్రిలోని వివిధ వార్డులలో చికిత్సలు పొందుతున్న ప్రజలతో మాట్లాడి వారికి మెరుగైన వైద్య సేవలు అందిం చాలని ఆసుపత్రి పర్యవేక్షకులను ఆదేశించారు ప్రభుత్వ వైద్య కళాశాలలో చదువుతున్న వైద్య విద్యార్థుల వివరాలు వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి ని అడిగి తెలుసుకున్నారు కొమరం భీమ్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కు చేరుకున్న కేంద్ర సహాయ మంత్రి బృందాన్ని భవన సముదాయం లోని స్టేట్ చాంబర్లో శాలువాలతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి జిల్లా సంక్షేమ అధికారి ఆడేపు భాస్కర్ జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డిఆర్ఎఫ్ టీం విన్యాసాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

జిల్లాలో విపత్తుల పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచన







**నర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 16, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో వర్షాలు, అకాల వరదలు సంభ వించిన సందర్భంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం చించోలి.బి సమీపంలోని ప్రభుత్వ మైనారిటీ పాఠశాలలో నిర్వహించిన విపత్తు నిర్వహణ శిక్షణా కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రం నుంచి వచ్చిన ఎన్డిఆర్ఎఫ్ బృందం సహాయక విన్యా సాలు, ప్రజలకు అవగాహన కల్పించే ప్రదర్శన లను కలెక్టర్ పరిశీలించి, బృంద సభ్యుల పనితీ రును అభినందించారు. వారి వద్ద ఉన్న ఆధునిక పరికరాల వినియోగం, అత్యవసర పరిస్థితుల్లో అవి ఎలా ఉపయోగపడతాయన్న అంశాలపై కలెక్టర్ అధికారులనుంచి వివరాలు అడిగి తెలు సుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, గత కొన్ని సంవత్సరాలుగా గోదావరి స్వర్ణ, ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టుల పరివాహక ప్రాంతాలు, జీఎన్ఆర్ కాలనీ తదితర లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు వరదల కారణంగా ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరదల సమయంలో ముందస్తు చర్యలు చేపట్టేందుకు జిల్లా స్థాయిలో ఫ్లడ్ మాన్యువల్ తయారు చేసి నట్లు పేర్కొన్నారు. కడెం, ఖానాపూర్, సారంగా పూర్, దస్తురాబాద్, బైంసా మండలాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పిం చేందుకు గత 15 రోజులుగా ఎన్డిఆర్ఎఫ్ బృందం పనిచేస్తుందని తెలిపారు. వరదల వలన ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విపత్తు సమయంలో కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్రూమ్ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మైనార్టీ పాఠశాల ప్రాంగణంలో కలెక్టర్, అదనపు కలెక్టర్లు మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, తహసీల్దార్ రాజు, ఎంపిడిఓ లక్ష్మీకాం తం, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సదర్మాట్ కెనాల్తో ఖానాపూర్ రైతంగానికి రెండు పంటలు నీటి మళ్లింపుపై సీఎంతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం

– ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యేబొజ్జుపటేల్ ప్రత్యేక చర్చ – హర్షం వ్యక్తం చేస్తున్న ఖానాపూర్ కడెం మండల రైతాంగం





**ఖానాపూర్ జూలై 16(ప్రజాజ్యోతి) :** ఖానా పూర్ కడెం మండల రైతంగానికి జీవనాధారం అయినా సదర్ మాట్ కె నాల్తొ ఈ ప్రాంత రైతులకు రెండు పంటలకు నీరు అందే విధంగా గోదావరి జలాలను ఎలా ఉపయోగించుకోవాలో సంబంధిత నీటిపారుదల అధికారులతో చొరవ తీసుకొని ప్రత్యేక చర్చ ఇటీవల కడెం ప్రాజెక్టు నీటి విడుదల సందర్భంగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జపటేల్ జరపడం పట్ల ఖానాపూర్ కడెం మండల రైతాంగం హర్షం వ్యక్తం చేస్తుంది గత ప్రభుత్వంలో ఖానాపూర్లో నిర్మించాల్సిన శతా బ్దాల చరిత్ర కలిగిన నైజాం ప్రభుత్వ కాలంలోని కెనాల్ బ్యారేజ్ ను ప్రక్క నియోజకవర్గంకు తీసుకెళ్లి ఈ ప్రాంత కలను నిర్వీర్యం చేసిన అసమర్థత పాలన గతంలో జరిగింది.

బ్యారేజ్ పొనకల్ లొ నిర్మించి ఇక్కడ రైతాంగానికి ప్రత్యేక కెనాల్ నిర్మిస్తామన్న హామీ తుంగలో తొక్కేశారు దీంతో ఇక్కడ రైతాంగం నిరాశ నిస్రులతో ఉన్న విషయాన్ని గమనించిన ఆదివాసి పోరు బిడ్డ సమస్య ఎక్కడుంటే సత్వర పరిష్కారానికి వ్యక్తిగతంగా కృషి సల్పే వ్యక్తిగా అధికారులతో సదర్ మాట్ కెనాల్పై పూర్తి వివరాలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు ఈ ప్రాంతానికి బ్యారేజీ నుండి ప్రత్యేకంగా 7 కిలోమీటర్ల కెనాల్ నిర్మించాల్సిన అవసరం ఉందని గుర్తించి దీనికోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి నిధులు ప్రత్యేకంగా తీసుకొచ్చే బాధ్యత తమదే అని అధికారులకు భరోసా కల్పించారు. త్వరలోనే ప్రణాళికలు సిద్ధం చేసి తమకు పంపాలని ఆదేశించారు ఈ మేరకు సదర్ మాట్ సాధన సమితి సభ్యులు పురపాటి రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే బొజ్జ పటేల్ కు ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలి

– కలెక్టర్ అభిలాష అభినవ్





నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 16, (ప్రజాజ్యోతి) : జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ ఆసుపత్రు లకు ధీటుగా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం నిర్మల్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసు పత్రిని కలెక్టర్ ఆకస్మికంగా సంద ర్శించి పలు విభాగాలను పరిశీలిం చారు. ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటైన చిన్నపిల్లల వైద్య విభా గాన్ని పరిశీలించిన కలెక్టర్, చిన్నారులకు అన్ని రకాల వైద్య సేవలు మెరుగ్గా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, ఔట్ పేషెంట్ వార్డుల్లో చికిత్స కోసం వచ్చిన ప్రజలతో మాట్లాడుతూ, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కాలానుగుణ వ్యాధుల కారణంగా రోగుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. రోజువారీగా ఓపీ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఆసుపత్రిలోని మందుల గదులు, టీకా నిల్వలపై వివరాలు తెలుసుకుని, అవసరమైనన్ని మందులు, వ్యాక్సిన్లు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఇన్పేషెంట్ వార్డును సందర్శించిన కలెక్టర్, చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలతో వైద్యం అందించడం జరుగుతుందని భరోసా కల్పించారు. అనంతరం ల్యాబొరేటరీ విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, అందుబాటులో ఉన్న పరీక్షల వివరాలు తెలుసుకుని, అవసరమైన అన్ని రోగ నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆసుపత్రిలో పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు జీడియాట్రిక్ వార్డును పరిశీలించిన కలెక్టర్, వృద్ధులకు అందుతున్న వైద్య సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. అవసరమైతే అదనపు సిబ్బంది నియమించి, పరిశుభ్రత, ఔషధాల లభ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే, అవుట్పోస్ట్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని, పార్కింగ్ ఏర్పాట్లను మెరుగుపర్చాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనలో ఆసుపత్రి పర్యవేక్షకుడు గోపాల్ సింగ్, వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డుల అవినీతిపై అదనపు కలెక్టర్కు ఫిర్యాదు

– రేషన్ కార్డుల జారిపై జరుగుతున్న అవినీతిని అరికట్టాలి
– రేషన్ కార్డుకు రూపాయలు 500నుంచి 5000 వేలు డిమాండ్
– డి ఎస్ ఓ వాజీద్ అలీమాట్లాడే – పద్ధతి మార్చుకోవాలి
– అడిషినల్ కలెక్టర్ శ్యామల దేవికి వినతిపత్రం అందజేసిన బజార్ హత్నూర్ బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మజార్



**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 16 జూలై :** నూతన రేషన్ కార్డుల జారీలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు మజార్ బుధవారం అన్నారు. ఆదిలాబాద్ అడిషినల్ కలెక్టర్ శ్యామల దేవికి ఈ విషయం పై వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో ఫిబ్రవరిలో మీసేవ ద్వారా రేషన్ కార్డులకోసం పేదలు దరఖాస్తు చేసుకున్నవి డీసీఎస్ఓలో పెండింగ్లో ఉంచారని అన్నారు.పెదలైన లబ్ధిదారుల దగ్గర నుండి మధ్యవర్తుల ద్వారా రూపాయలు 500 నుంచి 5000 వరకు వసూళ్లకు కొందరు పాల్పడుతున్నారని ఆరోపణలు చేశారు. వసూళ్ల సంగతి లబ్ధిదారులు తమ వద్దకు వచ్చి తెలియజేస్తున్నా రనిపేర్కొన్నారు. అవినీతికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. నెలల పాటుగాడీసీఎస్ఓలోపెండింగ్లో ఉన్నాయని డి ఎస్ ఓ వాజిద్ అలీని ప్రశ్నించగా, అందరి గురించి అడుగటానికి నీవెవరు? అని ఎలక్షన్లలో నిల్చొని గెలిచి వచ్చి మాట్లాడమనిఆయన దురుసుగాసమాధానం ఇవ్వడ%ళి%తో అడిషినల్ కలెక్టర్ వద్ద ఫిర్యాదు చేసి,డి ఎస్ ఓ మాట్లాడే తీరు బాగా లేదన్నారు.తాము అందజేసిన లిస్ట్ లబ్దిదారుల రేషన్ కార్డులను తక్షణమే మంజూరు చేయాలనిడిమాండ్ చేశారు. మజర్తో పాటు బజార్ హత్నూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షుడు దుబ్బుల చంద్ర శేఖర్, ప్రభాకర్, సాయి, రాము తదితరులు ఉన్నారు.

## జూనియర్ కళాశాలలలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి

– కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 16, (ప్రజాజ్యోతి) :** జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతులను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్ కళాశాలలలో మౌలిక వసతులు కల్పించేందుకు నిర్వహించిన సమీక్షా సమావేశం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్యా బోధనతో పాటు, మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాల్లో మొత్తం 13 ప్రభుత్వ కళాశాలలు ఉన్నాయని, 2417 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో ప్రవేశాల సంఖ్యను పెంచేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. మెరుగైన విద్య బోధనతో పాటు అవసరం ఉన్న కళాశాలల్లో పైకప్పుల లీకేజీలు, మరమ్మత్తులు, అదనపు మరుగుదొడ్లు, ఫ్లోరింగ్, ఆర్. ఓ ప్లాంట్, తలుపులు, కిటికీలు తదితర అంశాలపై సంబంధిత అధికారులు నివేదిక అందజేయాలని సూచించారు. అవసరమైన చోట ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా పనులు చేపట్టాలని, దశలవారీగా అభివృద్ధి పనులు పూర్తిచేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి పరుశురాం, డిపి ఓ శ్రీనివాస్, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, కళాశాలల ప్రిన్సిపల్స్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఆర్థిక అభివృద్ధి సాధ్యం..!

– వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి, జులై 16 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని నేడు గ్రామాలలో హామీల అమలుతో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. బుధవారం ఖిల్లా గణపురం మండల కేంద్రంలో ఖిల్లా గట్టు ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో పల్లె ప్రకృతి వనం వద్ద నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అలనాటి వేణుగోపాల స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని అన్నదాతలకు మంజూరైన రాయితీ రుణాల కు సంబంధించిన పత్రాలను అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్నదాతలకు కావలసిన అన్ని రకాల పథకాలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సింగిల్ విండో బ్యాంకుల నుంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గోల్డ్ లోన్, వ్యవసాయ రుణాలు, దీర్ఘకాలిక రుణాలను అందజేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, క్యామరాజు వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, వెంకట్రావు, సాయిచరణ్ రెడ్డి, క్యామ వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్, ఆగారం ప్రకాష్, గంజాయి రమేష్, మనాజిపేట సతీష్, సింగిల్ విండో డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అటవీశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా వేయించాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, జులై 16 (ప్రజా జ్యోతి):** చిన్న పిల్లలందరికి వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా, సకాలంలో వేయించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం శ్రీరంగాపురం మండల కేంద్రంలోని ఆరోగ్య ఉపకేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. చిన్నారులకు టీకాలు వేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న పిల్లలందరికి వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా, సకాలంలో వేయించాలని సూచించారు. టీకాల సమాచారం ఎప్పటికప్పుడు చేరవేయాలని సూచించారు. వంద శాతం పిల్లలకు టీకాలు వేయాలని, వారి సమాచారం ఎప్పటి కప్పుడు అంతర్జాలంలో నమోదు చేయాలని సూచించారు. డైబెటిక్ కూడా పరీక్షలు చేసి మందులు ఇవ్వాలన్నారు. విద్యార్థులందరికి కంప్యూటర్ శిక్షణ ఇవ్వాలి. పిల్లలకు పాఠశాల దశ నుంచే కంప్యూటర్ విద్యపై పట్టు సాధించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశ పెట్టిన కృత్రిమ మేధస్సు (ఎ ఐ) శిక్షణ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. బుధవారం శ్రీరంగాపురం మండలకేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలను సందర్శించి కంప్యూటర్ ల్యాబ్ ను తనిఖీ చేశారు. కంప్యూటర్ శిక్షణ ఇస్తున్న అన్ని పాఠశాలల్లో ఇంటర్నెట్ సమస్య లేకుండా నాణ్యమైన ఇంటర్నెట్ కనెక్షన్ తీసుకోవాలని, విద్యార్థులు కృత్రిమ మేధస్సు శిక్షణ తీసుకునేటప్పుడు హెడ్ సెట్ తప్పకుండా పెట్టాలని సూచించారు. ప్రతి విద్యార్థికి ఇచ్చిన యూజర్ ఐ.డి ఎవరి ఐ.డి వారే వాడేవిధంగా చూడాలని సూచించారు. పదోతరగతి విద్యార్థులు గణితంలో మంచి పట్టు సాధించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు గణిత ప్రశ్నలను సంధించి విద్యార్థుల ద్వారా సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సిబ్బంది కి సూచించారు. కలెక్టర్ వెంట టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, వైద్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.



## మైనార్టీల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి..

– ఎమ్మెల్యే జిఎంఆర్





**దేవరకద్ర జులై 16 ప్రజా జ్యోతి** మైనార్టీల కోసము తమ ప్రభుత్వము అన్ని విధాల కృషి చేయడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు. బుధవారము చిన్నచింతకుంట మండల పరిధిలో ధమగ్నాపురం గ్రామంలో మీద మండలాలకు సంబంధించిన నాయకులు మైనార్టీ సోదరులు వివిధ అంశాలపై ఎమ్మెల్యేకు ఒక వినతి పత్రాన్నిసమర్పించారు. మైనార్టీల అభివృద్ధి కోసం తాము అన్ని విధాల కృషి చేస్తామని ఇందులో ఎటువంటి అనుమానం దాపరికం లేదని ఆయన తెలిపారు. మీ సమస్యల పరిష్కారం కోసం తాను అన్ని విధాల కృషి చేస్తానని ఎమ్మెల్యే వారికి చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారం కోసం

## నిరంతరంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్



**దేవరకద్ర జులై 16 ప్రజా జ్యోతి** దేవరకద్ర నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసము స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి నిరంతరంగా కృషి చేస్తున్నారు. జిమ్ బార్ ఎమ్మెల్యేగా గెలుపొందని అప్పటినుంచి ఇప్పటివరకు ఆలు పెరగని నాయకుడిగా ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోవడం జరుగుతుంది. నియోజకవర్గంలో అన్ని మండలాల్లో ప్రజా సమస్యల ఏమైనా ఉంటే కూడా వెంటనే పరిష్కారం చేసినందుకు అక్కడికక్కడే సంతకాలు పెట్టి చేస్తున్నారు. గతంలో ఏ నాయకుడు కూడా ఇలా చేయలేదని ప్రజలు అంటున్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం చేయకుంటే కూడా స్థానిక ఎమ్మెల్యే దగ్గర ఉండి అధికారంతో సమస్యలను పరిష్కారం చేస్తున్నారు. వానొచ్చిన ఎండ వచ్చిన 24 గంటల పాటు స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రజాసేవకే అంకితమై ఉన్నారు. ఇలాంటి ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు దొరకడం అదృష్టమని ప్రజలు అంటున్నారు. దేవరకద్ర నియోజకవర్గానికి కొత్తగా రెండు కంపెనీలు తీసుకుని రావడం జరుగుతుంది. ఒకటి బ్రహ్మాస్ కంపెనీ, మరొకటి డ్రై పోర్ట్ కంపెనీ ఇవి రెండు వస్తే నియోజకవర్గ కేంద్రంలో ప్రజలు చాలామంది జీవనోపాధి లభిస్తుందని ఆయన అన్నారు. తన వృత్తి ధర్మాన్ని కూడా పక్కకు పెట్టి ప్రజాసేవ చేయడానికి ముందుకు రావడం జిఎంఆర్ చేసిన అదృష్టమని ప్రజలు అంటున్నారు. నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి, కోర్టు విద్యార్థుల కోసం డిగ్రీ కళాశాల ఇవన్నీ కూడా తీసుకురావడం జరుగుతుందని ఆయన చెప్పారు. మంచి మనసున్న మచ్చలేని నాయకుడు జిఎంఆర్ అని ప్రజలు అంటున్నారు.

## పెద్దాపూర్‌లో పిల్లల పీర్ల సందడి



**నాగర్ కర్నూల్ : జులై 16 ప్రజా జ్యోతి** ఉప్పునుంతల మండలం పెద్దాపూర్ గ్రామములో గత వారం రోజుల క్రితం మొహరం పండుగ ముగిసిన తరువాత పిల్లలు ప్రతి సంవత్సరం చిన్న పిర్లు నిలబెట్టుకొని అలాయి ఆడుతూ మొహరం పండుగలాగా పెద్దలు ఏవిదంగా చేస్తున్నారో అదేవిదంగా చిన్న పీర్ల పండుగను చేస్తున్నారు. డప్పు చప్పుల్లతో గ్రామస్తులు సైతం ఆశ్చర్య పోయే విధంగా ఆడుతూ పడుతూ గ్రామములోని పెద్దలు పెద్ద మొత్తంలో అక్కడికి వచ్చి ముచ్చటగా తిలకిస్తున్నారు. బుధవారం పండుగకు ముజావారీగా అశ్రుఫ్, గుర్రాల రసూల్, చంటి, లోకేష్. నందు లు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల

## నిర్మాణ కోసమై భూమి పూజ




**దేవరకద్ర జులై 16 ప్రజా జ్యోతి** కౌకుంట్ల మండల పరిధిలో బుధవారం పేరూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసమై టీపీసీసీ ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి భూమి పూజ చేశారు. అలాగే లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకునే వారికి ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు. గ్రామాలలో ఇందిరమ్మ నిర్మాణం పనులు జోరుగా సాగుతున్నాయి. లబ్ధిదారులు కూడా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లబ్ధిదారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వల్పంగా పెరిగిన ఉల్లి ధరలు..



**దేవరకద్ర జులై 16 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం ఉల్లి ధరలు స్వల్పంగా పెరిగినట్లు అధికారులు తెలిపారు. వివిధ గ్రామాల నుంచి రైతులు పండించిన ఉల్లిని విక్రయించడానికి మార్కెట్ యార్డ్ కు పెద్ద ఎత్తున తీసుకొని వచ్చారు. అక్కడ దుకాణం యజమానులు తూకాలు ఉల్లికి వేయగా గరిష్ట ధర 2000, కనిష్ట ధర 900 పలికిందని అధికారులు చెప్పారు. రైతులు పండించిన ఉలికి గిట్టుబాటు ధరలు రాకుండా పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలం పాటలో దుకాణం యజమానులు సుదర్శన్ నరేందర్ రెడ్డి సంజీవరెడ్డి బుచ్చిబాబు రఘు విశ్వనాథం నరేష్ ఆంజనేయులు వెంకటేష్ తిరుపతయ్య శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### పూడూరు గ్రామంలో

## నీటి సమస్యపై కలెక్టర్‌కు వినతి



**గద్వాల (ప్రజా జ్యోతి) జులై 16 :** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం పూడూరు గ్రామం ఎస్సీ కాలనీలో గత 15 రోజుల నుండి భగీరథ నీటి సమస్య ఉండడంతో అటు విషయాన్ని గ్రామ సెక్రెటరీ కి తెల్పడంతో గ్రామపంచాయతీలో తగిన నిధులు లేవని చెప్పడం జరిగింది.రెండు మోటర్లు ఉన్నప్పటికీ రెండు మోటర్లు కాలిపోవడం జరిగింది. ఎస్సీ కాలనీలో నీళ్ల సమస్య తీవ్రమైన సమస్యగా ఉంది కాబట్టి నీటి సమస్యను తీర్చి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎ.సంతోష్ కి వినతి పత్రం అందజేసిన అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు అయ్యన్న,లైన్మెన్ హుస్సేన్,రైల్వే గార్డు ఆనందరావు,కండక్టర్ రాముడు,బిసన్న

## వీధిలైట్లు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**దేవరకద్ర జూలై 16 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో వివిధ వాడలో వీధిలైట్లు లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. లైట్లు లేకపోవడం వల్ల రాత్రి సమయంలో ఇంటికి వెళ్లడానికి ఇబ్బందిగా ఉన్నదని ప్రజలు అంటున్నారు. రాత్రి సమయంలో పాములు తిరుగుతున్నాయని దానివలన ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. వీధిలైట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా కూడా ఎవరు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు శ్రద్ధ తీసుకొని త్వరగా వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఆ ప్రాంత ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి నేటి పర్యటన వివరాలు



**నాగర్ కర్నూల్ : జులై 16 ప్రజా జ్యోతి** ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి నేడు ( గురువారం ) నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారు.ఉదయం 10 గంటలకు తెలకపల్లి మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో కొత్తగా మంజూరైన పెద్దపల్లి – మరికల్ బీటి రోడ్డుకు శంకుస్థాపన చేసి రోడ్డు పనులను ప్రారంభిస్తారు, 11:30 గంటలకు తెలకపల్లి మండల కేంద్రంలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి రోడ్డులో హరితహారం మొక్కలునాటే కార్యక్రమం లో పాల్గొంటారు,అనంతరం మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం వద్ద నూతనంగా మంజూరు అయిన డ్రైనేజ్ నిర్మాణ పనులను ప్రారంభిస్తారు.మ: 02.00 గంటలకు తాడూరు మండలంలోని యత్మతాపూర్ లో కాంగ్రెస్ నాయకుడు శ్రీధర్ గౌడ్ తల్లి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరవుతారు. మధ్యాహ్నం 03.00 గంటలకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిజినపల్లి మండల లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తారు.

## ప్రజలు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలి: ఏఎస్ఐ శంకరయ్య




**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 16 (ప్రజా జ్యోతి):** మఖ్తల్ మండల కేంద్రంలో ప్రజలకు మఖ్తల్ ఏఎస్ఐ శంకరయ్య ఆధ్వర్యంలో పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శంకరయ్య మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సమాజంలో కలుగు మార్పులకు అనుగుణంగా ప్రజలందరూ సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మత్తు పదార్థాల వాడకం వ్యక్తిగత జీవితం కుటుంబం సమాజాన్ని నాశనం చేస్తుందని యువత దీనికి దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాల వ్యాపారం గంజాయి డ్రగ్స్ విక్రయం చేస్తున్నట్లు గమనించినట్లు అయితే వెంటనే లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం. ఎటువంటి అనుమానాస్పద లింక్స్ క్లిక్ చేయకూడదని, బ్యాంకు ఓటీపీ, పాస్ వర్డ్ లను ఎవరికి చెప్పరాదని, సోషల్ మీడియా వేదికల్లో ఫేక్ అకౌంట్ ను గుర్తించాలని, ఏదైనా మెసేజ్లను ఫార్వర్డ్ చేసిన అది ప్రతి ఒక్కరు గమనించి చేయాలని తెలిపారు. సైబర్ నేరానికి గురైతే టోల్ ఫ్రీ నంబర్ కి 1930 కి, డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. సామాజిక మాధ్యమంలో ఇతరులను రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేయరాదని సూచించారు. ఎవరైనా మహిళలు, వేధింపులు బెదిరింపులకు గురవుతున్న వెంటనే షి టీమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. చట్ట విరుద్ధమైన బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలకు వంటి వాటిపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. 18 సంవత్సరాల కన్నా తక్కువ వయసులో వివాహం చట్ట విరుద్ధం అని తెలిపారు. చిన్నపిల్లలను ఎవరైనా బాల కార్మికులుగా పనిలో పెట్టుకుంటే వారి సమాచారం పోలీసులకు ఇవ్వాలని తెలిపారు. సమాజంలో శాంతి భద్రతలకు విగాథం కలిగించే అంశాలు ఏవైనా ఉన్న, సామాజిక భిన్నాభిప్రాయాలు ఉండిన అశాంతిని పుట్టించే చర్యలకు ప్రజలు దూరంగా ఉండాలని తెలిపారు. పోలీసులకు సహకరించడం ద్వారా సమాజంలో శాంతిని కాపాడవచ్చు అని తెలిపారు. ప్రజలందరూ చట్టపరమైన నైతిక బాధ్యతను గుర్తించి మంచి సమాజానిర్మానంలో భాగస్వాములు అవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సురేష్, కానిస్టేబుల్ నరేష్, హెూంగార్డ్ శ్రీహరి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయిలను వేధిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవు

### – జిల్లా షి టీమ్ పోలీసులు




**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 16 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా పరిధిలో మహిళలు, అమ్మాయిలను ఎవరైనా వేధిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని షీ టీం పోలీసులు హెచ్చరించారు. బుధవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలంలోని గుడిగండ్ల గ్రామం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో,విద్యార్థులకు గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్షిప్ లక్షణాలు, డయల్100 తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు, కవిత, చెన్నయ్య లు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలకు వచ్చి పోయే సమయంలో ఎవరైనా అమ్మాయిలను, మహిళలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గుడ్ టచ్ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రేమగా అలింగణం చేసుకోవడం, గురువులు విద్యార్థుల తల మీద లాలనగా చేతులు పెట్టడం, స్నేహితులు హై-ఫై ఇవ్వడం. బ్యాడ్ టచ్.. ఇది బాలుడికి/ బాలికకు అసహజంగా, భయంగా, అపరాధ భారంగా అనిపించవచ్చు ఇది ప్రమాదకరమైనదిగా భావించాలి. ఎవరైనా ప్రైవేట్ భాగాలను అనవసరంగా తాకడం, ఒత్తిడి చేస్తూ అతుక్కోవడం లేదా ముద్దు పెట్టడం, ఒంటరిగా ఉండమని బలవంత పెట్టడం, హామీ లతో లేదా బహుమతులతో ఆకర్షించడం స్పర్శకు ఒప్పించేందుకు ప్రయత్నించడం. సెల్ ఫోన్ లో అశ్లీలంగా, ఫోటోలు వీడియోలు చూపించడం పిల్లలు ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు గుర్తించుకోవాల్సిన విషయాలు:-నా శరీరం నా సొంతం ఎవరు అనవసరంగా తాకకూడదని గుర్తుంచుకోవాలి. ప్రైవేట్ భాగాలు నచ్చని స్పర్శపై ఐ యాం నాట్ కంఫర్టబుల్ అని ధైర్యంగా చెప్పాలి. వెంటనే నమ్మదగిన పెద్దలకు తల్లిదండ్రులకు టీచర్కు పోలీస్ వారికి తెలియజేయాలి. ఒంటరిగా ఉండవద్దు ఎవరైనా గుప్తంగా మాట్లాడమంటే నిరాకరించాలి ఈ విషయాలను విద్యార్థినిలు తప్పకుండా గుర్తించుకోవాలని షి టీమ్ పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా పరిధిలో ఎవరైనా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ కు పాల్పడితే, వేధిస్తే నారాయణపేట షీ టీం సెల్ నంబర్ 8712670398 కి లేదా డయల్ 100, 112 కి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు ఆటలు ఆడాలని, ఆటలు ఆడడం వల్ల లీడర్షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు లీడర్షిప్ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య, జ్యోతి, కవిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి జులై 16 ప్రజా జ్యోతి :** మండలంలోని కొత్తూరు గ్రామంలో బుధవారం నూతన వస్త్ర ఫల పుష్ప అలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన శ్రీనివాసరెడ్డి రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో గ్రామ పంచాయతీ కారోబార్ కందికట్ల సురేష్ కూతుర్లు సాయి చైతన్య, చందన శ్రీల నూతన వస్త్ర ఫల పుష్పలంకరణ కార్యక్రమం లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుల పరుపటి శ్రీనివాస్ రెడ్డిమరియు రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ ముఖ్య నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్,తాజా మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు దొమ్మటి సుభాష్, మండల పార్టీ ముఖ్య నాయకులు చిప్ప శ్రీనివాస్,సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్, తాటికాయల భాస్కర్, పెద్దగోని జీవన్, ఐత జంపి, పిరని రాజు స్థానిక నాయకులు అయిన పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా బిఆర్ఎస్ పార్టీ టేకుమట్ల మండల యూత్ అధ్యక్షుడిగా ఎండి అక్రమ్



**టేకుమట్ల, జులై 16 ప్రజాజ్యోతి :** భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి,భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాలమేరకు టేకుమట్ల మండల అధ్యక్షుడు సట్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో టేకుమట్ల మండల యూత్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నియాపక పత్రం అందుకున్న మహమ్మద్ అక్రమ్. ఈ సందర్భంగా మహమ్మద్ అక్రమ్ మాట్లాడుతూ టేకుమట్ల బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడిగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించిన భూపాలపల్లి అభివృద్ధి ప్రదాతలు గండ్ర జ్యోతి,గండ్ర వెంకటరమణారెడ్డి కి మరియు మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్ కు మండల ప్రజా ప్రతినిధులకు,యూత్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమంగా ఇసుక తరలింపు

**– బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవిగౌడ్**



**టేకుమట్ల జులై 16 ప్రజాజ్యోతి :** అధికారం గర్వంతో దేవుని గుడి పేరు తో అక్రమంగా జేసీబీ లతో ఇసుక తరలించి ప్రజలకు అడ్డంగా దొరికింది మీ పార్టీ నాయకులు,ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. అని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్ల రవిగౌడ్ మండిపడ్డారు. ఇప్పటి వరకు నియోజకవర్గం లో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మించారో,ఎంత ఇసుక తరలిస్తున్నారో ప్రజలందరూచూస్తున్నారు. ఇప్పటి నుండి ఈ ప్రాంతం నుండి అక్రమంగాఇసుకరవాణాచేస్తేఊరుకునేదిలేదు. స్థాయిని మించి మాట్లాడితే నాలుక చీరేస్తాం. భూపాలపల్లి నియోజక వర్గం లో రెండు సార్లు గెలిచి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన నాయకుడు గండ్ర వెంకటరమణా రెడ్డి. చిన్న గ్రామంగా ఉన్న భూపాలపల్లి ని ఈరోజు జిల్లా కేంద్రంగా,అభివృద్ధి లోకితీసుకొచ్చిన ఘనత గండ్ర వెంకట రమణారెడ్డిది బిఆర్ఎస్ పార్టీది అని అన్నారు. నియోజక వర్గంలో బ్లాక్ మెయిలు చేస్తూ, ఊసరవెల్లి లాగా అన్ని పార్టీలు మారి,మూడు సార్లు పోటీ చేసి ఓడిపోయి అడ్డి మారు గుడ్డి దెబ్బలో గెలిచిన మీ నాయకుని గురించి గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు. బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు తీసుకొచ్చిన సలాక, సిమెంట్ దొంగతనం చేసిన వాల్లు మాట్లాడే అరత లేదు. ఇలాంటి దొంగలు పార్టీలో ఉంటే నష్టమని గ్రహించి మా నాయకుడు పక్కకు పెడితే వేరే పార్టీలకు వెళ్లి మాఉద్యమ కారులను పక్కకు పెట్టారనిచెప్పుకోవాడానికి సిగ్గుండాలి. అసలైన ఉద్యమ కారులు ఉద్యమ పార్టీని విడిచి వెళ్లరు. అసలైన ఉద్యమ కారులు బిఆర్ఎస్ పార్టీ వెంట కెసిఆర్ తోనే ఉన్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు పింగళి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బందెల నరేష్,మాజీ సర్పంచ్ నల్లబెల్లి రవీందర్, మారం లింగారెడ్డి,రేణుకుట్ల సమ్మయ్య,వసంత రావు,ఆకోజు వరద చారి, గువ్వాడి లక్ష్మణ్, పెర్కారి నర్సింగరావు, సముద్రాల మొండయ్య, నేరెళ్ల సునీల్, బాబురావు, దసారపు కుమారస్వామి, ఓదెల రాజకుమార్, అభి రాజు, గోపాల్, రఘు నరేష్, నాగరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను కలిసిన చిట్యాల ఎస్సారెస్పీ మాజీ చైర్మన్ ఆకుల రవీందర్



**టేకుమట్ల జులై 16 ప్రజాజ్యోతి :** హైదరాబాదులోని క్యూ న్యూస్ ఆఫీసులో బీసీ ఉద్యమకారుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను కలిసిన చిట్యాల ఎస్సారెస్పీ మాజీ చైర్మన్ ఆకుల రవీందర్ ఇటీవల తెలంగాణ జాగృతి కార్యకర్తల దాడి చేసిన విషయం గురించి అడిగి తెలుసుకున్నారు. బీసీ ఉద్యమాలు వాటి పరిణామాలు రాబోయే బిసి పార్టీ గురించి వారిద్దరి మధ్య చర్చించుకున్నారు. బీసీలు రాజ్యాధికారం లోకి రావాలని అత్యధిక మెజారిటీ ఉన్న బీసీ వర్గాలేపరిపాలించాలని బీసీ ఉద్యమం ఇంకా బలపడాలని అన్ని బీసీ వర్గాలు ఏకం కావాలని రవీందర్ అభిప్రాయ పడ్డారు. రాబోయేది బీసీల రాజ్యమేనని బీసీ రాజ్యం వస్తేనే అనగారిన వర్గాలకు న్యాయంజరుగుతుందనిఆయనపునరుద్ఘాటించారు. ఆకుల రవీందర్ తో పాటు ప్రముఖ కథా రచయిత పెద్దింటి అశోక్ కుమార్ పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు



**సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్**



**భీమదేవరపల్లి, జూలై 16 (ప్రజా జ్యోతి) :** మానసిక సమస్యలు, మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం మండలంలోని గట్ల నర్సింగాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో డాక్టర్ ప్రహసిత్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మానసిక సమస్యలు అయినటువంటి జ్ఞాపకశక్తి లోపం, పరీక్షల భయము, ఆత్మహత్య ఆలోచనలు, ఒత్తిడి ఆందోళన, ఒంటరిగా అనిపిం చడం, అలాగే విద్యార్థులకు లైఫ్ స్కిల్స్, గోల్ సెట్టింగ్, టైం మేనేజ్మెంట్‌లపై వివరించారు . అలాగే మాదకద్రవ్యాలు అయినటువంటి గంజాయి, కొకైను, పొగాకు సంబంధించిన చుట్ట బీడీ సిగరెటు ఉపయోగించడం వలన కలిగే నష్టాలు వివరించడం జరిగింది.

విద్యార్థులు ఎవరైనా ఎలాంటి మానసిక సమస్యలు, చెడు వ్యసనాలకు బానిసలైన, వాటి నుండి విముక్తి పొందడానికి టెలిమానస్ 14416 కి కాల్ చేసి మీ యొక్క సమస్యలను పరిష్కరించుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ భాగ్యలక్ష్మ మాట్లాడుతూ జీవితంలో మంచి స్థాయికి రావాలని ఆలోచన ఉంటే ఏలాంటి చెడు వ్యసనాలు, మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అని ఉన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల జరిగే సమస్యలపై వివరించడం జరిగింది అలాగే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడిలకు గురికాకుండా ఉండాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్యపరమైన సమస్యలు ఉన్న వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వంగరలో సంప్రదించగలరన్నారు. కార్యక్రమంలో హై స్కూల్ టీచర్స్, సోషల్ వర్కర్ నరేష్ ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ పంట సాగుతో అధిక లాభాలు





**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూలై 16, (ప్రజాజ్యోతి) :** ఆయిల్ పామ్ పంట సాగుతో అధిక లాభాలు ఉన్నాయని, రైతులు ఈ పంటను సాగు చేసేందుకు ముందుకు రావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. బుధవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలం గుండ్ల సాగర్ గ్రామంలో 12 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్న మంద సారంగపాణి అనే రైతు తన పంట క్షేత్రంలో ఆయిల్ పామ్ గెలల మొదటి కోత కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, అధికారులు, స్థానిక రైతుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటకు ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని పేర్కొన్నారు.

మిగతా పంటల కంటే ఆయిల్ పామ్ పంటకు రైతులకు మంచి గిట్టుబాటు అయ్యే ఆదాయం లభిస్తుందన్నారు. వరి, ఇతర పంటలకు ప్రత్యామ్నాయంగా తక్కువ ఖర్చుతో ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తూ అధిక ఆదాయాన్ని పొందవచ్చు అని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహకాలు ఉన్నాయని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ పంట సాగుతో స్థిరమైన ఆదాయం రైతులకు లభిస్తుందన్నారు. అధిక విస్తీర్ణంలోఆయిల్ పామ్ పంటను సాగు చేసిన రైతు మంద సారంగపాణిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల ఉద్యాన శాఖ అధికారులు అనసూయ, శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, హనుమకొండ డివిజన్ ఉద్యాన శాఖ అధికారి సుస్మిత, కే ఎన్ బయోసైన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ జిల్లా మేనేజర్ రంజిత్ కుమార్, తహసిల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, వ్యవసాయ అధికారులు, వేలేరు, ధర్మసాగర్ భీమదేవరపల్లి, హసన్ పర్తి, ఐనవోలు, కాజీపేట, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాలకు చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ నాయకుడు కళ్యాణ్ గౌడ్ కుమారుని ఆశీర్వదించిన మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి దంపతులు

**రాయపర్తి జూలై 16, ప్రజాజ్యోతి :** రాయపర్తి మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కళ్యాణ్ గౌడ్ కుమారున్ని ఆసుపత్రిలో ఆశీర్వదించిన మాజీ టిపిసిసి అధ్యక్షులు సుధీర్ రెడ్డి దంపతులు. పాలకుర్తి శాసనసభ్యురాలు యశశ్విని రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం వర్ధన్నపేట హాస్పిటల్లోరాయపర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మర కళ్యాణ్ –జోతి దంపతులు మగ శిశువు కు జన్మనీవ్వగా,హాస్పిటల్ కు వెళ్లి చూసి,దంపతులు ఇరువురికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ టి పి సి సి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి–ఉషమ్మ. ఈ కార్యక్రమంలో మాజీ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు & తాజా మాజీ రాయపర్తి పట్టణ ఉప సర్పంచ్ ఎండీ మహాముదు ఇతర కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక మాఫియాను పెంచి పోషిస్తున్న కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలు



**బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఏడు నూతల నిశిధర్ రెడ్డి**

**టేకుమట్ల జులై 16 ప్రజాజ్యోతి :** ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ..ప్రజా సంపదను అడ్డగోలుగా దోపిడీ చేస్తుందని, అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు సహజ వనరులను నిలువుగా దోపిడి చేస్తూ..లక్షలాది రూపాయలను సొమ్ము చేసుకుంటున్నారని, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, నేడు కాంగ్రెస్ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులు ఇసుక మాఫియాను పెంచి పోషించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు ఏడు నూతల నిశిధర్ రెడ్డి ఆరోపించారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజ్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆయన అనుచరులు చేసిన ఇసుక దందా వల్ల టేకుమట్ల మండలంలోని మానేరు వాగులో ఇసుక దిబ్బలు లేకుండా పోవడంతో భూగర్భ జలాలు అడుగంటుకు పోయాయని,ప్రస్తుత ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆయన అనుచరులు సైతం ఇసుక దందా చేయడం వల్ల ఇసుక దిబ్బలు పూర్తిగా లేకుండా పోతున్నాయని,దీంతో పూర్తిగా భూగర్భ జలాలు అడుగంటుకుపోయి రైతాంగం పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక మాఫియాకు అండగా నిలిచినగత ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..వారి అనుచరులు ఇసుక మాఫియాపై ఒకరిపై ఒకరు నిందలు వేసుకోవడం ఏమిటని నిషిధర్ రెడ్డి ప్రశ్నించారు. ఇసుక మాఫియాలో ఆరి తేరిన ఈ దొంగల ముఠా చీకటి కోణంలో ఇసుకను అక్రమంగా పట్టణ ప్రాంతాలకు తరలిస్తున్నారని ఆరోపించారు. జెసిబిల సహాయంతో రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా ఇసుకను తోడేళ్ల లాగా తోడుస్తూ..ఒక రహస్య ప్రదేశంలో డంప్ చేసి..రాత్రిపూట పట్టణ ప్రాంతాలకు తరలిస్తూ..ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారని మండిపడ్డారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో,దేవాలయాల నిర్మాణాల పేరుతో, అభివృద్ధి పనుల పేరుతో అధికారుల వద్ద అనుమతి పత్రాలు తీసుకొని అక్రమ ఇసుక దందాకు తెరలేపిన ఘనుడు ఈ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అని,గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఇదే తరహాలో ఇసుక దందాకు తెర లేపితే..ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని, ప్రస్తుత ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ఇదే గతి పడుతుందని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇసుక దందాను ఆపకపోతే రైతాంగం పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.

–స్థానిక సమరంలో గెలుపే లక్ష్యంగా పనిచేయండి

త్వరలో జరగబోయే స్థానిక సమరంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు గట్టిగా శ్రమించి..బార్డర్‌లో దేశాన్ని రక్షిస్తున్న సైనికుల వలె కష్టపడి పనిచేసి టేకుమట్ల మండలంలోని అన్ని గ్రామాల్లో కాషాయ జెండానుఎగురవేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఏడు నూతల నిశిధర్ రెడ్డి పిలుపునిచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిని బట్టబయలు చేస్తూ..నేడు ప్రజా ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని ప్రజాక్షేత్రంలో ఎండగడుతూ..స్థానిక సమరంలో గెలవాలని ఆయన కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను స్థానిక సమరంలో ఎండగట్టాలని కోరారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు,420 హామీలను అమలు చేయలేని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు దేశెట్టి గోపాల్,మండల ప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య,సీనియర్ నాయకుడు సురేందర్ రెడ్డి,భూత్ అధ్యక్షులు అశోకు రామ్మోహన్ రావు,దొమ్మటి రవీందర్,దేశెట్టి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సూర లింగయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన భూపాలపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం

**రేగొండ ప్రజాజ్యోతి జూలై 16 :** రేగొండ మండలం బాగిర్తిపేట గ్రామంలో ఇటీవల సూర లింగయ్య అతని కుమారుడు సుర రాజయ్య తండ్రి కొడుకులు ఒక వారం వ్యవధిలో చనిపోవడం జరిగింది వారి కుటుంబానికి భూపాలపల్లి జయశంకర్ జిల్లా మున్నూరు కాపు సంఘం అండగా నిలిచి వారి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్నూరు కాపు సంఘం భూపాలపల్లి జిల్లా నేతలు పెండేలా సంపత్ పటేల్ జిల్లా ఉపాధ్యక్షులుజంగిలి శ్రీనివాసరావు పటేల్ ఉపాధ్యక్షులు తోట సంపత్ పటేల్ రాష్ట్ర నాయకులు మర్రి కృష్ణమూర్తి పటేల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాగిర్తిపేట గ్రామ అధ్యక్షుడు సంతోషి పటేల్ రేగొండ మండల అధ్యక్షులు పసునూటి ఓదెల మల్లయ్య పటేల్ భూపాలపల్లి రూరల్ మండల అధ్యక్షులు పింగిడి శంకరయ్య పటేల్ చిట్యాల మండల అధ్యక్షులు జంబుల చంద్రమౌళి పటేల్ టేకుమట్ల మండల అధ్యక్షులు బొడ్డు సదానందం పటేల్ రేగొండ మండలం జూబ్లీ నగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు తిరుపతి పటేల్



మామిడి శెట్టి సాంబయ్య పటేల్ నర్సాపురం గ్రామం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంపత్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ సహకారంతో వారి నివాసానికి సహకారం చేస్తామని తెలిపారు.

## కిట్స్ వరంగల్‌లో ఫ్యాకల్టీ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం



**హసన్ పర్తి, జులై-16 (ప్రజాజ్యోతి) :** కిట్స్ వరంగల్‌లో ఫ్యాకల్టీ నైపుణ్య అభివృద్ధి ఓరియంటేషన్ ప్రోగ్రామ్ విజయవంతంగా నిర్వహించారు. ఇంజనీరింగ్, ఫిజికల్ సైన్సెస్, ఎంబీఏ, మ్యాథమెటిక్స్ విభాగాల అధ్యాపకుల నైపుణ్యాలు అభివృద్ధి చేసేందుకు ఎమర్జింగ్ టెక్నాలజీలపై ఈ కార్య క్రమం నిర్వహించామని ప్రిన్సిపాల్ ప్రొఫె సర్ కె. అశోక్ రెడ్డి తెలిపారు. ప్రస్తుత విద్యా విధానానికి అనుగుణంగా, %శ్రీజూఆ%-2020 లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని వాస్తవిక, లోపరహిత ప్రశ్నాపత్రాల రూపకల్పనపై శిక్షణ ఇచ్చినట్లు పేర్కొ న్నారు. ఫలితాల ఆధారిత విద్యలో విద్యార్థులు పరీక్షలలో ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, జీవితంలో విజయవంతంగా నిలిచేందుకు అవసరమైన నైపుణ్యాలు అలవర్చే దిశగా ఈ కార్యక్రమం దోహద పడుతుందని వివరించారు. లైవ్ ప్రాజెక్టుల రూపకల్పన, విద్యార్థి కేంద్రీకృత అభ్యాసం, నాణ్యత అంచనా వంటి అంశాలను ప్రాధా న్యంగా వివరించారు. ఈ సందర్భంగా డీన్ అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ కె. వేణుమాధవ్ మాట్లాడుతూ అధ్యాపకులు తమ బోధన పద్ధతుల్ని మెరుగుపరచుకోవడానికి, విమర్శనాత్మకంగా ఆలోచించేం దుకు, సమస్యలపై విశ్లేషణాత్మక నిర్ణయాలు తీసుకోవడానికి ఇది మంచి వేదికగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల డీన్‌లు, హెడ్‌లు, ఓబీఈ ఇన్‌చార్జ్‌లు, %ıగజ్పు% ప్రతిని ధులు, మొత్తం 285 మంది అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు బంగారు పతకాలు గెలుచుకున్న మల్లారం విద్యార్థిని





**భీమదేవరపల్లి, జూలై 16 (ప్రజాజ్యోతి) :** ఢిల్లీ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో 2 బంగారు పతకాలు గెలుచుకున్న మల్లారం గరిగే అభినయశ్రీ. ఢిల్లీలో నిర్వహించిన ఓపెన్ నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో మల్లారం గ్రామానికి చెందిన గరిగే అభినయశ్రీ రెండు బంగారు పతకాలను సాధించి గ్రామ గర్వంగా నిలిచింది. 100 మీటర్లు, 200 మీటర్ల విభాగాల్లో పాల్గొన్న అభినయశ్రీ పోటీలో తన ప్రతిభను చాటుతూ రెండు విభాగాల్లోనూ మొదటి స్థానం దక్కించుకుంది. తన విజయానికి తల్లిదండ్రులు, కోచ్, గ్రామస్తుల మద్దతే కారణమని అభినయశ్రీ పేర్కొంది. ఈ ఘన విజయంపై ఆమెకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామస్థులు, స్థానిక నాయకులు అభినయశ్రీని ఘనంగా సన్మానిస్తూ ఆమె భవిష్యత్తు మరింత వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

## మెడికల్ స్టోర్‌ను ప్రారంభించిన పరకాల ఎమ్మెల్యే, కుడా చైర్మన్



**పరకాల, జూలై 16, (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణ కేంద్రంలో రాజు నూతన శ్రీ మహాన్ మెడికల్ %ఇ% జనరల్ స్టోర్‌ను ప్రారంభించిన పరకాల శాసనసభ సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి. మెడికల్ షాప్ యజమాని రాజుకు ఇరువురు శుభాకాంక్షలు తెలిపారు.

## సమస్యలపై కమిషనర్‌కు బిజెపి వినతిపత్రం



**పరకాల, జూలై 16, (ప్రజా జ్యోతి) :** భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పరకాల మున్సిపాలిటీ పరిధిలో పలు సమస్యలపై పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మ కు బుధవారం వినతిపత్రం ఇచ్చిన బిజెపి పట్టణ నాయకులు. వెల్లంపెల్లి రోడ్డులో బస్టాండ్ వద్ద కొన్ని సంవత్సరాల క్రితం నుండి డబ్బా దుకాణాలు ఏర్పాటు చేసుకొని 50కి పైగా కుటుంబాలు రకరకాల వ్యాపారాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. వీరి కోసం గత ప్రభుత్వం లో మాజీ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ వెనుకాల షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి వారికి దానిలో స్థానం కల్పిస్తానని మాట ఇచ్చి నెరవేర్చలేదు. వారికి ఆ షాపింగ్ కాంప్లెక్స్ లో స్థానం కల్పించాలి. పరకాల – అంబాల రోడ్డు ఫోర్ లైన్ విస్తరణలో భాగంగా పరకాల బస్టాండ్ జంక్షన్ గా అభివృద్ధి చెందడాని బిజెపి స్వాగతిస్తుంది. కాని ఆ చిరు వ్యాపారుల విషయమై మంచి నిర్ణయం తీసుకోవాలన్నారు. చెత్త సేకరణ ఆటోలు సక్రమంగా పనిచేయడం లేదని, కోటి రూపాయలు పెట్టి కొన్న రోడ్ క్లీనింగ్ మిషన్ ఏమైందని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పరకాల పట్టణంలో పారిశుద్ధ్యనికి ప్రాముఖ్యత ఇచ్చి ప్రజలను రోగాల వారి నుండి కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, మాజీ కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శిలు సంగా పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, కార్యదర్శి ధర్నా సునీల్ కుమార్, బిజెపి నాయకులు మార్త బిక్షపతి, కుక్కల విజయ్ కుమార్, మారేడుగొండ భాస్కరాచారి, కానుగుల గోపీనాథ్, ఆర్ పి.సంగీత, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు బాలికలకు రక్షణగా సఖి కేంద్రాలు

## సఖి కేంద్రాల సేవలపై మహిళలకు అవగాహన

తుంగతుర్తి, జులై 16,(ప్రజా జ్యోతి): మహిళలకు బాలికల రక్షణగా రక్షణగా సఖి కేంద్రాలు పెద్దపీట వేస్తుందని సూర్యాపేట సఖి కేస్ వర్కర్ సుజాత , రజిత బుధవారం తుంగతుర్తి






మండలంలోని పలు గ్రామాలలో పత్తి, వరి పొలాల్లో పనిచేస్తున్న కూలీలకు సఖి కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గృహహింస స్త్రీలపై ప్రస్తుతం జరుగుతున్న లైంగిక దాడులను సామాజిక మాధ్యమాల పాత్రల గురించి వివరించారు. మహిళలు స్వీయ రక్షణ హక్కుల పట్ల చైతన్యం సమస్య ఎదురైనప్పుడు తగిన మార్గాలను ఎంచుకుని ధైర్యం మహిళల్లో పెంపొందించడమే సఖి కేంద్రాల ప్రధాన లక్ష్యమని అన్నారు. మహిళలకు ఏ కష్టం వచ్చినా హెల్ప్ లైన్ నెంబర్ 181 %ఎబ% ఫోన్ ద్వారా సంప్రదించాలన్నారు.

# వర్షాలు కురవాలని కప్పల ఊరేగింపు

నాంపల్లి,జులై,26(ప్రజాజ్యోతి): వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని కోరుకుంటూ బుధవారం నాంపల్లి మండలం పెద్దాపురంలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు.రోకలి బండకు కొత్త గుడ్డలో ఒక కప్పను కట్టి దానిని రోకలిబండ



మధ్యలో వేలాడదీసి ఆ కప్పను పసుపు, కుంకుమలతో అలంకరించి డప్పుసప్పులతో గ్రామంలో ఊరేగించారు. ప్రతి ఇంటి నుంచి బిందెలలో నీళ్లు తీసుకువచ్చి వర్షాలు కురవాలని సమీపంలోని నదులు లేదా చెరువులో గంగపూజలు, ఆలయాల్లో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు కురవక పంటలు ఎండిపోయి రైతన్నల ఇబ్బందులు వర్ణనాతీతం... పంటలు వేసే సమయంలో వర్షాలు కురవనప్పుడు రైతులు ,ప్రజలు సంప్రదాయం పాటిస్తారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ ,వార్డు సభ్యులు, మహిళలు చిన్నారులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వర్షాలు కురవాలని దేవుని ప్రార్థించారు.

# కమ్యూనిస్టు పార్టీని వదిలి వెళ్ళిన వారు తిరిగి పార్టీలోకి రండి

## సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ

నడిగూడెం, జులై 16, ప్రజాజ్యోతి: మండల కేంద్రంలో సిపిఎం శాఖ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కమ్యూనిస్టు పార్టీని వదిలి వెళ్ళిన



కుటుంబ సభ్యులారా తిరిగి మీ కుటుంబ పార్టీ అయిన సిపిఎం పార్టీలోకి తిరిగి రండి అని పిలుపునిచ్చారు. బీరవల్లి సీతరామరెడ్డి అధ్యక్షన జరిగిన శాఖ సమావేశంలో బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ ఆనాటి విప్లవ వీరులు భూస్వాములన్ని దొరలని గడగడగా నిలిచిన నడిగూడెం జమీందారు మీద పోరాటం, నైజాం సర్కార్ కి ఎదురు నిలబడ్డ వీరులు కొందరు పేర్లు నడిగూడెంలో జూలూరు వెంకట్రామ నరసయ్య, ఇమ్మడి పాపయ్య , గుండు చుక్కయ్య, లక్షారెడ్డి, బోళ్ల వెంక రెడ్డి, కాసాని సీతారాములు, గుండు సాలయ్య,కరివిరాల లో గట్టు గోపాలకృష్ణయ్య, రామాపురంలో కుక్కడపు రంగయ్య గారు, జానయ్య గారు, సిరిపురం లో విప్లవ సింహాలు వెంపటి కనకయ్య,తాళ్లూరు జనార్ధన చారి, చల్ల రామయ్య, వెంపటి రామకోటయ్య, మొక్క నారాయణ, కొత్త పెల్లి గోపాల్, మొక్క రాములు ఆతుకూరి రాములు, సేవిటి వీరయ్య, జంపాల లక్ష్మయ్య, వడ్ల భద్రయ్య, కేశవాపురం పప్పుల పిచ్చయ్య, వేణుగోపాలపురం కొల్లు రామకోటయ్య, బృందావనపురం, పటేల్ సుధాకర్ రెడ్డి, శంకర్ రెడ్డి , చేపల వీరయ్య, చేపల ఎల్లయ్య, తుర్క ఎంకయ్య, తిక్కల వీరయ్య, ఎర్ర రామయ్య, జమ్మి పెద్దులు, కోరుట్ల రామయ్య, కాసాని గోవిందు, తుమ్మల గోపయ్య, బెల్లంకొండ నాగయ్య, గండు నరసయ్య, గండు అంతయ్య, పుట్ట అంతయ్య,పుట్ట బోర్రయ్య, పుట్ట వెంకటప్పయ్య,పుట్ట వెంకటేశం, కోరట్ల వెంకటేశం, బొల్లి పెద్దన్న, వారసుల%శీ% మేము అందుకే తిరిగి సిపిఎం పార్టీలోకి రండి సాదరంగా ఆహ్వానిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, శాఖ కార్యదర్శి అనంతల కృష్ణయ్య, మండల కమిటీ సభ్యుడు మల్లెల వెంకన్న, లిఫ్ట్ ఆపరేటర్ల యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోరట్ల ప్రసాద్, మామిడి వీరబాబు, పాండు తదితరులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీ సాధించిన పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేత

## ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు సహకారం అందిస్తాం

## దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్నేని బాబు

కోదాడ టౌన్, జూలై 16 (ప్రజా జ్యోతి): ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు కాకతీయ అభినందించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పెట్టుకున్న కళలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల





కమ్మ సంక్షేమ సంఘం ఆర్థిక సహకారం అందించి అండగా ఉంటుందని సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్లో 10 ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి బాసర ట్రిపుల్ ఐటీ కాలేజీలో సీటు సాధించిన విద్యార్థులను వారు మాట్లాడుతూ విద్యార్థులు దాతలు అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. కేవలం విద్య ద్వారానే పేదరికం జయించి సమాజంలో ఉన్నత స్థానానికి చేరుకుంటామన్నారు. తల్లిదండ్రులు తమపై

ప్రధానోపాధ్యాయురాలు బానోతు సుశీల బాయి, పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సాదినేని అప్పారావు, మల్లెల పుల్లయ్య, సాతులూరి హనుమంతరావు, వేమూరి విద్యాసాగర్, రావెళ్ల కృష్ణారావు, లైటింగ్ ప్రసాద్, ముత్తవరపు రామారావు, ఉపాధ్యాయులు పుణ్యవతి, మంగమ్మ, స్వరూప, వరలక్ష్మి, శ్రీదేవి, యామిని,నీరజ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలకలాడాల్సిన సర్కారు బడులు వెలవెల బోతున్నాయి

## తుంగతుర్తి జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 40 లోపే విద్యార్థులు

## ఒకే ప్రాంగణంలో రెండు హైస్కూళ్లు

## విద్యార్థులు లేక అదనంగా ఉన్న బెంచీలు వేరే స్కూళ్లకు సర్దుబాటు

తుంగతుర్తి, జులై 17(ప్రజాజ్యోతి): విద్యార్థులతో కళకళలాడాల్సిన సర్కారు బడులు వెలవెలబోతున్నాయి. విద్యార్థులు లేక పాఠశాలలో ఉన్న సామాగ్రిని ఇతర పాఠశాలలో సర్దుబాటు చేసే పరిస్థితి నెలకొన్నది.

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 40 కిలోపు ఉండడంతో అందులో అదనంగా ఉన్న బెంచీలను మండల విద్యాశాఖ అధికారి బోయిన లింగయ్య వేరే ప్రభుత్వ పాఠశాలలకు తరలించారు. తుంగతుర్తి మండల కేంద్రంలో ఒకే ప్రాంగణంలో బాలురు బాలికల జిల్లా పరిషత్ పాఠశాలలు ఉన్నాయి. బాలుర పాఠశాలలో 150 మంది విద్యార్థులు ఉండగా బాలికల పాఠశాలలో 40 లోపు విద్యార్థులు ఉన్నారు.దీంతో విద్యార్థులు తక్కువగా ఉండడంతో అదనంగా ఉన్న బెంచీలను ప్రాథమిక పాఠశాల గానుగు బండ తుంగతుర్తి ప్రాథమిక పాఠశాలలకు బాలికల ప్రధానోపాధ్యాయులు కవిత బెంచీలు అందజేశారు.కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ



విద్యావిధానంలో మార్పు తెస్తామని కొత్తగా వచ్చిన ప్రభుత్వం చెబుతున్నా ఆచరణలో మాత్రం చతికిలపడుతోంది. కొన్ని పాఠశాలలకు పట్టుమని పదిమంది పిల్లలు కూడా రావట్లేదు. సర్కారు విద్య పురోగ మించకపోగా.. తిరోగమనం వైపు పయనిస్తుండడం ఆందోళన కలిగించే అంశం.పరిస్థితిలో మార్పు తెచ్చేందుకు అధికారులు, ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో కృషిచేసిన దాఖలాలు కనిపించడం లేదనే ప్రజల నుండి గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏదేమైనా పాత రోజుల్లో మాదిరిగా గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరి ప్రభుత్వ బడులను బతికించాలని పలువురు కోరుతున్నారు.

# సమస్యల పరిష్కారమే ద్యేయం గా 'ప్రత్యేక ప్రజావాణి'

- **ప్రతి బుధ,శనివారాలలో దరఖాస్తుల స్వీకరణ**
- **ఇసుక కొరత నివారణ కోసం శాండ్ బజార్ ఏర్పాటు**
- **పట్టణ పారిశుధ్యం పై వంద రోజుల స్పెషల్ డ్రైవ్**
- **కొత్త రేషన్ కార్డుల పంపిణీ,అదనపు రేషన్ దుకాణాలు ఏర్పాటు**
- **భూ సెటిల్మెంట్లకు పాల్పాడే వారిపై కఠిన చర్యలు**
- **సమీక్ష సమావేశం లో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, సబ్ కలెక్టర్ వెల్లడి**

మిర్యాలగూడ, జులై 16,(ప్రజాజ్యోతి): నియోజకవర్గంలోని ప్రజల వివిధ రకాల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మిర్యాలగూడలోని మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రతి బుధ, శనివారాలలో ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పలు కీలక శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డీఎస్పీ కే రాజశేఖర్ రాజు, మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ లతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఇలాంటి సమస్యలు ఉన్న ప్రతి బుధ శనివారాలలో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు ఫిర్యాదు చేసినట్లయితే ఆయా శాఖలకు సంబంధించిన అధికారులకు సమస్యను బదిలీ చేసి పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ ప్రజావాణిలో తన తోపాటు కీలకమైన అన్ని శాఖల అధికారులు పాల్గొననున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం వందరోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలో వారానికి ఐదు వార్డుల చొప్పున అదనపు సిబ్బందితో పరిశుభ్రం చేయనున్నట్లు తెలిపారు. చెత్తకుప్పలు లేకుండా చేయటం, డ్రైనేజీలు శుభ్రం చేయటం, దోమల నివారణ చర్యలు చేపట్టనున్నట్లు ప్రజల సౌకర్యం కోసం అదనంగా రేషన్ దుకాణాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాజీవ్ చౌక్ నుండి ఈదులగూడ వరకు జాతీయ రహదారి పనిలో భాగంగా ఇల్లులు కోల్పోయిన నిర్వాసితులకు 50 కోట్లు మంజూరు కాగా ఇప్పటివరకు 23 కోట్ల రూపాయలు నిర్వాసితులకు అందించడం జరిగిందన్నారు. సీజనల్ వ్యాధులు




తెలిపారు. ఇసుక కొరతను నివారించేందుకు శాండ్ బజార్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇసుక అవసరం ఉన్నవారు ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఇసుకను తీసుకుపోవచ్చు అన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున మొక్కలను నాటాలన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా, ప్రభుత్వం వికలాంగులకు వితంతువులకు అదనంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకునే వేసులుబాటు కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాట్లాడుతూ భూ భారతి ద్వారా అన్ని రకాల భూ సమస్యలకు పరిష్కారం లభించనున్నట్లు తెలిపారు. డిజైన్ వ్యాప్తంగా వచ్చిన సుమారు 18వేల దరఖాస్తులు త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేస్తున్నారని చెప్పారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. పెరిగిన రేషన్ కార్డులకు అనుగుణంగా విజృంభించకుండా పాఠశాలలు సంక్షేమ వసతి గృహాలు గురుకులాలలో ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు మాట్లాడుతూ గంజాయి నివారణ కోసం ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా రాత్రి పది తర్వాత రోడ్లపైకి వచ్చేవారు తగిన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని కోరారు. భూ వివాదాలలో తల దూర్చుతూ కొందరు రౌడీయిజానికి పాల్పడుతున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ మాట్లాడుతూ మిర్యాలగూడ మున్సిపాలిటీ అభివృద్ధి చేసేందుకు ప్రజల సకాలంలో పన్నులు చెల్లించాలని కోరారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు కూడా చెత్తాచెదారాన్ని వీధుల వెంట పడేయరాదని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఇ వెంకన్న, నేషనల్ హైవే ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి కోర్టులో సిబ్బంది నియమించండి

## కార్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నపర్తి జ్ఞాన సుందర్

తుంగతుర్తి, జులై 17(ప్రజాజ్యోతి): తుంగతుర్తి మండల కేంద్రంలో ఉన్న జూనియర్ సివిల్



కోర్టులో ఉద్యోగ సిబ్బందిని నియమించాలని కోరుతూ బుధవారం తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోర్టులో సరైన ఉద్యోగ సిబ్బంది లేకపోవడంతో కోర్టులో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి కోర్టులో ఖాళీగా ఉన్న ఉద్యోగ సిబ్బందిని నియమించాలని కోరారు.

# చదువుతూనే ఉజ్వల భవిష్యత్తు

## తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు

తుంగతుర్తి(నూతనకల్), జులై 16,(ప్రజా జ్యోతి): బాలికల చదువు సమాజ అభ్యున్నతికి ఎంతో దోహదపడుతుందని కుటుంబాన్ని నడిపించడంలో,







సమాజాన్ని నడిపించడంలో చదువు చాలా కీలకమని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు తెలిపారు. పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం నూతనకల్ మండల కేంద్రంలో నీ కస్తూర్బా గాంధీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల నందు నూతనకల్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థిని లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... బాలికలు ఆత్మవిశ్వాసం, మానసిక ధైర్యం కలిగి ఉండాలని కోరారు. ఉన్నత చదువుతున్న బాలికలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు.పరీక్షల కోసం ఓత్తిడి కి లోను కాకుండా ప్రశాంతత తో చదువుకోవాలనీ సూచించారు.సమస్యలు వస్తే కుంగిపోకుండా వాటినీ ధైర్యంగా ఎదుర్కోవాలని తెలియజేస్తూ, ఇలాంటి సమస్యలు వచ్చిన ఉపాధ్యాయులకు తెలపాలని కోరారు. చాలా సందర్భాలలో రెసిడెన్షియల్ పాఠశాల నందు బాలికలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఇలాంటి ధోరణి మానాలని, బాలికల ఆలోచనలో మార్పు రావాలని విజ్ఞప్తి చేశారు.మంచి భవిష్యత్తు కోసం కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని పాఠశాలకు, విద్యను నేర్పిన గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ రెడ్డి, పాఠశాల ఎస్ఓ మాధవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ విద్యార్థులకు క్రీడా దుస్తులు బహుకరించిన అధ్యాపకుడు

## - ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు

నాగారం, జులై 16(ప్రజాజ్యోతి): నాగారం మండల పరిధిలోని పసునూరులో గల తెలంగాణ



ఆదర్శ పాఠశాలలో కాటమల్ల సోమ సుందర్ పిజిటి తెలుగు అధ్యాపకులు బుధవారం విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు దాదాపు పదివేల రూపాయల విలువచేసే స్పోర్ట్స్ డ్రెస్సెస్ ను బహుకరణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు మాట్లాడుతూ ఇలాంటి దాతృ హృదయం కలిగిన ఉపాధ్యాయులు ఉండటం సంతోషకరం అన్నారు. అధ్యాపకులు సోమ సుందర్ ను పాఠశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# వర్షాలు కురవాలని కప్పకాముడు ఆట ఆడిన మహిళలు

చిట్యాల, జులై 16(ప్రజాజ్యోతి ప్రతినిధి ): నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల మండలం, వట్టిమర్తి గ్రామంలో వర్షాలు కురిసి చెరువులు, కుంటలు, వాగులు, పొంగి పొర్లాడాలని పాడిపంటలు చల్లగా ఉండాలని బుధవారం కప్పలకు పెండ్లి చేశారు.

అనంతరం గ్రామంలో తిరుగుతూ కప్పకాముడు ఆట ఆడారు. వర్షాలు రాకపోవడంతో రైతులు ఇప్పటికే భూములలో వేసిన విత్తనాలు ఎండకు వేడి గాలులతో విత్తనాలు భూమిలోనే ఏండిపోతున్నాయని తెలిపారు. వానదేవుడు కరుణించి సకాలంలో వర్షాలు కురిపించాలని కోరారు.

## మహిళా సాధికారతతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి





**బోధన్ జూలై 16 (ప్రజాజ్యోతి).** బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మహిళలను నట్టేట ముంచిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేసి వారి కుటుంబాల్లో వెలుగును నింపుతుందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఎడపల్లి మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయి మహిళా శక్తి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా ఎదగడంతో పాటు వారిలో ఆత్మవిశ్వాసం పెంచేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను రూపొందించడం జరిగిందన్నారు. అందులో భాగంగా మహిళా సంఘాలకు ప్రభుత్వ విద్యార్థుల యూనిఫామ్ కుట్టించడం, ఆర్టీసీ అద్దె బస్సులను అందించడం, సూపర్ మార్కెట్లు, సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం అందులో భాగమేనని ఆయన అన్నారు. మహిళా సాధికారతతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందని అందువల్ల మహిళలకు సముచిత న్యాయం కల్పించడం జరుగుతుందన్నారు. వడ్డీ లేని రుణాలతో ప్రభుత్వంపై భారం పడినప్పటికీ మహిళల కోసం ఎన్ని అడ్డంకులు వచ్చినా అధిగమిస్తామని ఆయన అన్నారు. నియోజకవర్గ స్థాయిలో మహిళలకు, మహిళా సంఘాలకు సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేయాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అంకిత్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మెన్ తాహర్ బీన్ హంధాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నగేష్ రెడ్డి, గడుగు గంగాధర్,రామ్మోహన్,పులి శ్రీనివాసరావు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రజిత యాదవ్, మహిళా సంఘాల అధ్యక్షులు, డ్వాక్రా గ్రూపు మహిళలు పాల్గొన్నారు

## గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**ఆర్మూర్ జులై 16(ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మండలం గోవింద్ పెట్ గ్రామానికి చెందిన బండమీది సుభాష్,(33) గత రెండు నెలల క్రితం ఇంట్లో గొడవపడి క్షణిక ఆవేశంతో గడ్డి మందు తాగగా చికిత్స నిమిత్తం హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చేర్పించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు మృతునికి భార్య పిల్లలు ఉన్నారు.కుటుంబ సభ్యులు ఇచ్చిన సమాచారం మేరకు మృతదేహాన్ని మార్చురీకి తరలించి శవ పరీక్ష నిర్వహించి మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది కేసు నమోదు చేసుకున్నట్టు ఆర్మూర్ టౌన్ సిఐ సత్యనారాయణ, తెలిపారు.

## మాల సంఘం వాణిజ్య మడిగెలు ప్రారంభోత్సవం



**ఆర్మూర్, జూలై 16 (ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మండలం గోవింద్ పెట్ గ్రామంలో గత ప్రభుత్వంలో ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పనిచేసిన మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, మాల సంఘానికి 10 లక్షలు రూపాయల వాణిజ్య మడిగెల నిర్మాణం కోసం నిధులను ఇచ్చారు. ఆ నిధులతో పనులు కొనసాగి మడిగెలు పూర్తికాగా వాటి ప్రారంభోత్సవం జరిగింది ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీలు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, కాంగ్రెస్ నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, బిజెపి నాయకులు, మాల సంఘం పెద్దమనుషులు సంఘ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్‌కి ఘనస్వాగతం పలికిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**నిజామాబాద్ రూరల్ ప్రజాజ్యోతి జూలై 16:** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ బుధవారం నిజామాబాదుకు విచ్చేసిన సందర్భంగా, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి గవర్నర్ కి పుష్పగుచ్ఛంతో ఆత్మీయంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హుందాన్, జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలోనే తెలంగాణ విశ్వవిద్యాలయం అగ్రభాగాన ఉంది

### గవర్నర్ ఛాన్సలర్ మాన్య జిష్ణుదేవ్ వర్మ








**డిచ్‌పల్లి ప్రజాజ్యోతి జూలై 16:** తెలంగాణ విశ్వవిద్యాలయంలో ప్రతిష్టాత్మకమైన రెండవ స్నాకోత్సవం విజయవంతం మైందని వైస్ -ఛాన్సలర్ ఆచార్య టి యాదగిరిరావు తెలిపారు. విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో ఏర్పాటుచేసిన స్నాతకోత్సవ ప్రాంగణంలో స్నిఫర్ డాగ్ స్క్వాడ్ బృందం, బాంబు డిస్పోజల్ టీం, ఇంటలిజెన్స్ అధికారులు పర్యవేక్షణలో భారీ బందోబస్తు మధ్య అంగరంగ వైభవంగా స్నాతకోత్సవం పూర్తయింది. ఈ సందర్భంగా గవర్నర్ విశ్వవిద్యాలయ చాన్సలర్ విష్ణుదేవ్ వర్మ కి ఏడవ పటాలపు గాడ్ ఆఫ్ హెూనర్ టీం బ్యాండ్ టీంఆర్ఎస్ఐ కొమ్ము శ్రీకాంత్ ఆధ్వర్యంలో గౌరవ వందనం సమర్పించినారు. అనంతరం గవర్నర్ విశ్వవిద్యాలయ కులపతి మాన్య జిష్ణుదేవ్ వర్మ నాతకోత్సవాన్ని ఉద్దేశిస్తూ ప్రసంగిస్తూ రాష్ట్రం పేరుతో ఏర్పాటుచేసిన తెలంగాణ విశ్వవిద్యాలయానికి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందని గర్వంగా చెప్తున్నానని తెలిపారు. చైతన్యవంతమైన ఈ మట్టిలోని ప్రజల ఆకాంక్షలు, సామర్ధ్యాలు విశ్వవిద్యాలయ అభివృద్ధిలో స్ఫూర్తినిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ విశ్వవిద్యాలయం సాధించిన విజయాలు, విశేషమైన ప్రగతిపూర్వకమైన సంఘటనలు రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. 2006లో ఆరు కోర్సులతో ప్రారంభమై నేడు ఏడు విభాగాలలో 24 ఉపవిభాగాలుగా 31 కోర్సులతో బిక్నూరు సారంగపూర్ క్యాంపస్లతో సహా ఇక్కడ ప్రధాన క్యాంపస్ లో విద్యా వికాసం చెందడం ఆనందంగా ఉందని తెలిపారు. గడిచిన 19 సంవత్సరాల కాలంలో ఇక్కడి అధికారులు అధ్యాపకులు, విద్యార్థులు పరిశోధకుల ఉమ్మడి కృషి అంకితభావం ప్రతిబింబిస్తుందన్నారు. స్నాతకోత్సవ ఏర్పాట్లు కేవలం విద్యాపరమైన లక్ష్యసాధన మాత్రమే కాదని విశ్వవిద్యాలాయంలో నాణ్యమైన, సాంకేతిక విద్య, ఉపాధి కల్పించే భవిష్యత్ ప్రయాణానికి మార్గాన్ని నిర్దేశిస్తుందన్నారు. 2023 - 24 రాష్ట్ర ఆర్థిక సర్వే ప్రకారం 51 శాతం పట్టభద్రులు దేశానికి నైపుణ్యాల కొరత తీరుస్తూ ఉద్యోగాలు పొందుతున్నారన్నారు. ఈ విశ్వవిద్యాలయం అనేకమైన, ఆశాజనకమైనటువంటి పారిశ్రామిక విద్యాపరమైన సంబంధాలతో ముందుకు పోవడం స్వాగతించాల్సిందన్నారు . ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చెప్పినట్లు విద్య యొక్క అంతిమ లక్ష్యం సృజనాత్మకమైన మానవుని తయారు చేయడంతో పాటు , ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొంటూ చారిత్రాత్మకమైన అభివృద్ధిని స్పృశించడం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొఠారి కమిషన్ లో చెప్పినట్లుగా దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చిదిద్దపడుతుందనేది విశ్వవిద్యాలయ విజయాలు రుజువు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన భారత రసాయన శాస్త్ర సాంకేతిక సంస్థ మాజీ డైరెక్టర్ ఆచార్య శ్రీవారి చంద్రశేఖర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం నుండి బయటకు వెళ్లిన ప్రతి విద్యార్థికి ఆందోళనతో పాటు అవకాశాలు కనిపిస్తాయి అన్నారు. ఆందోళన చెందకుండా అవకాశాల వైపు పరిగెత్తాలి అన్నారు. వర్తమాన కాలంలో అనేక అవకాశాలతో విద్యార్థులు తమ నైపుణ్యాలను, కౌశలాలను, అభిరుచులను ఉపయోగించుకొని అనేక రకాలుగా స్థిరపడే అవకాశం ఉందన్నారు. వారి వారి శక్తి సామర్థ్యాల మేరకు, అభిరుచి మేరకు కొందరు పరిశోధకులుగా మరికొందరు పారిశ్రామికవేత్తలుగా వ్యవస్థాపకులుగా ప్రజాసేవకులుగా విద్యావేత్తలుగా ఉన్నత ఉన్నతంగా స్థిరపడుతున్నరన్నారు. విద్యార్థులు ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సింది జీవితమనేది పందెం లాంటిది కాదని ఇది ఒక ప్రయాణం మాత్రమేనని గుర్తు చేసినారు. ఈ ప్రయాణానికి సమయస్ఫూర్తి లోతైన అధ్యయనం తో పాటు తీసుకునే నిర్ణయాలు మీద భవిష్యత్ నిర్ణయం జరుగుతుందని తెలిపారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఈ యాదగిరిరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో కొనసాగుతున్న కోర్సుల వివరాలతో పాటు అవస్థాపన సౌకర్యాలను సమగ్రంగా తెలియజేసినాడు. విశ్వవిద్యాలయంలో సమీప భవిష్యత్తులో ఇంజనీరింగ్ మరియు ఫార్మసీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పరిపాలనా భవనము 500 మంది విద్యార్థినిలకు అన్ని రకాల వసతులు ఉండే విధమైన బాలికల హాస్టల్ ను, వెయ్యి మంది కెపాసిటీతో ఉండే ఆడిటోరియం అన్ని హంగులతో క్రీడా మైదానం అభివృద్ధి లాంటి భవిష్యత్ ప్రణాళికలను తెలియజేశారు. విశ్వవిద్యాలయం విస్తరణలో భాగంగా విశ్వవిద్యాలయ పరిధిని నిజామాబాదు కామారెడ్డి నుండి ఆదిలాబాద్ నిర్మల్ జిల్లాలకు విస్తరించే కృషి చేస్తానన్నారు. ఈ విశ్వవిద్యాలయ మౌలికమైన అభివృద్ధి, ప్రజా ప్రతినిధులతో పాటు,బోధన బోధనేతర సిబ్బంది యొక్క కృషి మీదనే ఆధారపడుతుందని తెలియజేశారు. ఈ స్నాతకోత్సవంలో 15 విభాగాలలో 2014 నుండి 2023 వరకు 132 మంది విద్యార్థులకు బంగారు పతకాలు అందించినారు. 156 మంది పరిశోధకులకు డాక్టరేట్ పట్టాలనిచ్చి నారు. ఈ స్నాతకోత్సవంలో డీన్స్ ప్రొఫెసర్ గంటా చంద్రశేఖర్, ప్రొఫెసర్ అపర్ణ, ప్రొఫెసర్ రాంబాబు, ప్రొఫెసర్ లావణ్య, ప్రొఫెసర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ స్నాతకోత్సవంలో ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ్ మామిడాల, ప్రొఫెసర్ హారతి, ప్రొఫెసర్ నాగరాజు, ప్రొఫెసర్ కనకయ్య, ప్రొఫెసర్ విద్యావర్ధిని, ప్రొ అరుణ ప్రొఫెసర్ నాగరాజు పాత, పి ఆర్వో డైరెక్టర్ డా. ఏ పున్నయ్య లతో పాటు బోధన బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులు ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను, గాంధీ గంజ్ కూరగాయల మార్కెట్‌ను పరిశీలించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**నిజామాబాద్ రూరల్ ప్రజాజ్యోతి జూలై 16:** నిజామాబాద్ నియోజకవర్గం రూరల్ మండలంలోని ఖానాపూర్ శివారులో గల న్యూ కలెక్టరేట్ పక్కన ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను, కూరగాయల మార్కెట్ అయినా గాంధీ గంజ్ ను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పరిశీలించారు. డబుల్ బెడ్ రూమ్ లో గత ప్రభుత్వంలో నిర్మించి వాటిని ఉపయోగం లోకి తీసుకు రాలేదని, వాటికి వెచ్చించిన డబ్బులన్నీ వృధా చేశారని అన్నారు. ప్రస్తుతం ప్రజాపాలనలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని అన్నారు. నిజాంబాద్ డివిజన్ 1 ఖానాపూర్ లో గల ఉన్న డబుల్ బెడ్ రూంలు రెండో విడతలో ఇండ్ల స్థలాలు లేనివారికి ఖానాపూర్, కాలూర్ లబ్ధిదారులకు కేటాయించాలని ఉద్దేశంతో పరిశీలించడం జరిగిందని అన్నారు. అలాగే గాంధీ గంజ్ లోని దుర్గామాత ఆలయంలో దర్శించుకోవడం జరిగింది. అనంతరం కూరగాయల మార్కెట్ కబ్జాకు గురి అవుతుందని విషయం తెలుసుకున్న తర్వాత మార్కెట్ మ్యాపు చూసి అక్కడి పరిస్థితులను పరిశీలించడం జరిగింది. ఎమ్మెల్యే వెంటా ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, డిచ్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్ మాజీ ఐ సి డి ఎం ఎస్ చైర్మన్ మునిపల్లి సాయి రెడ్డి, డిసిసి డెలికేట్ ధర్మ గౌడ్, కాంగ్రెస్ నాయకులు వాసు బాబు, సాంసన్, తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియుతోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం



**ఏర్గట్ల జులై 16: (ప్రజాజ్యోతి)** 2025 సంవత్సరానికి పిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి,కిషన్ మాట్లాడుతూ.... ఉపాధ్యాయులకు సంబంధించినటువంటి బదిలీల, పదోన్నతుల పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించడం జరిగిందని త్వరలోనే ఉపాధ్యాయులు కోరుకునే విధంగా ఆదేశాలు జారీ అవుతాయని, ప్రత్యేక అంశం ఐన 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ( ఓ పి ఎస్ )కి సంబంధించి క్యాబినెట్ కమిటీ తో చర్చించడం జరిగిందని ఫైల్ ఫైనాన్స్ సెక్రటరీ రవి వద్ద ఉందని త్వరలోనే కోరుకున్న విధంగా న్యాయం జరుగుతుందని, అలాగే రానున్న రోజుల్లో ప్రభుత్వ మానిఫెస్టో లో పెట్టిన సిపిఎస్ రద్దు పిఆర్టియు బాధ్యత అని పూర్తి హామీ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వంతో జరిగిన చర్చల విధముగా (జెడ్పి జిపిఎఫ్)కి సంబంధించిన పెండింగ్లో ఉన్న బడ్జెట్ రిలీజ్ కానుందని అన్నారు. పిఆర్టియు అందరినీ కలుపుకొని అన్ని కేటగిరీల ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక పెద్ద సంఘం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బి.కృష్ణ ప్రసాద్ ప్రధాన కార్యదర్శి జి.రాజశేఖర్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు దశందర్, గటాడి భాస్కర్, రాష్ట్ర ఉపధ్యక్షుడు రాజేందర్, జిల్లా కార్యదర్శి సాదుల గంగాధర్, మండల అసోసియేట్ అధ్యక్షుడు మైసాల సుధాకర్ ,మండల కార్యదర్శి ఇమాముద్దీన్, మహిళా ఉపాధ్యక్షురాలు మమత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెంచిన పెన్షన్ సాధనకై పోరాటం

### కామారెడ్డి జిల్లా ఇంఛార్జి మంథని సామ్యేల్ మాదిగ



**బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి జులై 16** పెంచిన పెన్షన్ సాధనకై మందకృష్ణ నాయకత్వంలో వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల మరో పోరాటం బిబిపేట్ మండల కేంద్రంలో శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో జరిగిన వికలాంగుల చేయూత పింఛన్ దారుల సమావేశంలో భాగంగా పెంచిన పెన్షన్ సాధనకై ఆగష్టు 13 న హైదరాబాద్ లో వికలాంగులు చేయూత పెన్షన్ దారుల మహాగర్జన విజయవంతానికై "ఈనెల 18 నిజామాబాద్ లో వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల సన్నాహక సదస్సు...మందకృష్ణ మాదిగ రాక ఈనెల 18 న నిజామాబాద్ లోని లక్ష్మి కళ్యాణమండపం లో జరిగే వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల సన్నాహక సమావేశానికి సామాజిక ఉద్యమ నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు ముఖ్య అతిథిగా హాజరు అవుతున్నారని సదస్సు విజయవంతానికై జిల్లా లోని వికలాంగులు,వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు, బోదకాలు, బీడీ గీత చేనేత కార్మికులు , చేయూత పెన్షన్ దారులంతా హాజరు కావాలని పిలుపునిస్తున్నాం. కాంగ్రెస్ హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6 వేలు వృద్దులు వితంతువుల ఇతర చేయూత పెన్షన్ దారుల కు 4 వేలు, కండరాల క్షీణత వారికి 15 వేలు ఇస్తామని ఇప్పటివరకూఇవ్వకుండా మోసం చేస్తున్నదని తక్షణమే పెంచిన పెన్షన్ లను అందజేయాలని ఇప్పటికీ 18 నెలల పెన్షన్ బకాయి లు మనిషి కి 36 వేలు అందజేయాలని డిమాండ్ చేస్తున్నాం ఆగష్టు 13 న వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల తో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అందుకోసం ఈనెల 18న నిజామాబాద్ లోని లక్ష్మి కళ్యాణమండపం లో జరిగే సన్నాహక సదస్సు కు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు హాజరు అవుతున్నారని తెలియ చేస్తున్నాం. వికలాంగులు చేయూత పెన్షన్ దారులంతా హాజరు కావాలని పిలుపు నిస్తున్నాం. బీబీపేట మండల కేంద్రం లో పెద్దమ్మ దేవాలయం ఆవరణలో జరిగిన వికలాంగులు చేయూత పెన్షన్ దారుల సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంఛార్జి మంథని సామ్యేల్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు కాగా విహెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు కోలా బాలరాజు గౌడ్, మాజీ ఎంపీపీ పసులాది బాలమణి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొత్తూరు సాయిలు మాదిగ, విహెచ్ పి ఎస్ నాయకులు కమ్మరి రాజ్యలక్ష్మి,నల్లపు కుమారస్వామి,ఈరోల్ల నర్సయ్య, జ్యోతిలక్ష్మి, ఆంజనేయులు, చాకలి సతీష్,సల్ల సుజాత,వడ్ల నాగలక్ష్మి,బేలు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి బహుజన అలైబలై సభకు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానం



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై16.** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలో 27 జూలై 2025 రోజున కామారెడ్డి లోని కళాభారతిలో నిర్వహిస్తున్న రాజ్యాంగ పరిరక్షణ బహుజన అలై బలై ప్రోగ్రాం కు ముఖ్య అతిథిగా రావలసిందిగా తెలంగాణ వ్యవసాయ శాఖ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి సార్ ని ఆహ్వానిస్తున్న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు బొంద రాజ్ కుమార్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బట్టెంకిబాలరాజు రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్య రాష్ట్ర కార్యదర్శి నెర్రె నర్సింహులు డివిజన్ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు గైన రవి డివిజన్ ఉపాధ్యక్షులు మన్నే చిన్న సాయం మాజీ సర్పంచులు కొత్త బాత్ సాయిలు తడ్కోల్ రాజు, మండల అంబేత్కర్ సంఘం మాజీ అధ్యక్షులు మామిడి భూమయ్య, మిర్జాపూర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ ఇబ్రహీంపేట్ సాయిలు పోచయ్యబోండ్ల ఎస్ఎస్ నగర్ మండల ప్రధాన కార్యదర్శి బోన్ల రాజశేఖర్ చంద్రం సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ చే డాక్టరేట్ అందుకున్న డాక్టర్ బాలు



**కామారెడ్డి ప్రతినిధి జూలై 16. ప్రజాజ్యోతి** కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు బుధవారం తెలంగాణ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన 2వ స్నాతకోత్సవ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చే అర్థశాస్త్రంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీని ఈ రోజు తెలంగాణ యూనివర్సిటీలో అందుకోవడం జరిగింది. రక్తదానంలో చేసిన సేవలకు గాను గతంలో తమిళ్ సై సౌందర్య రాజన్ చే ఒక బంగారు,రెండు వెండి పథకాలను కూడా అందుకోవడం జరిగింది. అర్థశాస్త్రంలో డాక్టరేట్ సాధించడానికి సహకరించిన వైస్ ఛాన్సలర్ యాదగిరిరావు, రిజిస్టర్ యాదగిరి, సూపర్వైజర్, అసోసియేట్ ప్రొఫెసర్ పాత నాగరాజు, ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి,సహాయ ఆచార్యులు డాక్టర్ పున్నయ్య,డాక్టర్ సంపత్,డాక్టర్ స్వప్న,డాక్టర్ దత్తహరి,డాక్టర్ శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

### చండీ యాగం పూర్ణాహుతికి
# హైద్రాబాద్ తరలి వెళ్లిన పేట అర్చకులు



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యం లో అధ్యక్షులు శ్రీ దౌలతాబాద్. వాసుదేవ శర్మ సారథ్యం లో మెదక్ జిల్లా అధ్యక్షులు శ్రీ. శలాక. రాజేశ్వర్ శర్మ పిలుపు మేరకు హైద్రాబాద్ కాచిగూడ తులజభవన్ ధర్మ శాల లో లోక కళ్యాణార్థం 108 ఋత్విక్కుల తో పంచ కుండాత్మక మహా చండీ యాగం మరియు కుబేర పాశుపత హోమం నిర్వహిస్తున్న సందర్భంగా యాగ సందర్శనార్థం పెద్ద శంకరం పేట చెందిన అర్చకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ.గుడి. చంద్రశేఖర్. ఆర్.కృష్ణ శర్మ, గుడి. సంతోష్ కుమార్, కొక్కొండ.గిరిధర్. గుడి. రామన్న. మంతా. సంగమేశ్వర , రాజ్ కుమార్ తదితరులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా గుడి. చంద్రశేఖర్ మాట్లాడుతూ... సస్యానుకూల వర్షముల చేత రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని లోక కళ్యాణార్థం ఈ యాగం నిర్వహిస్తున్నామని ఇట్టి మహా చండీ యాగాన్ని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి. కొండా. సురేఖ గారు జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభం చేసి 3 రోజుల పాటు వేలాది మంది భక్తుల సమక్షంలో నిర్వహించి నేడు యాగ సమాప్తి మహా పూర్ణాహుతి నిర్వహిస్తున్నామని తెలిపినారు.

### మహిళా పారిశ్రామికవేత్తలకు
# సాధికారత కల్పించడమే ప్రభుత్వం కృషి
– జిల్లా అదనపు కలెక్టర్ నగేష్





మెదక్ (ప్రజాజ్యోతి) 16 జూలై : స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికై ఉత్పత్తుల విక్రయ స్టాల్ ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక 100 రోజుల కార్యక్రమంలో భాగంగా, బుధవారం నర్సాపూర్ మునిసిపాలిటీ కార్యాలయము పరిధిలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మేలా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్య అతిథిగా. హాజరయ్యారు. స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ మహిళా పారిశ్రామికవేత్తలకు సాధికారత కల్పించడానికి మరియు పట్టణ పేదలకు ఆర్థిక అవకాశాలను కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది. మేళా ద్వారా స్వయం సహాయక సంఘాలు వారి ప్రతిభను ప్రదర్శించడానికి, వారి పరిధిని విస్తరించడానికి మరియు వారి సంస్థలను స్థిరమైన అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీరామ్ చరణ్ రెడ్డి మేనేజర్, వి మధుసూదన్ మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ హనుమంత్ రెడ్డి మెప్మా కోఆర్డినేటర్ దేవపాల , స్వయం సహాయక బృందాలు, మున్సిపల్ సిబ్బంది మరియు పట్టణ ప్రజలు పాల్గొనడం జరిగింది.

### విద్యార్థుల బంగారు
# భవిష్యత్తు పాఠశాలల విద్యతోనే సాధ్యం
– పాఠశాలకు రాని విద్యార్థుల ఇంటికి వెళ్లి వివరాలు తెలుసుకున్న కలెక్టర్ రాహుల్ రాజ్





కొల్చారం (ప్రజాజ్యోతి) జులై 16 : కొల్చారం మండలం దేశ్య తండా ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించి పాఠశాలకు రాని విద్యార్థుల గురించి ఉపాధ్యాయులను అడిగి ఆరా తీశారు.వరుసగా రెండు మూడు రోజులుగా పాఠశాలలకు రాని విద్యార్థుల ఇల్లు ఇల్లు తిరిగి. పాఠశాలకు విద్యార్థులను ఎందుకు పంపడం లేదని విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గరకు వెళ్ళి వివరాలు అడిగి తెలుసుకున్నరూ.పాఠశాలకుఒక్కరోజు డుమ్మా కొట్టకుండా ప్రతిరోజు విద్యార్థులు పాఠశాలకు రావాలని సూచించారు. ప్రతిరోజు పాఠశాలకు పంపించే బాధ్యత తల్లిదండ్రులదే అన్నారు.పాఠశాల ప్రారంభమై నెల రోజులు గడిచిందన్నారు.ఏ ఒక్కరోజు కూడా విద్యార్థులు ఆబ్సెంట్ లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వం పాఠశాలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తుందన్నా రు. అనుభవజ్ఞులైన టీచర్లు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారన్నారు. వ్యవసాయ పనులని ,పండుగలని ఏ ఇతర పనుల కారణంగా పిల్లలను తీసుకువెళ్లద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.. విద్యార్థుల బంగారు భవిష్యత్తు స్కూల్ పైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాకు అనుమతి ఉంది మా ఇష్ట రాజ్యాంగ తవ్వకాలు జరుపుతాం

- ప్రశ్నిస్తే పరోక్షంగా బెదిరింపులు
- ఎంత లోతైన గుంతలు తాగుతాం
- మైనింగ్ అధికారులు మా గుప్పిట్లో ఉన్నారు
- శివంపేట్ శివారులలో అనుమతులు
- మనోహరాబాద్ మండల్ లోని పరిశ్రమలకు మట్టి తరలింపులు
- అనుమతి పేరుతో లోతైన గుంతలు
- ప్రజా జ్యోతి కథనానికి స్పందించిన మైనింగ్ అధికారి
- ప్రజా జ్యోతి దిన పత్రికలో బుధవారం ప్రచురితమైన కథనానికి స్పందించిన మైనింగ్ అధికారి ఆర్ఐ లక్ష్మీనారాయణ



మనోహరాబాద్ జూలై 16 (ప్రజా జ్యోతి) మైనింగ్, రెవెన్యూ అధికారుల నుండి పర్మిషన్లు ఒకచోటకు తరలిస్తామని ఆర్డర్ కాపీ తీసుకొని మరోచోటికి మట్టిని తరలిస్తూ లక్షల్లో దోచుకుంటున్న అక్రమ మట్టి వ్యాపారస్తులు.. స్థానికులు ఇదేమిటని ప్రశ్నిస్తే మీ ఆస్తి అమ్ముకుంటున్నామా అని ఎదురు ప్రశ్నిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్న సంఘటన మెదక్ జిల్లా మనోహరబాద్ మండలంలోని టీజీ ఇండస్ట్రీస్ ముప్పిరెడ్డిపల్లి, కొండాపూర్, పరిశ్రమలలో, పోతారం భూమి రికార్డు శివంపేట్ మండలంలో లింగారెడ్డిపల్లి రెసిడెన్షియల్ స్కూల్ ప్రభుత్వ భూమి వెనుక భాగంలో చోటు చేసుకుంటుంది. ఒకప్పుడు గుట్టు చప్పుడు కాకుండా రాత్రుల్లో అక్రమ మట్టి కార్యకలాపాలు కొనసాగించేవారు కానీ గత కొన్ని రోజుల నుండి యదేచ్ఛగా పగలే టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారు. అడవి ప్రాంతాల నుండి జెసిబిల సహాయంతో మట్టిని స్తంభాల లోతులో నుండి తీస్తూన్నారు ఎవరైనా నిలదీస్తే మీ సొమ్మేం పోతుంది అధికారులే మాకు పర్మిషన్లు ఇచ్చి కొట్టుకోమని హామీ ఇస్తున్నారని వారు అంటున్నారు. వీరు అంటున్న ఈ మాటలకు అధికారులు పొందుతున్నారనేది నిజం... కానీ ఎంత మట్టుకు మైనింగ్ పర్మిషన్లు నిజమో, ఏ స్థాయిలో, ఏ పరిధి వరకు ఇస్తున్నారో వారికి తెలియదు, కానీ అక్రమ మట్టి వ్యాపారస్తులు మాత్రం విచ్చలవిడిగా ప్రకృతికి పట్టుకొమ్మగా ఉంటున్న భూతల్లిని చీల్చి మట్టిని దండుకుంటున్నారు. జెసిపిల ద్వారా మట్టిని తీసిన ప్రాంతం భారీ గోతులుగా మారి వర్షపు నీరు నిలిచి పోవడంతో లోతు ఏర్పడక పశువులైన బర్లు, మేకలకు, వాటిని కాచే వారికి ప్రమాదాలు చోటు చేసుకుంటూన్నాయనేది సత్యం. ఏది ఏమైనాపటికి మైనింగ్ అధికారులు వివిధ శాఖల అధికారులు మాత్రం చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు.

### పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల
# సమస్యల పరిష్కారానికి పిఆర్టియు కృషి
– పిఆర్ టియు టిఎస్ మెదక్ జిల్లా అధ్యక్ష,
ప్రధాన కార్యదర్శులు తాళ్ల శ్రీనివాస్, సామ్య నాయక్




మెదక్ (ప్రజాజ్యోతి) జులై 16: పిఆర్టియు 2025 సంవత్సరంకు గాను సభ్యత్వ నమోదు మెదక్ మండలంలో ప్రారంభమైనట్టు పిఆర్ టియు టిఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు తాళ్ల శ్రీనివాస్ , జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యా నాయక్ లు అన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్నటువంటి ఉపాధ్యాయుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు పిఆర్టియు టీఎస్ సంఘం కృషి చేస్తుందన్నారు, బుధ వారం మెదక్ మండల పరిధిలోని మాచవరం ఉన్నత పాఠశాల, మంభోజిపల్లి, రాజుపల్లి,మక్త భూపతిపూర్ తదితర పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షిరిగే చంద్రశేఖర్, ఇమ్మడి సంతోష్ కుమార్ ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉపాధ్యాయ సమస్యల సాధనలో పిఆర్ టియు టిఎస్ సంఘం ముందు ఉంటుందని, బదిలీలకు ప్రమోషన్లకు సంబంధించిన అనేక సమస్యలను పరిష్కరించడంలో పి ఆర్ టి యు టి ఎస్ సంఘం తనదైన ముద్ర వేసి ప్రభుత్వాన్ని ఒప్పించిందని, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పిఆర్టియులో సభ్యులుగా నమోదయి సంఘాన్ని బలోపేతం చేయవలసిందిగా కోరారు. రాబోయే కాలంలో ఈ హెచ్ ఎస్ విధానాన్ని నూతన పద్ధతిలో తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మెదక్ మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు సిరిగే చంద్రశేఖర్ ఇమ్మడి సంతోష్ కుమార్ మండల జిల్లా రాష్ట్ర బాధ్యులు కొంగోటి శ్రీనివాస్, గోపీచంద్, సత్యనారాయణ రెడ్డి ఎల్ .మల్లారెడ్డి, సతీష్ రావు,. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### ట్రిబుల్ ఐటీలో
# సీటు సాధించిన విద్యార్థికి సన్మానం




వెల్దుర్తి ప్రజా జ్యోతి జూలై 16 బుధవారం విడుదల చేసిన రెండవ జాబితా లో ట్రిబుల్ ఐటీ కి హనుమాద్రి చంద్రవర్ధన్ గౌడ్ ఎంపిక కావడం పట్ల మండల విద్యాధికారి యాదగిరి హర్షం వ్యక్తం చేశారు.మండల కేంద్రమైన వెల్దుర్తి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల నుండి గ్రామానికి చెందిన విద్యార్థి హనుమాద్రి చంద్రవర్ధన్ గౌడ్ బసరలోని త్రిపుల్ ఐటికి ఎంపికైనందుకు గాను, మండల విద్యాధికారి ఏ యాదగిరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మరియు ఉపాధ్యాయులు చంద్రవర్ధన్ ను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో మంచి స్థానం కి ఎదగాలని తెలియజేసారు.సీటు సాధించిన విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- దివ్యాంగులకు యూడిఐడి సర్టిఫికెట్‌తో బహుళ ప్రయోజనాలు
- 300 మంది దివ్యాంగులకు యూడిఐడి సర్టిఫికెట్స్ జారీ
- యూడి ఐడి కార్డు మంజూరి క్యాంపును పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్( ప్రజాజ్యోతి )16 జూలై : దివ్యాంగుల యు డి ఐ డి కార్డుతో బహుళ ప్రయోజనాలు చేకూరుతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో దివ్యాంగుల కోసం యూడి ఐడి కార్డు జారీ చేయు ప్రత్యేక క్యాంపును, ప్రభుత్వ ఆసుపత్రి కార్యకలాపాలను క్యాంపులో దివ్యాంగులను పలకరిస్తూ, ఫిజియోథెరపీ యూనిట్, వృద్ధుల విభాగం రోగులతో మాట్లాడి వారి వైద్య సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులకు (పి డబ్ల్యూ డీస్) జాతీయ డేటాబేస్‌ను రూపొందించ డానికి మరియు ప్రతి వ్యక్తికి ప్రత్యేక వికలాంగుల గుర్తింపు కార్డు (యు డి ఐడి)ను జారీ చేయడానికి వికలాంగుల కోసం ప్రత్యేక ఐడిప్రాజెక్ట్అమలు చేయబడుతుందని ఇందులో భాగంగానే ఈరోజు మెదక్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాంపు నిర్వహించడం జరిగిందన్నారు.జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు గడిచిన నెల రోజుల్లో 300 మంది దివ్యాంగులకు యు డి ఐ డి కార్డ్స్ జారీ చేయడం జరిగిందని,స్లాట్ బుక్ చేసుకుని 150 మంది మిగిలి ఉన్నారని తెలిపారు.21 రోజుల్లో స్పెషల్ క్యాంపు ఏర్పాటు చేసి దివ్యాంగులకు యూ డి ఐ డి కార్డ్స్ మంజూరు చేస్తామన్నారు.స్లాట్ బుక్ చేసుకున్న 85 మందికి క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రత్యేక వైద్య నిపుణులతో పరీక్షించి పోర్టల్ లో డేటా ఎంట్రీ చేసి యుడి ఐడి సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుందన్నారు. తాత్కాలిక,దీర్ఘకాలిక, వైకల్య శాతాన్ని గుర్తించి తాత్కాలిక వైకల్యాన్ని పరిగణలోకి తీసుకుని వైద్య నిపుణులతో చికిత్సలు అందిస్తున్నామ న్నారు జిల్లా ఆస్పత్రిలో రోగులకు ఎటువంటి సౌకర్యాలు అవసరమో వాటిని సమకూర్చి నాణ్యమైన వైద్య సేవలు అందించడానికికృషి చేస్తున్నామన్నారు.రానున్న రోజుల్లో మరిన్ని మెరుగైన వసతులతో రోగులకు సౌకర్యాలు అందిస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి.ఎం.ఈ డాక్టర్ సునీత, డాక్టర్ శివ దయాల్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై దశలవారి పోరాటం: టీఎస్ యుటిఎఫ్



కల్హే ర్. 15..జూలై. ప్రజా జ్యోతి... తెలంగాణ రాష్ట్ర యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాథ్ జాదవ్ ఈరోజు సభ్యత్వ నమోదు క్యాంపెన్లో భాగంగా నారాయణఖేడ్ మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించడం జరిగింది ఈసందర్భంగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాథ్ జాదవ్ గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడిచినప్పటికీ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కారం కానందున (ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ) ఆధ్వర్యంలో మూడు దశలలో పోరాటం చేయబోతున్నామని, మొదటి దశలో మండల స్థాయిలో మండల తాసిల్దార్లకు ఈనెల 23, 24 తేదీలలో వినతి పత్రాలు ,జిల్లా స్థాయిలో ఆగస్టు ఒకటో తేదీన జిల్లా కేంద్రంలో ధర్నా అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రస్థాయిలో ఆగస్టు 23వ తేదీన మహాధర్నా నిర్వహించబోతున్నామని వారు కోరారు.అదేవిధంగా బదిలీలతో కూడిన పదోన్నతులు ఈనెలాఖరులోగా ఇవ్వాలని, పి ఆర్ సి రిపోర్టు తెప్పించుకొని బహిర్గతం చేసి జూలై 2023 నుండి పి. అర్ సి. అమలు చేయాలని,గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న జీపీఫ్,టీఎస్. జి ఎల్, లోన్స్,పాట్ ఫైనల్ లు, పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేసి బిఎడ్, డీఎడ్ అర్హతలు ఉన్న ప్రతి ఎస్ జి టి ఉపాధ్యాయులందరికీ పిఎస్ హెచ్ఎంగా పదోన్నతి ఇవ్వాలని, సిపిఎస్, యుపిఎస్, ఎన్ పి ఎస్ లను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, 2024 డీఎస్సీ.ద్వారా నియామకమైన ఉపాధ్యాయుల అక్టోబర్ మాసానికి సంబంధించిన సప్లమెంటరీ బిల్లులను విడుదల చేయాలని, గురుకులాలలో టైం టేబుల్ మార్చాలని, కేజీబీవీ, యు ఆర్ ఎస్ మరియు సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి మినిమం బేసిక్ పే ఇవ్వాలని, అదేవిధంగా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని తదితర సమస్యలపై పోరాటం చేయనున్నమని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఫ్ నారాయణఖేడ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏసుదాస్, శ్రీరామ్ నాయక్ మరియు మండల నాయకులు నాగనాథ్, శివనాయక్ పాండు ,వెంకటేశం, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అశ్రునయనాలతో అనిల్ అంత్యక్రియలు



...తేడాది జులై 16న పుట్టిన రోజు వేడుకల్లో.



కొల్చారం (ప్రజాజ్యోతి ) జులై 16: తుపాకి తూటాలకు గురై మృతి చెందిన జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ కార్యదర్శి మరెల్లి అనిల్ అంత్యక్రియలు అశ్రు నయనాల మధ్య బుధవారం ముగిశాయి.యువకుడు రాజకీయంగా ఎదుగుతున్న నేపథ్యంలో విషాద ఘటన జరగడంతో కుటుంబికులు మమ్మల్ని చూసేదేవరంటూ చేసిన రోదనలు చూపరులను కంట తడి పెట్టించాయి. మృతుని స్వగ్రామైన పైతరలో అనిల్ పుట్టినరోజే అంత్యక్రియలు జరగడంతో బంధువులు స్నేహితులు ప్రజాప్రతినిధులు శోకసంద్రంలో మునిగిపోయారు.

**పుట్టినరోజునే... అంత్యక్రియలు!**

మారెల్లి అనిల్ జులై 16, 1996లో జన్మించారు. నేడు ఆయన పుట్టినరోజు. జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు కొన్ని గంటల ముందే ఆయన దారుణ హత్యకు గురయ్యారు. గత ఏడాది జులై 16న ఆయన పుట్టిన రోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ నేతలు, అనిల్ స్నేహితులు ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమానికి పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి కూడా హాజరయ్యారు. కేక్ కట్ చేయించి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. గతేడాది పుట్టిన రోజు వేడుకలకు హాజరయిన కాంగ్రెస్ పార్టీ నేతలు, ఆయన స్నేహితులు, బంధువులు నేడు ఆయన అంత్యక్రియలకు హాజరుకావాల్సి రావడం అత్యంత విషాదకరమణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. అంత్యక్రియలకు మండల పరిధిలో ని కాంగ్రెస్ నాయకులు, దళిత నాయకులు, యువకులు హాజరయ్యారు.

## వెల్దుర్తి మండల డిప్యూటీ తహసీల్దార్‌గా టి శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ



వెల్దుర్తి ప్రజాజ్యోతి జూలై 16 వెల్దుర్తి మండల నూతన నయాబ్ తహసీల్దార్ గా తూప్రాన్ మండలంలో ఎఫ్ ఎస్ సి తహసీల్దార్ గా పని చేసిన టి శ్రీనివాస్ బదిలీపై బుధవారం వెల్దుర్తి మండలం లో బాధ్యతలు స్వీకరించారు. బదిలీల్లో భాగంగా ఇక్కడ డిప్యూటీ తహసీల్దార్ గా విధులు నిర్వహించిన రాజేశ్వరి నార్సింగ్ ఎమ్మార్వో కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.

### యువతకు కరాటే
# తోపాటు క్రీడల్లో నైపుణ్యం ఉండాలి
– వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



మనోహరాబాద్, జులై 16 ( ప్రజా జ్యోతి ) తెలంగాణ రాష్ట్ర వైద్య,ఆరోగ్య కుటుంబ సంక్షేమం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి శ్రీ డా.సి దామోదర్ రాజనర్సింహ గారిచేత ఆయన నివాసంలో నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ 2025 కప్ ను ఆవిష్కరణ చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైనమిక్ షోటోకన్ కరాటే ఆర్గనైజేషన్ వారు నిర్వహిస్తున్న ఈ ఛాంపియన్ షిప్ పోటీలు ఈ నెల 27న మేడ్చల్ లో జరుగనున్నాయి అని ఈ పోటీలకు అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనాలని అన్నారు,అందరికీ ఆత్మస్థైర్యాన్ని కలిగించే క్రీడాను శిక్షణ ఇస్తున్న మాస్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ పీసిసి రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ రీజినల్ కన్వీనర్ కనిగిరి లింగం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాస్టర్ సాయి కుమార్,మాస్టర్ .సురేష్, మాస్టర్ శ్రీనివాస్, ఇతర మాస్టర్లు ఇంద్రసేనా,. జనార్ధన్,. శ్రీరాములు(శివ), శంకర్, స్వామి, .మహేశ్,రాజు, వినీత్, అఖిల్, లు పాల్గొన్నారు.

## నిరుపేదలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి

**- కంటి చూపు చాలా అవసరం డాక్టర్ షేక్ హమీద్**



**చౌడాపూర్ మండల (ప్రజా జ్యోతి) జులై 16 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని నిరుపేదల కోసం డాక్టర్ షేక్ హమీద్ ఆధ్వర్యంలో బుధవారం రోజు శంకర్ కంటి ఆసుపత్రి వారు ఉచిత కంటి వైద్య శిబిరమును ఏర్పాటు చేయడం జరిగింది.చౌడాపూర్ మండల మండల ప్రజలు,చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ షేక్ హమీద్,శంకర కంటి ఆస్పత్రి వారు తెలిపారు.ఈ వైద్య శిబిరానికి వచ్చే ప్రజలు తమతో పాటు ఆధార్ కార్డు ఓటర్ ఐడి కార్డ్ తీసుకొని రావాలని తెలిపారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో వివిధ గ్రామాల ప్రజలు శంకర్ కంటి ఆస్పత్రి వైద్యులు,డాక్టర్ షేక్ హమీద్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## సొంతింటి కళ నెరవేర్చుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**మోమిన్ పెట్ జులై 16 ((ప్రజాజ్యోతి) :** మొమిన్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కే.మహెందర్ చారితెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ చొరవతో టేకులపల్లి గ్రామం లో ప్రశాంత్ నగర్ కాలినిలో కే.మంజులా కు ఇందిరమ్మ ఇలురావడంతో అధికారులు ఆమె ఇంటికి వచి ముగ్గు వెయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొమిన్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ శ్రీకాంత్. గ్రామ సెక్రెటరీ మాధవి మేడం. కే.సామేల్ ఏ.రమేష. చెంద్రయ్య.డిమల్లేశం.కే.రాజు.గ్రామస్థులు పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్లతో నెరవేరు తున్న సొంతింటి కల

**- కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు**



**మోమిన్ పెట్ జులై 16 ప్రజాజ్యోతి) :** ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పేద ప్రజలు తన సొంత ఇంటి కలను నిజం చేసుకుంటున్నారు బుధవారం మండల పరిధిలోని రాళ్లగుడుపల్లి గ్రామం మరియు ఎల్లమ్మ గడ్డ తండా లొ గ్రామపంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్యఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేశారు ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతూ అవస్థలు పడుతున్న మాకు కాంగ్రెస్ ప్రభుత్వంలొ ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులకు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలాగే శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు మా పేదరికాన్ని గురించి మాకు ఇల్లు మంజూరు చేసిన ప్రభుత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు జి గోవర్ధన్ రెడ్డి గుట్టమీద భాస్కర్ భూమని శ్రీను భూమిని ప్రభాకర్ గుట్ట మీది తండా ప్రకాష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల సొంతింటి కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టంపల్లి సుభాష్**



**మోమిన్ పేట్ జులై 16 ప్రజా జ్యోతి :** నిరుపేదల సొంతింటి కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టంపల్లి సుభాష్ అన్నారు. బుధవారం మోమిన్ పెట్ మండల పరిధిలోని చిట్టెంపల్లి గ్రామంలో లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన లబ్ధిదారులు అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు మొదటి విడతలో వచ్చిన ఇండ్లు తొందరలో ప్రారంభించాలని వారు కొనియాడారు ఇందిరమ్మ ఇండ్లకు ప్రతి ఒక్కరు ముగ్గు వేసుకొని పనులు ప్రారంభించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వీణ, రామ్ సింగ్ శంకర్ మోహన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## నాగసముందర్ ఎంపీటీసీ ఎన్నికల ఇన్చార్జిగా దర్జీ రాజు ఎన్నిక



**ధారూర్ జులై 16(ప్రజా జ్యోతి) :** స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా సన్నాహక కమిటీ కన్వీనర్ బాలేశ్వర్ గుప్తా మండల బిజెపి అధ్యక్షులు డి,రాజు నాయక్,ఆధ్వర్యంలో ఎంపీటీసీ ఇన్చార్జిలను నియమించారు. నాగసముందర్ ఎంపీటీసీ ఎన్నికల ఇన్చార్జిగా దర్జీ రాజును నియమిం చారు. ఈ సందర్భంగా దర్జీ రాజు మాట్లాడుతూ.... నాపై నమ్మకం ఉంచి ఇన్చార్జిగా నియమించినందుకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.వచ్చే ఎంపిటిసి ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థి ఎంపిటిసిగా గెలుపొందినందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.

# మా వకీల్ సాబ్ పుట్టినరోజు వేడుకలు



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూలై 16 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల్ మందిపల్ గ్రామంలో హైకోర్టు న్యాయవాది. తెలంగాణ పంచాయితి రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి,మందిపాల్ వెంకట్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వ హించిన చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి రాందాస్ నాయక్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మొగులయ్య, చౌడాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు అశోక్,మంది పాల్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మొగులయ్య,మండల ప్రధాన కార్యదర్శి కుమార్, సలహాదారులు విజయ్ కుమార్, ప్రసాద్ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.మాజీ ఎంపిటిసి, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ కార్యదర్శి,ఢిల్లీలో అంబేద్కర్ అవార్డు అందుకున్న మా హైకోర్టు న్యాయ వాది పనిచేస్తూ రాజకీయరంగంలో ముందుండి అందర్నీ సమన్వయంగా ముందుకు నడిపించే మందిపాల్ వెంకట్ మరెన్నో పదవులు అనుభవించాలని వారిని మనసారా ఆశీర్వదిస్తూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మరొకసారి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల నాయకులు ఆంజనేయులు, రవి, వెంకట్ రాములు, మొగులయ్య మురళి, శివకుమార్, కృష్ణయ్య, ప్రభు, కుమార్, బన్నీ, శ్రీనివాస్, నరసింహులు, బాలరాజు, గణేష్, రాజు, వెంకటయ్య, లింగం, నాని, భీమయ్య, చంద్రయ్య,చింటూ చౌడాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్. ఎమ్మార్పీఎస్ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో భాగంగా ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంబేద్కర్ సంఘాల నాయకులు, ప్రజా సంఘాలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి స్కూల్ గర్ల్స్ హైస్కూల్ను సందర్శించిన ఎంపీడీవో





**మోమిన్ పెట్ జులై 16 (ప్రజాజ్యోతి) :** అంగన్వాడీలో చిన్నారి విద్యార్థు లకు గుడ్లు పౌష్టికాహారం ఇస్తున్నారా లేదా అని తెలుసుకోవడానికి ఎమ్మార్వో రవీందర్ ఎంపీడీవో విజయలక్ష్మి ఎంఈఓ మల్లేశం. సందర్శించారు. బుధవారం మోమిన్ పెట్ మండల కేంద్రంలో అంగన్వాడి సెంటర్ను గర్ల్స్ హైస్కూల్ సందర్శించి పరిశీలిం చారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారి బాలబాలికలను చేర్చుకొని వారికి సరిపోయే పౌష్టికారాన్ని ఇవ్వాలని గుడ్లు ఉడకబెట్టి పెట్టాలని అన్నారు బాలింతలు గర్భిణీలు వారికి కూడా పౌష్టి కాహారం అందించాలని అన్నారు టీచర్తో పిల్లలందరికీ గుడ్లు ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు అంగన్వాడి కేంద్రాన్ని క్రమశిక్షణగా సమయపాలన పాటించాలని సూచించారు గర్ల్స్ హైస్కూల్లో విద్యార్థులకు విద్యార్థులు మం చిగా చదువుకొని బావి భారత పౌరులుగా ఎదగాలని సూచించారు మధ్యా హ్న భోజనం సమయానికి వస్తుందని అన్నారు విద్యార్థులు క్రమశిక్షణతో మెదగాలని సూచించారు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు



- చిరు సహాయం అందజేసి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న స్నేహితులు
- పరిగి జడ్పీహెచ్ఎస్ నెంబర్ 2 పదవ తరగతి 2002-03వ బ్యాచ్ పూర్వ విద్యార్థులు
- కిరాణా సామాగ్రి, బియ్యం, నగదును అప్సర్ కు అందజేసిన స్నేహితులు

**పరిగి, జూలై 16 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా పరిగి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నెంబర్ 2కు చెందిన పదవ తరగతి 2002 - 2003 బ్యాచ్ పూర్వ విద్యార్థులు అందరు కలిసి పరిగికి చెందిన తమ స్నేహితుడు అప్సర్ కుటుంబాల అండగా నిలిచారు.

అప్సర్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ అర్థకంగా ఇబ్బందులు పడుతున్నాడు. ఈ విషయం తెలిపిన స్నేహితులందరూ కలిసి చందాలు వేసుకొని నెలకు సరిపడా కిరాణా సామాగ్రి, బియ్యం నగదును అప్సర్ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాజశేఖర్, శ్రీనివాస్, మల్లేష్, బాబా, ప్రవీణ్ బిచ్చయ్య, చిమ్నా, వెంకటేష్, సందీప్, బాబు తదితరులు ఉన్నారు.

ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ...

పరిగి పట్టణానికి చెందిన తమ బ్యాచ్ కు పూర్వ విద్యార్థి అప్సర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో పాటుగా ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మా దృష్టికి రావడంతో తమ కుటుంబానికి అండగా వుండి చిరు సహాయం అందించేందుకు అందరం కలిసికట్టుగా చందాలు వేసుకొని చిరు సహా యం అందజేశామని తెలియజేశారు.

ఆపదలో ఉన్న వారికి సహాయం అందజేస్తామని తెలియజేశారు. తమ బ్యాచ్ ఆధ్వర్యంలో గతంలో కూడా పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని వారు తెలియజేశారు.

# జిల్లా ఎలక్షన్ కన్వీనర్గా బాలేశ్వర్ గుప్తా నియామకం



**యాలాల్ జూలై 16 ప్రజా జ్యోతి :** పార్టీ ఉన్నతి కోసం అనునిత్యం అకుంఠిత దీక్షతో పనిచేసే ప్రతి కార్యకర్తకు సముచితస్థానం లభిస్తుందనడానికి ప్రత్యక్ష నిదర్శనం మాజీ ఎంపీపీ, రాష్ట్ర భాజపా నాయకులు బాలేశ్వర గుప్తా. బాలేశ్వర గుప్తా జిల్లా ఎలక్షన్ కన్వీనర్ గా రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. జిల్లా వ్యాప్తంగానే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా కూడా నాయకులకు అనునిత్యం అందుబాటులో ఉంటాడన్న మంచి పేరు బాలేశ్వర్ గుప్తాకు ఉండడంతో రాష్ట్ర అధిష్టానం జిల్లా ఎలక్షన్ కన్వీనర్ బాధ్యతలు కట్టబెట్టింది. సర్పంచ్ గా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి పిఎసిఎస్ చైర్మన్ గా, ఎంపీపీగా ఎదగడంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. 2009వ సంవత్సరంలో భారతీయ జనతా పార్టీ తరఫున తాండూరు నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల భాజపా ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపులో క్రియాశీలకంగా వ్యవహరించి యాలాల మండలంలో అత్యధిక మెజార్టీ తీసుకురావడంలో సఫలీకృతులయ్యారు. జిల్లా వ్యాప్తంగా యాలాల మండలంలోని భాజపాకు అధిక మెజార్టీ రావడం బాలేశ్వర గుప్తా చతురతకు, అకుంఠిత దీక్షకు, నాయకత్వానికి ప్రత్యక్ష నిదర్శనం. జిల్లా ఎలక్షన్ కన్వీనర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రజా జ్యోతి కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో వారు మాట్లాడుతూ... తనకు అందించిన పదవికి పూర్తిస్థాయిలో న్యాయం చేయడమే కాకుండా జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ పటిష్టతకు పాటుపడతానన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపా గెలిపే లక్ష్యంగా పార్టీ శ్రేణులతో కలసి ముందుకు వెళ్తానన్నారు. గ్రామ గ్రామాన భాజపా శ్రేణులను సంఘటితం చేయడమే కాకుండా జిల్లా వ్యాప్తంగా బలమైన శక్తిగా ఏర్పరిచే దిశగా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తామ న్నారు. తనకు ఈ పదవి రావడంలో క్రియాశీలకంగా వ్యవహరించిన రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు గారికి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారికి, కడప జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యకర్తలకు పార్టీ శ్రేణులకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. భవిష్యత్తులో అధిష్టానం ఏ బాధ్యతను అప్పగించిన ఆ బాధ్యతకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానన్నారు.

# అన్యాక్రాంతం అవుతున్న పార్కు స్థలాలను పరిరక్షించాలి

- కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు కలిసి పార్కు స్థలాలను మాయం
- బిజెపి నేతల రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న అందెల శ్రీరాములు యాదవ్



**మహేశ్వరం, జులై 15, (ప్రజాజ్యోతి) :** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి రామిడి వీరకర్ణ రెడ్డి ఆధ్వర్యంలో అన్యాక్రాంతం అవుతున్న పార్కు స్థలాలను పరిరక్షించాలని కోరుతూ బడంగ్ పేట్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు.వారికి మద్దతుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ రంగారెడ్డి రూరల్ జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహా రెడ్డి, దీక్షా శిబిరానికి చేరుకొని సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు మరియు అధికార పార్టీ నాయకులు కలిసి కార్పొరేషన్ను అవినీతిలో ముంచారని మండిపడ్డారు. కార్పొరేషన్ లో కొన్ని వేల గజాల పార్కు స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయని దీనిపై భారతీయ జనతా పార్టీ నాయకులు అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకుండా కబ్జాదారులకు సహకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ ఇరు పార్టీలు ఒకరికి ఒకరు సహకరించుకుంటూ కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కబ్జాలకు గురైన పార్క్ స్థలాలను వెంటనే కార్పొరేషన్ ఆధీనంలోకి తీసుకొని కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని లేనియెడల ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు కొలన్ శంకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తర్రే మల్లేష్ యాదవ్, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు నడి కుడ యాదగిరి, ఏనుగు ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దడిగ శంకర్, మాజీ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ గడ్డం లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రామిరెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్ పేతుల పుల్లారెడ్డి బిజెపి సీనియర్ నాయకులు నవారు శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రేసు నరసింహారెడ్డి, పాలు బాయ్ లక్ష్మణ్, నిమ్మల రవికాంత్ గౌడ్, శశివర్ధన్ రెడ్డి, సైదులు, రాంబాబు గౌడ్, రాష్ట్ర ఓబిసి మూర్చ నాయకులు లాలా సందీప్, రవి గౌడ్, కుంటి భాస్కర్, మంత్రి మహేష్, సాయి సంతోష్, కొండల్ యాదవ్, బిజెపి బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

**- మండల్ స్పెషల్ ఆఫీసర్ సదానందం**





**మోమిన్ పేట్ జులై 16(ప్రజాజ్యోతి) :** హాస్టల్లో చదువుకునే విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని మండల స్పెషల్ ఆఫీసర్ సదానం దం అన్నారు బుధవారం మోమిన్ పెట్ మండల పరిధిలోని ఎస్టి బాయ్స్ హాస్టల్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని అన్నారు రాత్రిపూట విద్యుత్ కరెంటు పోకుండా చూసుకోవాలని హాస్టల్ వసతి గృహంలో రూమ్లలో దోమలు ఈగలు లేకుండా ఉండాలని బాత్రూమ్స్ టాయిలెట్స్ రూమ్స్ క్లీన్ గా ఉండాలని అన్నారు హాస్టల్లో ప్రాంగణం ప్రా ంగ్ శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు మురికి నీరు బయటికి రాకుండా చూసుకోవాలని అన్నారు మోరీలపై ఈగలు దోమల వాడితే విద్యార్థులకు జబ్బులు వస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి ఎమ్మార్వో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిట్ అధికారుల ముందు హాజరైన బాల్ రెడ్డి

**- వాంగ్మూలం తీసుకున్న సిట్ అధికారులు**




**తాండూర్ జులై16 ప్రజాజ్యోతి :** గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అడుగడుగునా పోలీసులు, ఎక్సైజ్ అధికారులు అడ్డగించా రని తాను వెళ్లే మార్గాన్ని అడ్డగించ డంతో తనకు అనుమానం వచ్చిందని సిట్ అధికారుల ముందు వాంగ్మూలం ఇచ్చినట్లు తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కుడు పట్లోళ్ళ బాల్ రెడ్డి మీడియాకు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం రోజు హైదరాబాద్ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో జరిగిన సిట్ అధికారుల విచారణకు తాను హాజరయ్యానని చెప్పారు. తాండూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నందు క్రియాశీలకంగా పనిచేయడం మూలంగా అసెంబ్లీ ఎన్నికల సమయంలో గత ప్రభుత్వం కుట్ర పూరితంగా తన ఫోన్ నంబర్ను ట్యాప్ చేసి ప్రతినిత్యం తనను పసిగట్టేందుకు వెంటాడారని అధికారుల ముందు చెప్పినట్లు వివరించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు వెంబడించి, పలు కార్యక్రమా లనుకూడ అడ్డుకున్నారనే విషయాన్ని అధికారుల ముందు చెప్పినట్లు గుర్తు చేశారు. సిట్ అధికారులు తన వాంగ్మూలాన్ని రికార్డు చేశారని మీడియాకు తెలియజేశారు. తదుపరి విచారణ ఎప్పుడు అనేది తనకు తెలియదని వివరించారు.

## మానవత్వం చాటుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అశోక్, పంచాయతీ కార్యదర్శి, ప్రశాంత్



**ధారూర్ జులై 16 (ప్రజాజ్యోతి) :** ఓ మహిళా మూర్ఛ వ్యాదితో పాటశాల ముందు రోడపై పడిపోగా గమనించిన పాటశాల ప్రదనోపాద్యయులు అశోక్ పంచాయతి కార్యదర్శి ప్రశాంత్ గమనించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించరూ. కుట్టుంబ సబ్యులకు సమచారం అందించి మానవత్వం చాటుకున్నారు.

మండల పరిదిలోని నాగసముందర్ గ్రామంలో బుదవారం ఓ మహిళా ఆర్అండ్ బి రోడ్ పై పడిపోగా ఆమె వద్దకు వెళ్లి హాస్పిటల్ తరలించడంతో గ్రామా ప్రజలు ప్రధానోపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శిని గ్రామ ప్రజలు అభినందించారు.

## ప్రజలకు మంచి మౌలిక సదుపాయాలు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**- శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్**



**శేరిలింగంపల్లి, జూలై 16 (ప్రజాజ్యోతి) :** గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, మంత్రులు పక్క ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. బుధవారం హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ థీమ్ పార్కును డిప్యూటీ కమిషనర్ శశిరేఖ,స్థానిక నాయకులతో కలసి పార్క్ అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించి,పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్.శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తామని,అధికారుల సమన్వయంతో, పార్కులు, రోడ్లు, డ్రైనేజీలు, నీటి సరఫరా వంటి అభివృద్ధి పనులను వేగవంతం చేయడమే తమ కర్తవ్యమని,ప్రతి ఒక్క పౌరుడు మెరుగైన జీవన ప్రమాణాలను పొందేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు మంచి మౌలిక సదుపాయాలు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు మిరియాల రాఘవరావు, కట్ల శేఖర్ రెడ్డీ, మిరియాల ప్రీతం, శ్రీనివాస్, రాజేశ్వర గౌడ్, ప్రభాకర్, శంకర్, కిషోర్, మోసిన్, రవి, ప్రసాద్, హెల్త్ ఆఫీసర్ రవి, కిరణ్, శ్రీనువాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బోనం ఎత్తిన మాజీ చైర్ పర్సన్ దావ వసంత

జగిత్యాల టౌన్, జులై 16,(ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణం లోని మేరు సంఘం రజక సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజున జరిగిన పోచమ్మ బోనాల పండుగలో మహిళాలతో కలిసి



బోనం ఎత్తి లోక మత పోచమ్మ తల్లినీ దర్శించుకున్న జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ .పోచమ్మ తల్లి దయ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం రజక సంఘాల సభ్యులు మహిళలు భక్తులు తదితరులు ఉన్నారు.

## CDMA నిర్దేశించిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా నేడు జగిత్యాల పురపాలక సంఘం కార్యాలయములో స్వయం సహాయక మహిళా సంఘాలు మరియు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ప్రోడక్ట్ మేళా నిర్వహనా

జగిత్యాల టౌన్ జులై 16 (ప్రజా జ్యోతి)
పట్టణం లోని వివిధ వార్డు నుండి మహిళా సంఘం సభ్యులు వారిచే తయారు చేయబడిన ఉత్పత్తులను మరియు వారు నిర్వహిస్తున్న వ్యాపారమునకు సంబంధించిన వస్తువులను అమ్ముకొనుటకు ఇట్టి మేళా లో ప్రదర్శించారు. పట్టణ పుర జనులు, చుట్టూ ప్రక్క గ్రామాల ప్రజలు



సందర్శించి వారికి కావలసిన వస్తువులు, తిను బండారములు కొనుగోలు చేశారు. ఇట్టి మేళాకు విశేష స్పందన రావడం తో మహిళా సంఘం సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ స్పందన మాట్లాడుతూ మహిళా సంఘం సభ్యులు వారి ఉత్పత్తులను నాణ్యమైన రీతిలో తయారు చేసి వ్యాపార లబ్ది పొందాలని తద్వారా ఆర్థికంగా ఎదిగి మరొకరికి మార్గదర్శకం కావాలని, మహిళా సంఘాల ఉత్పత్తులకు బ్యాంకు ద్వారా సహాయం చేయుటకు మెప్మా సిబ్బంది సహకరిస్తారని తెలిపారు. ఇట్టి మేళా నిర్వహణకు కృషి చేసిన మెప్మా %వీజ% రజిత ను, %జూ% రాధను, రిసోర్స్ పర్సనలను అభిందించారు. ఇట్టి కార్యక్రమం లో మెప్మా %సూ. ా%. శ్రీనివాస్ గౌడ్ సందర్శించి మార్కెటింగ్ మెలుకువలపై అవగాహన కల్పించారు. ఇట్టి మేళా లో మహిళా సంఘం సభ్యులు, రిసోర్స్ పర్సన్లు, మెప్మా సిబ్బంది, వార్డు అదికారులు పాల్గొన్నారు.

## రాగంపేటలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ

చొప్పదండి, జూలై 16(ప్రజా జ్యోతి):
"పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా – సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ" కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాగంపేటలో బుధవారం గ్రామ ఇంచార్జి మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి, గ్రామశాఖ అధ్యక్షుడు ఈర్ల స్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి గ్రామంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేయడంతో పాటు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం దిశగా పరిపాలన సాగిస్తున్నామన్నారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సహకారంతో నియోజకవర్గంలో సంక్షేమం అభివృద్ధిని జోడు గుర్రాలుగా పరుగులు పెట్టిస్తున్నామని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ



బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ ఛైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, ముద్దసాని రంగన్న, ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, మునిగాల సుధాకర్ గౌడ్, మావురపు రాములు, చీకటి కుమారస్వామి, కడారి శంకర్, జక్కుల అనిల్ కుమార్, పెరుమాండ్ల రవి, దూస కైలాసపతి, కళ్యాణపు శ్రీనివాస్, జహంగీర్, కుందేళ్ళ బాలకిషన్, కళ్లెం రవీందర్ రెడ్డి, బుస భీమయ్య, ఎండి.పాషా, ఎరుకల పరశురాములగౌడ్, శ్రీనివాస్ గౌడ్, కనుకట్ల సురేష్, ఈర్ల కుమార్, మామిడి శ్రావణ్, సింగసాని ఓదయ్య, ఐతరవేణి లచ్చయ్య, కోమల్ల అశోక్, దీకొండ రాజు, దీకొండ స్వామి, ఎలిగేటి శ్రీనివాస్ గ్రామంలోని కుల సంఘాల అధ్యక్షులు బొమ్మరవేణి భూమయ్య, ఆవుల రాజయ్య, ఉడుత రాజేశం, దీకొండ రత్నసాయి, జక్కుల జనార్ధన్, పల్లపు కుమార్, ఇరుకుల్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్ పి హెచ్ ఎస్ విద్యార్థినికి సైకిల్ పంపిణీ

చొప్పదండి, జూలై 16 (ప్రజా జ్యోతి):
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చొప్పదండి (బాలురు) లో బుధవారం డబ్ల్యూ డి డబ్ల్యూ ఎస్ సంస్థ సహకారంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అనువర్ష (ఎనిమిదో తరగతి)అనే విద్యార్థిని కి సైకిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి మాట్లాడుతూ డబ్ల్యూ డి డబ్ల్యూ ఎస్ సంస్థ సెక్రెటరీ జమున సహకారంతో దూర ప్రాంతం నుండి మన పాఠశాలకు వచ్చే విద్యార్థినిలకు ఇప్పటికే స్పోర్ట్స్ డ్రెస్లు,40 సైకిళ్లు పంపిణీ చేశారని తెలిపారు. తద్వారా తమ సమయమును ఆదా చేసుకొని, ఆర్థిక భారం తగ్గించుకొని ఉన్నత విద్యను అభ్యసించాలనిఆకాంక్షించారుడబ్ల్యూడిడబ్ల్యూఎస్ సంస్థ ఈ విద్యా సంవత్సరం పాఠశాలలో చేరిన 20 మందివిద్యార్థినిలకు కూడా సైకిళ్ల పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.అనేక సౌకర్యాలు కల్పిస్తున్న తమ పాఠశాలలో చొప్పదండి పరిసర ప్రాంత విద్యార్థినులందరూ అడ్మిషన్ లు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె.కృష్ణ, కే. సమత పాల్గొన్నారు.




# రిజర్వేషన్లు 50 శాతం కు మించకూడదు

- ఉమ్మడి రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ 34శాతం అమలు చేశారు
- 42శాతం స్థానిక సంస్థల్లోనే కాదు విద్య,ఉద్యోగాల్లో కూడా 42శాతం అమలు చేస్తాం.
- 9 వ షెడ్యూల్ లో చేర్చాల్సిన బాధ్యత బీజేపీ పై ఉంది.
- మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల టౌన్,జూలై 16, (ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.రాజ్యాంగంలో దళితులు, గిరిజనలకు జనాభా ప్రాతిపదిక నా నిర్దేశినట్లుగా బలహీన వర్గాల ప్రజలకు రిజర్వేషన్లు కల్పించాలని రాజ్యాంగం లో స్పష్టంగా పేర్కొన్నారు.ఇంపీరియల్ డాటా ద్వార రిజర్వేషన్ పొందే వారినీ గుర్తించాలని,సామాజిక వెనకబాటు తనం గురి అవుతున్న వర్గాలను వారీ జనాభాకు అనుగుణగం డెడికేటెడ్ కమిషన్ ద్వారా నిర్ధారించాలని కోర్టు నిర్దేశించింది.రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు అని అనేది కూడా ఒక అంశం.ఉమ్మడి రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ 34 శాతం అమలు చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లతో కలిపి రిజర్వేషన్లు 50 శాతం మించుతున్నాయని అప్పటి బీ ఆర్ ఎస్ ప్రభుత్వం రివేషన్లు 23 శాతానికి కుదించింది.డెడికేటెడ్ కమిషన్ వేయకుండా రిజర్వేషన్ కుదించడం పై బీ ఆర్ ఎస్ పార్టీ బాధ్యత వహించాలి.బీ ఆర్ ఎస్ ప్రభుత్వం వచ్చే స్థానిక ఎన్నికల్లో డెడికేషన్ కమిషన్ ద్వారా సామాజిక వెనకబాటు గురి అవుతున్న వారిని గుర్తించి, రిజర్వేషన్లు అమలు చేస్తామని నివేదిక ఇచ్చారు.రిజర్వేషన్ అమలు చేసేందుకు ఏవిధమైన చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యం చేసింది.సకాలంలో అమలు చేస్తే ఈ సమస్య వచ్చేది కాదు.సామాజిక వేనకబాటుకు గురి అవుతున్న వర్గాలకు రిజర్వేషన్లు కల్పించడం కాంగ్రెస్ పార్టీ విధానం.సాంకేతిక సమస్యలు ఎదురుకాకుండా డెడికేటెడ్ కమిషన్ సామాజిక వెనకబాటు గురి అవుతున్న వారు 56 శాతం గా పేర్కొనగా 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు శాసన సభ, శాసన మండలి లో ఆమోదం తెలిపి,గవర్నర్ పరిశీలించి నివేదిక రాష్ట్రపతికి పంపారు.మూడు నెలలు అవుతున్న రాష్ట్రపతి ఎటువంటి నిర్ణయం ప్రకటించలేదు.ఏ బిల్లు అయిన రాష్ట్రపతి మూడు మాసాల్లో నిర్ణయం తీసుకోకుంటే అమలు చేసినట్లే అని సుప్రీమ్ కోర్టు తీర్పు ఇచ్చింది.రిజర్వేషన్లు షెడ్యూల్ లో 9లో చేర్చబడితే చట్టబద్దత వస్తుంది.రాష్ట్ర శాసన సభ, శాసన మండలి లో బీజేపీ మద్దతు తెలిపి,9 వ షెడ్యూల్ లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపడం లేదు.న్యాయ పరమైన సమస్యలు తలెత్తకుండా షెడ్యూల్ 9లో చేర్చాలి ఉండగా, కేంద్ర ప్రభుత్వం తన బాధ్యత విస్మరించింది.రాష్ట్రంలో రిజర్వేషన్ అమలు బిల్లు కు బీజేపీ మద్దతు తెలిపి జాతీయ ఓబీసీ నాయకులు 42 శాతం రిజర్వేషన్ బిల్లు రాష్ట్రపతి వద్ద ఉండగా ఆర్డినెన్సు ఎలా తీసుకు వస్తారంటూ ప్రశ్నిస్తుండడం విడ్డూరంగా ఉంది.బీఆర్ ఎస్ డెడికేషన్ కమిషన్ వేయకుండా నిర్లక్ష్యం చేయడం తో కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత తో సామాజిక వెనకబాటు కు గురి అయిన వారి హక్కులు కల్పించేందుకు చొరవ తీసుకుంది.సెప్టెంబర్ చివరి నాటికి ఎన్నికలు నిర్వహించాలని హై కోర్టు నిర్దేశించింది.స్థానిక సంస్థల ఎన్నికల జాప్యం తో కేంద్రం నుండి రావాల్సిన నిధులు పొందలేకపోతున్నాం.సామాజిక న్యాయం కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి, సామాజిక వెనకబాటుకు గురి అవుతున్న వారికి హక్కులు కల్పించాలి అని సంకల్పంతో అన్ని రాజకీయ పార్టీలతో చర్చించి, రాష్ట్ర ప్రభుత్వం బిల్లు రాష్ట్రపతికి నివేదించింది.42 శాతం స్థానిక



సంస్థల్లోనే కాదు విద్యా, ఉద్యోగాల్లో కూడా 42 శాతం అమలు చేస్తాం.బలహీన వర్గాల ప్రజలు 42 శాతానికి అదనంగా మరో 16 శాతం పొందే అవకాశం ఉంది.33 శాతం ఓపెన్ కేటగిరీ లో కూడా బీసీ లు కూడా పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి.బీసీ లకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు కోసం కాంగ్రెస్ పార్టీ సంకల్పంతో పని చేస్తుండగా ఎక్కడ కాంగ్రెస్ కు పేరు వస్తుందో అని విమర్శించడం దురదృష్టకరం. ఈ డబ్ల్యు ఎస్ కోసం రాజ్యాంగం సవరణ చేసినట్టు, బీజేపీ బలహీన వర్గాలకు రిజర్వేషన్స్ అమలుకు నిర్లక్ష్యం ఎందుకు.రాజ్యాంగ నిబంధనలను అనుగుణంగా డా.అంబేద్కర్ దూరదృష్టి తో చేపట్టిన రిజర్వేషన్ల అమలుతో సామాజిక న్యాయం సాధ్యం.రిజర్వేషన్ బాలు బీజేపీ కోర్టు లో ఉంది.9 వ షెడ్యూల్ లో చేర్చాల్సిన బాధ్యత బీజేపీ పై ఉంది.బీజేపీ 9 వ షెడ్యూల్ చేర్చకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గముగా ఆర్డినెన్సు కు తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్ళాల్సి వస్తుంది.ఆర్డినేన్ తీసుకురావడానికి బీజేపీయే కారణం.బీజేపీ, బీ ఆర్ ఎస్ పార్టీలు రాజకీయం చేసే ప్రయత్నం చేయకుండా,సామాజికంగా వెనకబాటుతనానికి గురి అవుతున్న వారికి సామాజిక న్యాయం కల్పించేలా అందరూ సహకరించాలి అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి కోరారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి

మల్లాపూర్ జూలై16,ప్రజాజ్యోతి:
ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య లబ్ధిదారులు చేపట్టిన ఇండ్లనిర్మాణాలను కలెక్టర్ బుధవారం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలన జరిపారు.గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అధికారులకు సూచించారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ పలుకరించి, ఇంటి నిర్మాణానికి





ప్రసాద్ అధికారులకు సూచించారు. ఇల్లు మంజూరైన వారందరు వెంటనే నిర్మాణా పనులు లను ప్రారంభించేలా అధికారులు చూడాలి ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువులోపు, నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులను పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు.ఈ మేరకు మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు సత్వరమే ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. వివిధ కారణాల వల్ల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్దిదారులను కలిసి, వారికి ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని, నిబంధనలకు అనుగుణంగా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. నిర్మాణాలను పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని, వివిధ దశలను అనుసరిస్తూ వెంటదివెంట డబ్బులను ఖాతాలో జమ చేయిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్, హౌసింగ్ పిడి ప్రసాద్,మల్లాపూర్ ఎంపీడీవో శశి కుమార్ రెడ్డి,తహసిల్దార్ రమేష్,ఎంపీఓ జగదీష్,ఆర్ఐ రాజేష్, కార్యదర్శి అశోక్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బిసి ఆర్డినేన్స్ కేవలం స్థానిక ఎన్నికల స్టంట్ మాత్రమే

జగిత్యాల టౌన్,జూలై 16, (ప్రజాజ్యోతి)
జగిత్యాల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం రోజున మీడియా సమావేశంలో మాట్లాడుతూ 20 నెలల తర్వాత ఆర్డినేన్స్ తీసుకొచ్చి, బిసిలా కోసం గొప్పగా చేశామానడం సిగ్గుచేటు.బిసిలను మోసం చేసే కుట్ర ఈ ఆర్డినేన్స్.మోసానికి ఎన్ని పదాలు ఉ ంటే అన్ని రేవంత్ కు వర్తిస్తాయి.బిసిలా పక్షాన నిలబడి, బిసిలకు న్యాయం చేసింది బిఆరెస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్.అసెంబ్లీ లో బిల్లు పెట్టక ఆర్డినేన్స్ తేవడం ఎందుకు? మొదట్లోనే ఆర్డినేన్స్ తెస్తే అయిపోయేది కాదా? పదేళ్ల పాలన బీఆర్ఎస్ పార్టీ బీసీల పాలన – ప్రభుత్వం.ఎం బిసిలకు రూ 1000 కోట్ల నిధులు కేటాయించారు కేసీఆర్.బిసిలలో ఉన్న అనేక కులాల కుల వృత్తులకు మనుగడ, ఊతం ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్.స్ట్రీట్ వేండర్ లను సైతం ఆదుకున్న ఘనత కేసీఆర్,బీఅరెస్ ప్రభుత్వముదే.20 నెలల కాంగ్రెస్ పాలనలో బిసి సామజిక వర్గాలకు చేసిన లబ్ది ఏంటో బిసి సమాజం కు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి పై ఉంది. మత్స్యకారులకు ఉచిత చేపలు, చెరువుల్లో పూడిక తీత పనులతో పాటు చేపల మార్కెటింగ్, వాహనాలు ఇతర సౌకర్యాలు ప్రభుత్వం తరుపున అందించడం జరిగింది.గంగపుత్రులు, ముదిరాజ్ ల పక్షాన రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తున్నాం.రజక, నాయిబ్రాహ్మణ సోదరులకు 250 యూనిట్ల వరకు ఉ చిత కరెంట్ సరఫరా, దోబి ఘాట్ ల నిర్మాణం చేపట్టడం జరిగింది.చేనేత కళ లకీ ప్రోత్సాహం అందించడంతో పాటు ఊరిసిల్ల గా పేరున్న సిరిసిల్ల ను సిరుల ఖిల్లగా మార్చిన ఘనత గత బీఆర్ఎస్ సర్కార్ దే. చేనేత వస్త్రాలపై కేంద్రం 5% జీఎస్టీ విధించింది.గొల్ల కురమలకు గొర్రెల పంపిణి అందించిన ఔనత్యం కేసీఆర్ కే దక్కుతుంది.కుల వృత్తుల మీద ఆధారపడ్డ వాళ్లకు చేయూత అందించిన ప్రభుత్వం బీ ఆర్ ఎస్ ప్రభుత్వం.కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. రుణమాఫీ కాలేదు, భరోసా విడుదల కాలేదు.నిరుపేద పిల్లల కోసం జగిత్యాల లో 4 వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టిన ఘనత కవితక్క, కేసీఆర్.గౌడ కులస్తులకు ప్రోత్సాహం అందించడంతో పాటు, రూ. 5 లక్షల ప్రమాద భీమా అందించారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలతో బడుగు, బలహీన వర్గాలకు అందించి, ఆదుకున్న ప్రభుత్వం బీ ఆర్ ఎస్ ప్రభుత్వం.బిసి ల కోసం మీరేం చేశారు? కామారెడ్డి డిక్లరేషన్ ఏమైంది? బీసీ ల కోసం కవితక్క అన్ని కుల సంఘాల తో కలిసి అనేక రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి బీసీ ల కోసం పోరాటం చేసారు అని అన్నారు.ఓట్ల కోసం, సీట్ల కోసం ఇష్టరీతిన హామీలు ఇచ్చారు.ఆర్డినేన్స్ లు న్యాయపరంగా చెల్లుబాటు అయ్యే పరిస్థితి లేదు.జయలలిత హయాంలో తెచ్చిన ఆర్డీ నేన్స్ కూడా కోర్టులు కొట్టేషయి అని గమనించాలి.బిసి విద్యార్థుల చదువుకోసం కార్పొరేట్ తరహాలో గురుకులాలు ప్రారంభించ్చింది గత ప్రభుత్వమే.కులవృత్తులకీ ప్రోత్సాహం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం.తల్లితండ్రుల కల కాసారం చేసేందుకు గత ప్రభుత్వం కృషి చేస్తే, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం తల్లితండ్రుల కళ్ళల్లో కన్నీటి ని నింపుతుంది.ప్రభుత్వం నిర్లక్ష్యం తో 75 మంది విద్యార్థుల ప్రాణాలు కోల్పోవడం దురదృష్టం.రాజకీయంగా యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత ఇచ్చిందని, దానికి ఉదాహరణ తన పొలిటికల్ కెరియర్ అని అన్నారు.నూకపల్లి లో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించిన మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం, ప్రభుత్వం తో కలిసి పనిచేస్తున్నమన్న నేతలు విఫలం అయ్యారు.ఉద్యోగాల్లో నోటిఫికేషన్ లు ఇచ్చి పరీక్ష పూర్తి చేస్తే కేవలం ఆపాయింట్ మెంట్ లెటర్ లు ఇచ్చి ఆ ఘనత తమ ఖాతాలో వేసుకోవడం విచారం అన్నారు.సామజికంగా, ఆర్థికంగా ఎదిగేలా గత ప్రభుత్వం కృషి చేస్తుంది.ఓట్ల కోసం సీట్ల కోసం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారు.బిసి ఆర్డినేన్స్ కేవలం స్థానిక సంస్థల స్టెంట్ మాత్రమే.రేవంత్ రెడ్డి మాట ఎట్లాయితే ప్రజల్లో చెల్లుబాటు కాకుండా పోయిందో, అయన తెచ్చిన ఆర్డినేన్స్ సైతం కోర్టుల్లో చెల్లుబాటు కాదని ఏద్దేవా. అన్ని కులాలకు ప్రకటించిన కార్పొరేషన్ లు సంబరాలుకే పరిమితం అయ్యాయి.నిజంగా చిత్తశుద్ధి ఉంటే అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి, కేంద్రంపై ఒత్తిడి పెంచి 9వ షెడ్యూల్ లో రిజర్వేషన్ లు చేర్చాలి.లేదా అఖిల పక్షం



తో జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించి కేంద్రం పై ఒత్తిడి తేవాలి.లేనిపక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం కు ప్రజా క్షేత్రం లో గుణపాఠం తప్పదు.ఈ సమావేశం లో అర్బన్ మండల అధ్యక్షులు తుమ్మ గంగాధర్, పట్టణ ఉపాధ్యక్షుడు వొళ్ళం మల్లేశం, మాజీ ప్రజాప్రతినిధులు బుర్ర ప్రవీణ్ గౌడ్, నాడెపు శంకర్, ఎల్ల రాజన్న, మాజీ ఏఎంసీ డైరెక్టర్ దయాల మల్లారెడ్డి, సీనియర్ నాయకులు చింతల గంగాధర్, పట్నం అనురాధ, గంగిపెల్లి వేణు, నీలి ప్రతాప్, హరీష్, పెండెం గంగాధర్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు వేగవంతం చేయాలి

- ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి
- ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలి
- అన్ని మందులు అందుబాటులో ఉంచాలి
- జమ్మికుంట సామాజిక ఆసుపత్రి సందర్శన
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

జమ్మికుంట, జూలై16, ( ప్రజాజ్యోతి ):
జమ్మికుంట సామాజిక ఆసుపత్రి పరిధిలో మహిళలందరికీ ఆరోగ్య మహిళా ఉచిత వైద్య పరీక్షలు వేగవంతం చేయాలని, ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జమ్మికుంట ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ బుధవారం సందర్శించారు. వార్డులు, ఓపి విభాగం, ల్యాబ్, మెడికల్ స్టోర్స్, లేబర్ రూమ్ సందర్శించారు. వార్డులు పరిశీలించి రోగులతో మాట్లాడారు. ఆస్పత్రి సిబ్బంది వారికి అందిస్తున్న సేవలను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రిలోని కాన్ఫరెన్స్ హాల్లో వైద్యాధికారులు, మెడికల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని, సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు ముందస్తు జాగ్రత్తలు సూచించాలని, వైద్య సహాయం అవసరం అనుకుంటే గర్భిణీలను ప్రసవ గడువు కంటే ముందే ఆస్పత్రిలో చేర్చుకోవాలని అన్నారు. ప్రతి నెలా ఓపి, ఐపి, ఆయుష్మాన్ భారత్, ఆరోగ్య మహిళ, డెలివరీల నెలవారి నివేదికలను సిద్ధం చేసి పంపాలని అన్నారు. రోగుల పట్ల మానవీయకోణంలో వ్యవహరించి వారికి సేవలు అందించాలని సూచించారు.





ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని, ముఖ్యంగా బీపీ, షుగర్ సంబంధిత మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నప్పటికీ ప్రైవేటులో కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఉచితంగా మందులు తీసుకునేలా చూడాలని సూచించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో 13 సంవత్సరాలు నిండిన మహిళలు, బాలికలందరికీ అన్ని రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి బీపీ షుగర్ థైరాయిడ్ వంటి మందులను అందించాలని అన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు వివిధ రకాల ఆరోగ్య సేవలు సులభంగా అర్థమయ్యే విధంగా బోర్డులు డిస్ప్లే చేయాలన్నారు. టీబి వ్యాధి నివారణకు వీలైనన్ని ఎక్కువ పరీక్షలు చేయాలన్నారు. ఊయలను అందరికీ కనిపించేలా ఆవరణలో ఏర్పాటు చేయాలని సూచించారు. మహిళలకు క్యాల్షియం, ఐరన్, మల్టీ విటమిన్, విటమిన్ సి మాత్రలు పంపిణీ చేయాలన్నారు. హాస్పిటల్లో కావలసిన అత్యవసర సదుపాయాలను వెంటనే సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రైవేట్ అంబులెన్సులు ఆస్పత్రికి దూరంగా నిలపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్ బాబు, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, హాస్పిటల్ సూపరింటెండెంట్ శ్రీకాంత్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ ది వంద సంవత్సరాల పోరాటాల చరిత్ర...

## సీపీఐ జాతీయ సమితి సభ్యులు: భాగం హేమంతరావు.

పెనుబల్లి , జూలై 16 (ప్రజాజ్యోతి):

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ది వంద సంవత్సరాల పోరాట చరిత్ర అని, బడుగు బలహీన వర్గాల ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ ఆశాదీపమని భాగం హేమంతరావు అన్నారు. బుధవారం పెనుబల్లి మండల పరిధి లోని గట్టుగూడెం గ్రామం లో జరిగిన సీపీఐ మండల 9వ మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాలు జరుపుకుంటుందని పేదవాడి భూమికోసం భుక్తి కోసం అలుపెరగని పోరాటాలు చేసిందని పాలకపక్షాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిలదీస్తూ ప్రజా ఉద్యమాలు నిర్మించిందని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో భూ పోరాటంలో విజయం సాధించామని అనేక సంవత్సరాలుగా పోడు భూములపై చేసిన పోరాటాల ఫలితంగా హక్కులు సాధించామని ఇది సిపిఐ విజయమని పేర్కొన్నారు. అదేవిధంగా దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని గిరిజన చట్టాలను అటవీ చట్టాలను కార్మికుల చట్టాలను మార్చివేస్తూ పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం పనిచేస్తుందని దుయ్యబట్టారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను దారుణంగా కాల్చి చంపుతున్నారని ఇది చట్ట వ్యతిరేకమైనదని విమర్శించారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న మైనింగ్ ను అనుయాయులకు కట్టబెట్టడానికే అడవిలో విధ్వంసకాండ సృష్టిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రజలు ప్రజాస్వామికవాదులు బిజెపి వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ వామపక్ష భావజాలం తక్కువగా ఉన్న ఈ ప్రాంతంలో భారత కమ్యూనిస్టు పార్టీగా అనేక సమస్యలపై పోరాడి ప్రజా సమస్యలను పరిష్కరించి ఉద్యమ పార్టీగా కొనసాగుతున్నామని ఇది ఇక్కడి కార్యకర్తల కృషి అని అభినందించారు. అదేవిధంగా భవిష్యత్ ఉద్యమ బలోపేతానికి పార్టీ కార్యకర్తలంతా ఏకతాటిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 19, 20 వ తేదీల్లో మధిరలో ఖమ్మం జిల్లా మహాసభలు




జరుగుతున్నాయని ఈ మహాసభ లో భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించబడుతుందని ఈ మహాసభ జయప్రదానికి కార్యకర్తలు తండోపతండాలుగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభకు పిఎసిఎస్ డైరెక్టర్ పద్దం జోగయ్య అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగు నరసింహారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, జిల్లా నాయకులు సీతామాలక్ష్మి, మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్, నాయకులు పొదిల భాస్కర్, తడికమళ్ళ యోబు, చిల్లి ముంత ముత్తారావు, సరియం నాగేశ్వరావు, పైద కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన మాకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి.

## సింగరేణి మండల దివ్యాంగులు.

కారేపల్లి,జులై 16, ప్రజా జ్యోతి:

అర్హులైన వికలాంగులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని సింగరేణి మండల వికలాంగుల సంఘం



మండల ప్రెసిడెంట్ గంగుల జగన్నాథం తెలిపారు. ఈ మేరకు వినతి పత్రాన్ని ఎంపీడీవో ఎం. రవీంద్ర ప్రసాద్ కు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వికలాంగులకు ఇందిరమ్మ ఇండ్లలో అర్హులైన వారికి అవకాశం కల్పించి తమను ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. నిలువ నీడ లేక పూరి గుడిసెల్లో జీవనం సాగిస్తూ ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నామని అన్నారు. తమపై దయ తలచి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోవికలాంగుల సంఘం మండల వైస్ ప్రెసిడెంట్ గుగులోతు రమేష్,కోశాధికారి తోగర రామారావు,కార్యదర్శి పందుల అశోక్,సంఘం సభ్యులు ధారావత్ చంద్రకళ,ఇస్లావత్ నాజీ తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండ PHC లో వైద్యాధికారులు ఆకస్మికంగా తనఖీ

ముదిగొండ: (ప్రజాజ్యోతి) జూన్:16

ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్సిడి నాన్ కమ్యూనికేబుల్ డిసాజ్ ప్రోగ్రాం జిల్లా ఆఫీసర్ డాక్టర్ రామారావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఫార్మసీ



ల్యాబ్ వ్యాక్సిన్ రూములు సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు ఎన్సీడీ సంబంధించి హైపర్ టెన్షన్ షుగర్ వంటి వ్యాధుల నివారణకు సరైన మందులు వాడకం చేసినట్లయితే ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకునే వీలుంటుందని జీవన విధానాన్ని కొంత మార్చుకొని ప్రతిరోజు వ్యాయాయం చేస్తూ ఉప్పు తగ్గించి సరైన ఆహారం తీసుకున్నట్లయితే ఇలాంటి కాంప్లికేషన్ గురికాకుండా జీవించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ అరుణదేవి ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయిన రామారావు ఫార్మసిస్ట్ సత్యవతి స్టాఫ్ నర్స్ నాగరాజుకుమారి పాల్గొన్నారు.

# నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా మంచా, ప్రసాద్ నియామకం

టేకులపల్లి,జూలై 16, ప్రజాజ్యోతి:

భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐఎఫ్టియు) టేకులపల్లి ఏరియా నూతన కమిటీని అధ్యక్ష,కార్యదర్శులుగా బోడ మంచ ,డి. ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి బుధవారం టేకులపల్లి లో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐఎఫ్టియు సంఘటిత, అసంఘటిత రంగంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుందని వారు తెలిపారు. ఐఎఫ్టియు హమాలి, భవన నిర్మాణం, సింగరేణి,గ్రామపంచాయతీ,కేజీబీవీ ఆశ ఆటో అండ్ మోటార్ ఇంకా తదితర విభాగాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని వారు తెలిపారు. ఆ వెలుగులో ఎన్నో విజయాలు సాధించిందని అన్నారు. కార్మికులు విప్లవ కార్మిక సంఘమైన ఐఎఫ్టియు లో నిర్మాణమై తమ సమస్యల పరిష్కారం కోసం రాజీ లేని పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు .కేంద్ర రాష్ట్ర




ప్రభుత్వాలు తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని హమాలి, భవన మోటార్ కార్మికులకు సమీక్ష బోర్డు ఏర్పాటు చేసి పటిష్టంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్మికులకు తొమ్మిది వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని వారు అన్నారు .ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులుగా ఐఎఫ్టియు ఏరియా ఉపాధ్యక్షులుగా మూడ్ బిచ్చు ,మేకల వినోద్ ,సహాయ కార్యదర్శిలుగా దేగట్టి లాలయ్య ,కానుగుల వెంకన్న ,కోశాధికారిగా బండారి మధు ల తోపాటు తొమ్మిది మంది ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానుగుల వెంకన్న, ధరావత్ బావుసింగ్ ,జినక ప్రసాద్ ,నాను, తార్య ,లింగ ,కత్తుల ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు

# 15 సం.. అభివృద్ధికి నోచుకోని రేజర్లను 18 నెలల్లో అభివృద్ధి చేశా... ఎమ్మెల్యే రాగమయి.

## బి.ఎమ్.ఆర్ సేవలు ఆదర్శనీయం.

## అత్యధిక స్థానాలు గెలిపించి సీఎం కి గిఫ్ట్ ఇవ్వాలి.

సత్తుపల్లి జూలై16(ప్రజా జ్యోతి).

గత 15 సంవత్సరాల కాలంలో అభివృద్ధి అంటే ఏంటో తెలియని రేజర్ల గ్రామాన్ని పూర్తిగా తీర్చిదిద్దుతానని,జరిగిన ఎలక్షన్ లో భాగంగా రేజర్ల గ్రామాన్ని ఆదర్శంగా తయారు చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం రేజర్ల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే దంపతులను గ్రామస్తులు బైక్ ర్యాలీతో సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రూ. 40 లక్షల నిర్మాణం చేపట్టిన వ్యవసాయ గోదామును ఆమె ప్రారంభించారు. అదేవిధంగా పల్లెదావకాన రూ..50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన బతుకమ్మ ఘాట్ లాంఛనంగా ప్రారంభించారు. భీమిరెడ్డి మదన్మోహన్ రెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు షూస్, సాక్సులను ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేజర్ల గ్రామానికి భీమిరెడ్డి సుబ్బారెడ్డి లాంటి మహానుభావులు ఉ ండటం అదృష్టమని, వారి చేసే ప్రతి సేవా కార్యక్రమాలు మా అండదండలు ఉ ంటాయని, అలాంటి వ్యక్తులు ఉండటం రేజర్ల గ్రామస్తులు చేసుకున్నా అదృష్టం అన్నారు. మాట ఇచ్చిన ప్రకారం రైజర్ల గ్రామాన్ని గ్రామం మొత్తం సిసి రోడ్లతో నిర్మించామని,గత 15 సంవత్సరాల నుండి రేజర్ల గ్రామాన్ని పట్టించుకున్న నాథుడే లేడని,వర్షం వస్తే నడవలేని పరిస్థితి అని అలాంటి గ్రామాన్ని తీర్చిదిద్దామని, అంతేకాకుండా నియోజకవర్గంలోని 135 గ్రామాలను అభివృద్ధి దశలో ముందుకు ఉంచామని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడి 18 నెలల్లోనే విద్యార్థులు విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే దంపతులు సహ భక్తి భోజనం చేసినారు. గతంలో హాస్టల్లో ఎన్నో సీట్లు మిగిలి ఉ ండేవని,ప్రస్తుత రోజుల్లో సీటు కావాలని



ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోటి సీఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకాన్ని అమలు చేశారని,పౌష్టికాహారం ఉండాలని 40% డైట్ చార్జీలు, 200% కాస్మెటిక్ చార్జీలను సైతం పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాల ప్రారంభమైన రోజు నుండి విద్యార్థులకు యూనిఫామ్, నోట్ బుక్స్,టెక్స్ట్ బుక్ లను ఇబ్బంది లేకుండా అందించారని అన్నారు. క్వాలిఫై టీచర్స్,విశాలమైన ప్రదేశం ఉండటం వలన ప్రతి విద్యార్థి మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని తెలియజేశారు. నేటి బాలలే రేపటి పౌరులుగా ఉపయోగపడాల,ని అభివృద్ధి చెంది ముందుండాలని సూచించారు. రికమండేషన్ కు వచ్చిన ప్రస్తుతం ఎక్కడ ఖాళీ లేని పరిస్థితి ఉందని, కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి ఇంత బాగుండటానికి ఇదే నిదర్శనమని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ స్థానాలను సంపాదించి సీఎం రేవంత్ రెడ్డికి గిఫ్టుగా ఇవ్వాలని ప్రతి ఒక్కరు అదే దిశగా కష్టపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,మాజీ సర్పంచ్ జక్కుల ప్రభాకర్, చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు,కమల్ పాషా, నారాయణ వరపు శ్రీనివాస్, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు,అభిమానులు విరివిగా పాల్గొన్నారు.

# కేసీఆర్ కు పట్టిన గతే జగదీశ్ రెడ్డికి పట్టడం ఖాయం..

## కాంగ్రెస్ నేత తుమ్మలపల్లి రమేష్..

తల్లాడ, జులై 16 (ప్రజా జ్యోతి న్యూస్):

రాష్ట్రంలోనే జనాధారణ పొందిన జననేత, ఆపద్బాంధవుడు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై అవాకులు, చవాకులు పేరుతో చూస్తూ ఊరుకోమని, నాలుక కోస్తామని కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు తుమ్మలపల్లి రమేష్ హెచ్చరించారు. మంత్రి పొంగు లేటిపై జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం రమేష్ మాట్లాడుతూ తప్పుడు మాటలు మాట్లాడితే సహించేది లేదని అన్నారు. గతంలో పొంగులేటిపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇలాగే మాట్లాడి అధికారాన్ని కోల్పోయి ఫామ్ హౌజులో ఉంటున్నాడని గుర్తు చేశారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, భూభారతి చట్టం, ఉచిత విద్యుత్తు, ఉ చిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, గ్యాస్ సిలిండర్ తదితర సంక్షేమ పథకాలను అందిస్తున్న నాయకుని పై మాట్లాడటం సరైనది కాదన్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉండి బీఆర్ఎస్ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించారని అన్నారు. మరోసారి తప్పుడు కూతలు కోస్తే రాజకీయంగా కనుమరుగైపోతావని జగదీశ్ రెడ్డి ని ఘాటుగా హెచ్చరించారు.



# యేసు మార్గం నేటి మానవాళికి మార్గదర్శకాలు.

## ఏసుక్రీస్తు ప్రార్థన మందిరంలో సమావేశం.

కారేపల్లి,జులై 16,ప్రజా జ్యోతి:

ప్రభు యేసు ప్రవచనాలు నేటి మానవాళికి మార్గదర్శకాలని మండల పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. బుధవారం సింగరేణి మండల పరిధిలోని సీతారాంపురంలోని ఏసుక్రీస్తు ప్రార్థనా మందిరంలో బాబురావు ఆధ్వర్యంలో పాస్టర్స్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్, పిల్లోసిఫ్ అధ్యక్షులు తన్నీరు మధుసూదన్ రావులు మాట్లాడుతూ .కులమత భేదములు లేకుండా ప్రతి ఒక్కరు సహోదర భావము కలిగి ఉండాలని అన్నారు. రైతులు బాగుంటేనే మనమందరము బాగుంటామణి,దేవుడు రైతులను కనికరించి మంచి వర్షాలు కురిసి పంటలు పండాలని ఆ దేవునికి ప్రార్థనలు చేశామన్నారు. బైబిల్లో తెలిపిన విధంగా ప్రతి ఒక్కరు ప్రేమ జాలి దయా కరుణను కలిగి ఉండాలని అన్నారు. అనాథలకు



పేదలకు దిక్కులేని వారిని ఆదరించమని బైబిల్ గ్రంథము చెప్పినట్లుగా దాని ప్రకారముగా సేవకులు అందరూనడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రెటరీ విలియం కేరి,గౌరవ అధ్యక్షులు పాల్ రాజ్,భక్త సింగ్,సాల్మన్, కమలాకర్,లాజరు,ప్రసాద్,స్టీఫెన్ పాల్, సుదర్శన్,జాయింట్ సెక్రెటరీ జాన్ ప్రకాష్,సువర్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

## ఈ నెల 24 న జిల్లాకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాకా

టేకులపల్లి,జూలై16,ప్రజాజ్యోతి:

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ లు పెంచాలని ములకలపల్లి రవి



మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం టేకులపల్లి మండల పరిషత్ కార్యాలయంలో వీహెచ్పీఎస్ , చేయూత పింఛన్ దారుల సమావేశం విహెచ్పిఎస్ జిల్లా నాయకురాలు బోడ అమ్మి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జ్ ములకలపల్లి రవి మాదిగ హాజరై, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నికలలో హామీల మీద హామీలు ఇచ్చి తీరా అధికార పగ్గాలు చేపట్టాక వాటిని నెరవేర్చకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తోందని వారు ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన రోజు నుండి వికలాంగులకు రూ 6000 అలాగే మిగితా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత,గీత బీడీ కార్మికుల పెన్షన్ 4000 పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని వారు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి భోగన్ని అనుభవిస్తున్నాడే గాని,పెన్షన్ దారుల కష్టాల గురించి పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ లు పెంచకపోతే లక్షలాది మంది పెన్షన్ దారులు కాంగ్రెస్ కు దూరం అవుతారని వారు తెలిపారు. పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ,ఈ నెల 24 న జిల్లాలో నిర్వహించే సదస్సుకు ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని వారు తెలిపారు. అందుకే ప్రతి గ్రామం నుండి పెన్షన్ దారులు కదలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పి సీనియర్ నాయకులు దేపంగి రమణయ్య,విహెచ్పిఎస్ జిల్లా నాయకులు డి.సర్వేయ్య, రాజేష్, రమేష్,కృష్ణ,మోతి, వినోద్,తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ పెనుబల్లి మండల చైర్మన్ చెక్కిలాల సందీప్

పెనుబల్లి, జూలై 16 (ప్రజాజ్యోతి):

పెనుబల్లి మండలం ఉప్పలచిలక గ్రామానికి చెందిన చెక్కిలాల సందీప్ ను నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ ఖమ్మం జిల్లా పెనుబల్లి మండల చైర్మన్ గా నియమించినట్లు స్టేట్ చైర్మన్ బద్దిపడగ శ్రీనివాస రెడ్డి బుధవారం వెల్లడించినట్లు ఖమ్మం జిల్లా చైర్మన్ పత్తికొండ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చక్కిలాల సందీప్ మాట్లాడుతూ నియమ నిబంధనలు పాటిస్తూ సంస్థ లక్ష్యాల కోసం పనిచేస్తానని, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్తానని పేర్కొన్నారు. పేదల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు.



# కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

## చెక్కులు పంచుతున్న ఎమ్మెల్యే కోరం

## కాంగ్రెస్ ప్రభుత్వం అంటే అభివృద్ధి ఎజెండా

టేకులపల్లి,జూలై16,ప్రజాజ్యోతి:

మండల కేంద్రంలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్ రైతు వేదిక నందు ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బుధవారం టేకులపల్లి మండలాలకు చెందిన 44 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే అభివృద్ధి ఎజెండాగా ముందుకు సాగుతున్న పార్టీ దమ్మున్న కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉ ంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. రైతులను ఉన్నత స్థాయిలో ప్రత్యామ్నాయ పంటలను ఉన్నతాధికారులచే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ రైతు లాభాల బాటలో పైనుంచే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని వారు తెలిపారు. కానీ బిఆర్ఎస్ పార్టీ వారికి తోచినది , వారు అనుకున్నవన్నీ కుట్రపూరిత రాజకీయాలు చేస్తూ ప్రజలలో మన్నలు పొందాలని విషపూరితమైన రాజకీయలు చేస్తుందని ప్రజలు తీసుకొవాలి అని వారు తెలిపారు. అధికారంలో ఉన్న,లేకున్నా పేద బడుగు, బలహీనవర్గాల. రైతులకు అండగా ఉ ండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వీరభద్రం , ఎంపీడీవో మల్లీశ్వరి, సీఐ తాటిపాముల సురేష్, ఎస్సై ఆలకుంట రాజేందర్, హౌసింగ్ ఏఈ గణేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య దేవనాయక్, ఆత్మ కమిటీ చైర్మన్ బోడా మంగీలాల్,మండల నాయకులు ఇది గణేష్,మోకాళ్ళ పోషాలు, బానోత్ రవి, ఇస్లావత్ రెడ్యా నాయక్, అజ్మీరా శివ, బొడ్డు అశోక్,శంకర్ నాయక్,శ్రీనివాస్, బండ్ల రజిని, సుదీప్ ,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## కళాశాల బాత్రూంలో రక్త పింజర

నాగర్ కర్నూల్ (టౌన్)జులై 16ప్రజా జ్యోతి
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జ్యోతిరావు పూలే బాలుర కళాశాల బాత్రూంలో రక్తపింజర పామును చూసి విద్యార్థులు భయభ్రాంతులకు గురయ్యారు.కళాశాల సిబ్బంది అప్రమత్తమై స్నేక్ క్యాచర్ వంశీకి



సమాచారం అందించగా ఆయన అక్కడికి చేరుకొని చాకచక్యంతో పాముని డబ్బాలో బంధించి జనసంచారం లేని ప్రాంతంలో విడిచి పెట్టాడు.ఎక్కడైనా పాములు కనిపిస్తే వాటిని చంపకుండా 97034 76691 కాల్ చేయాలని స్నేక్ క్యాచర్ వంశీ కోరారు.

## ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి చేరాలి

### -న్యాయ సేవ సంస్థ సెక్రటరీ నసీమ్ సుల్తానా

నాగర్ కర్నూల్(టౌన్), జులై 16(ప్రజా జ్యోతి):
రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ సెక్రెటరీ శ్రీమతి నసీం సుల్తాన బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ క్రాస్ రోడ్ లో గల జ్ఞాన సరస్వతి కళ్యాణ ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా





ఆశ్రమంలోని పరిసరాలను వంటగదిని,వండిన ఆహార పదార్థాలను రుచి చూసారు.అనంతరం బాలలతో మాట్లాడుతూ మీరు మంచిగా చదివి జీవితంలో ఉన్నత స్థాయిలోకి వెళ్లాలని,మీకు ఆశ్రమంలో వసతి సౌకర్యం,ఆహారం అన్ని లభిస్తున్నాయిని మీకు చదువు తప్ప వేరే ధ్యాస ఉండరాదని,మీరు చేయాల్సిందంతా మంచిగా చదువుకోవడమే ఉపాధ్యాయులు,గురువులు చెప్పే పాఠాలను శ్రద్ధగావిని ఆశ్రమానికి మంచి పేరు తెవవాలని అన్నారు,పిల్లలతో ఒక్కొక్కరిని వారి యొక్క ఆశయం ఏంటో అని కనుక్కుని,పరిసరాలు ఆహ్లాదకరంగా ఉన్నాయని,గాలి వెలుతురు సమృద్ధిగా ఉన్నాయి ఇట్లాంటి వాతావరణం ఏ కార్పోరేట్ పాఠశాలల్లో లేదన్నారు.చిన్నారులకు బిస్కెట్ ప్యాకెట్లు మరియు పండ్లు పంపిణీ చేసి నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో ఆశ్రమ ఇన్చార్జ్ నారాయణరెడ్డి,సభ్యురాలు ఇందుమతి,బాలల హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు శ్రీశైలం గౌడ్,మల్లేష్ యాదవ్,అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి.పవన శేష సాయి,సంస్థ సిబ్బంది ఎం.కేశవరెడ్డి,ఎన్.రాజు, వంశీ పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో పంచాయతీరాజ్ చీఫ్ ఇంజినీర్

మొదటిపేజీ తరువాయి..

తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ ఏడాది మార్చి 31న కనకరత్నం పదవీవిరమణ పొందారు. అయితే, ప్రభుత్వం ఆయన పదవీకాలాన్ని మరో ఏడాదిపాటు- పొడిగించింది. కాగా సొంత శాఖలోని డీఈ తాండూరు నుంచి వికారాబాద్‌కు బదిలీ చేయాలని కోరగా.. కనకరత్నం రూ.50వేలు లంచం అడిగారు. దీంతో డీఈ ఏసీబీని ఆశ్రయించారు. దీంతో కనకరత్నం లంచం తీసుకుంటుండగా.. ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పంచాయతీ రాజ్ కార్యాలయంతోపాటు- కేపీహెచ్‌బీ కాలనీలోని ఆయన నివాసంలోనూ సోదాలు నిర్వహించారు. భారీగా నగదు, ఆస్తులు గుర్తించినట్లు తెలుస్తోంది. అనంతరం కనకరత్నంను అరెస్టు చేసినట్లు- ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ వెల్లడించారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం పెద్దపీట..

- సమాజ అభివృద్ధిలో మహిళలది కీలక పాత్ర..
- గ్రామీణ వ్యవస్థలో మహిళా సంఘాల పాత్ర అభినందనీయం..
- నిరంతరం శ్రమించే తత్వం కలెక్టర్ ప్రావీణ్యకే సొంతం
- సిగాచి పరిశ్రమ ఘటనలో కలెక్టర్ ప్రావిణ్య శ్రమ ప్రశంసనీయం..
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్ చెరు లో ఘనంగా ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాలు..
- మహిళా సంఘాలకు 58 కోట్ల 24 లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కుల పంపిణీ..
- 11 కోట్ల 8 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ..
- ప్రమాదాల్లో మృతి చెందిన మహిళా సమైక్య సభ్యుల కుటుంబాలకు 12 లక్షల రూపాయల భీమా పత్రాల అందజేత..
- ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్సీ అంజిరెడ్డి..
- భారీ సంఖ్యలో తరలివచ్చిన మహిళా సమైక్య సభ్యులు..

పటాన్ చెరు/ప్రజాజ్యోతి(జులై16):
గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు సృష్టించి.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళా సమైక్య సంఘాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత అందిస్తోందని.. ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 618 మహిళ సమైక్యలకు 58 కోట్ల 24 లక్షల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలు, 4255 మహిళ సమైక్య గ్రూపులకు





మంజూరైన 11 కోట్ల ఎనిమిది లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను ఆయా గ్రూపులకు అందజేశారు. వివిధ కారణాలతో మృతి చెందిన ఐదుగురు మహిళా సమైక్య సంఘాల సభ్యురాల కుటుంబాలకు 12 లక్షల 50 వేల రూపాయల విలువైన ఇన్సూరెన్స్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజకవర్గంలో 7 వేలకు పైగా మహిళా సమైక్య గ్రూపులు పనిచేయడం సంతోషకరమన్నారు. ఒక మహిళ చదువుతోపాటు ఆర్థిక క్రమశిక్షణ, ఆర్థిక స్వాతంత్రం కలిగి ఉంటే ఆ కుటుంబం ఉన్నత స్థాయికి చేరుకుంటుందని.. ఇందుకు మహిళా సమైక్య సంఘాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయని తెలిపారు. ఒక్కొక్క రూపాయి పొదుపు చేసుకుంటూ లక్షల రూపాయల రుణ సౌకర్యం పొందుతూ కిరాణా దుకాణం మొదలుకొని పెట్రోల్ బంకులు నడిపే స్థాయికి మహిళా సంఘాలు చేరుకోవడం వారి కృషికి అభినందనీయం అన్నారు. ప్రపంచాన్ని మార్చే గొప్ప శక్తి మహిళలకు మాత్రమే ఉన్నదని తన తల్లి ఎప్పుడు చెబుతూ ఉండేదని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. భగవంతుడు సైతం మహిళలకు ప్రణమిల్లాల్సిందేనని తెలిపారు. ప్రస్తుత సమాజంలో మత్తు పదార్థాలు వినియోగం రోజురోజుకీ పెరుగుతోందని.. ప్రతి మహిళా వీటి కట్టడిలో కీలక పాత్ర పోషించాలని విజ్ఞప్తి చేశారు.

**నిరంతరం శ్రమించే తత్వం కలెక్టర్ ప్రావీణ్యకే సొంతం:**
ప్రపంచవ్యాప్తంగా సంచలం సృష్టించిన సిగాచి పరిశ్రమ దుర్ఘటన అంశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చూపించిన ప్రతిభ ప్రతి ఒక్కరి ప్రశంసలు అందుకుందని.. ఇటు ప్రభుత్వానికి అటు బాధితులకు మధ్య సమన్వయం చేసుకుంటూ 15 రోజులపాటు 18 గంటల చొప్పున పని చేస్తూ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా నిలిచిందని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కొనియాడారు. మృతుల కుటుంబాలతోపాటు బాధితుల కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారికి అండగా నిలిచిందని అభినందనలు తెలిపారు. భవిష్యత్తులోనూ పటాన్చెరు నియోజకవర్గ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజ, %ణ=ణూ% జిల్లా అధికారి వెంకటేశ్వర్లు, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, పటాన్ చెరు డిఎస్పి ప్రభాకర్, ఎంపీడీవోలు, తహశీల్ధార్ మున్సిపల్ కమిషనర్ లు జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్, ఐకెపి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా సమైక్య సంఘాల సభ్యులు తదితరులు,పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలకు అడ్డగా రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్

- ఇంద్ర గాంధీ సొసైటీలో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు
- నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న జిహెచ్ఎంసి అధికారులు
- తూతూ మంత్రంగా కూల్చివేతలు
- కూల్చివేసినవే మళ్లీ నిర్మాణాలు
- అక్రమ నిర్మాణం అంటూ గతంలో కూల్చారు
- అప్పుడు అక్రమం, ఇప్పుడు సక్రమం ఎలా
- అధికారులతో మాట్లాడే నిర్మాణం చేపడుతున్నాం- నిర్మాణదారులు
- స్థానికులు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు

రాజేంద్రనగర్,జూలై 16 (ప్రజా జ్యోతి):
ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టాలంటే అది రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని సాధ్యం అనే రీతిలో యదేచ్ఛగా అక్రమ నిర్మాణదారులు రెచ్చిపోతూ ఇష్టం ఉన్నట్లు వ్యవహరిస్తున్న తీరు మైలార్దేవుపల్లి డివిజన్ ఇంద్ర గాంధీ సొసైటీలో కళ్ళకు కట్టొచ్చినట్టు కనిపిస్తుంది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న జిహెచ్ఎంసి అధికారులు మాత్రం నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని ఇంద్ర గాంధీ సొసైటీలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణదారులు షెడ్లు నిర్మించాలని గతంలో జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు హడావిడి చేసి తూతూ మంత్రంగా కూల్చి వేశారు మరి కొద్ది రోజులకే అక్రమ నిర్మాణదారులు కూల్చివేసిన షెడ్లని తిరిగి యదేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్న అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేసిన జిహెచ్ఎంసి అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు అన్నారు. సామాన్యుడు ఇల్లు కట్టుకుంటే అనుమతి లేదంటూ నోటీసులు ఇచ్చి హడావిడి చేసి ఇంటిని సీజ్ చేసే అధికారులకు ఇంద్ర గాంధీ సొసైటీలో భారీ ఎత్తున అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా షెడ్ల నిర్మాణం చేస్తుంటే జిహెచ్ఎంసి అధికారులకు కనిపించడం లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సామాన్యులకు ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయంలా వ్యవహరిస్తున్నారంటున్నారు. గతంలో అక్రమ నిర్మాణం అంటూ కూల్చివేశారు కదా మరి ఎలా నిర్మిస్తున్నారని నిర్మాణదారులను ప్రశ్నిస్తే మేము జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడుకున్నాక నిర్మాణాలు చేపట్టామని అక్రమ నిర్మాణాలు దారులు చెప్పడం పలు అనుమానాలకు తావిస్తోంది. అధికారుల అండదండలు ఉంటే అనుమతులు అవసరం లేదనే రీతిలో అక్రమ నిర్మాణాదార్లు రెచ్చిపోతూ నిర్మాణాలు చేపడుతూనే వెంబడే నిర్మాణానికి రంగులు వేస్తున్నారు. జిహెచ్ఎంసి అధికారులు మాత్రం మేము నోటీసులు ఇచ్చామని చేతులు దులుపుకోవడం ఇందులో గమనార్ధం. ఇంద్ర గాంధీ సొసైటీలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని జిహెచ్ఎంసి అధికారులకు అనేకమార్లు ఫిర్యాదు చేశామని అధికారులు మాత్రం నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారన్నారు. అక్రమ నిర్మాణా దారులు జిహెచ్ఎంసి అధికారుల అండదండలతోనే నిర్మాణాలు చేపడుతున్నారు. ఓ పక్క నిర్మాణం చేపడుతూనే వెంబడే రంగులు వేసేస్తున్నారు. ఎవరైనా ఇల్లు కట్టుకుంటే అనుమతులు తీసుకోవాలంటూ ఒకవేళ అనుమతులు ఆలస్యమైతే నోటీసులు ఇచ్చి ఇంటిని సీజ్ చేసే జిహెచ్ఎంసి అధికారులకు ఇంత పెద్ద మొత్తంలో అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. గతంలో అనుమతులు లేవంటూ కూల్చివేసిన జిహెచ్ఎంసి అధికారులకు కూల్చివేసిన షెడ్లే మళ్లీ నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు అక్రమ నిర్మాణ వాలను కూల్చివేసి నిర్మాణం చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.







# హత్య కేసులో నిందితుల అరెస్టు

### వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి సంపత్ రావు

భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 16 (ప్రజా జ్యోతి)
జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని తిరుమల గిరి గ్రామ శివారు ప్రాంతంలోనీ బుగులోని గుట్టల వద్దా ఈ నెల 10వ తేదీన కొంపల్లి గ్రామానికి చెందిన రవి హత్య కేసులో నిందితులైన అరుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్టు డిఏస్పీ సంపత్ రావు తెలిపారు. బుధవారం రేగొండ పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశంలో డీఎస్పీ సంపత్ రావు,రవి హత్య కేసు వివరాలు వెల్లడించారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొంపల్లి గ్రామానికి చెందిన రేణుక అనే మహిళ తో అక్రమ సంబంధం ఏర్పార్చుకొని జీవనం కొనసాగిస్తున్నాడు. కాగా కొంత కాలంగా రేణుకను అక్రమ సంబంధం ఉందన్న అనుమానంతో వేదించడం శారీరకంగా హింసించడం చేస్తు ఉండే వాడని ఈ విషయం పై పలు మార్లు గ్రామ పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీలు జరిగినప్పటికి రవి ప్రవర్తన లో మార్పు రాకపోవడంతో రేణుక ఆమె కొడుకు



శ్రీకర్, కొంపల్లి గ్రామస్తుడు శ్రీపాల్ ముగ్గురు కలిసి రవిని హత్య చేయాలనీ పథకం పన్నారు. ఈ పథకంలో భాగంగా శ్రీకర్ హనుమకొండకు చెందిన బొమ్మ కంటే ఉదయ్ చందన్ను సంప్రదించి రవిని హత్య చేయడానికి సహాయం కోరాడు ఉదయ్ చందర్ తన బంధువులైన సందీప్ నరేష్లను సంప్రదించి 1,50,000 ఒప్పందం కుదుర్చుకున్నారు.రవిని హత్య చేసేందుకు పాతపల్లి శ్రీకర్, కొంపల్లి, బొమ్మకంటి ఉదయ్ రేగొండ మండలం దమ్మన్నపేట, పసుల సందీప్, దమ్మన్నపేట, ములుగురి నరేష్ దమ్మన్నపేట, కాయిత శ్రీపాల్ కొంపల్లి, పాతపల్లి రేణుక, ఆరుగురు పథకం ప్రకారం రవిని కారులో ఎక్కించుకొని నీ మొదటి భార్య కొడుక్కి ఉద్యోగం ఇప్పిస్తామనీ నమ్మించి కొంపల్లి శివారు లోని వైన్ షాప్ వద్ద మద్యం సేవించి నిందితులు తాగినట్టు నటిస్తూ అర్ధరాత్రి తిరుమల గిరి బుగులోని గుట్టల వద్ద రవిని తాడుతో ఊరి వేసి ఊపిరాడాకుండ చేసి హత్య చేశారు. శవాన్ని చెట్ల పొదల్లో విసిరేసి రవి జేబులో ఇరవై వేల రూపాయలు తీసుకోని హత్యకు ఉపయోగించి న తాడు గద్దెల వద్ద పడేసి వెళ్లారని తెలిపారు. రవి హత్య అనంతరం మొదటి భార్య బంధువుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులు హన్మకొండ లో తాలదాచుకున్నారు. బుధవారం రేగొండ ఎస్సై సందీప్ కుమార్ సిబ్బంది తో కలిసి చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా నిందితులను అదుపులోకి తీసుకుని శ్రీకర్ సెల్ ఫోన్లోని ఫొటోలు ఆధారాలు స్వాధీనం చేసుకొని శ్రీకర్ వాంగములం ఆధారంగా హత్య జరిగిన స్థలం నుండి తాడు వివరాలు సేకరించమని వివరించారు.

## నిధులు రాహుల్‌కు.. నీళ్లు బాబుకు..

మొదటిపేజీ తరువాయి..

చంద్రబాబుకి ధారపోయడానికి మాత్రం లేదా? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీ-ఆర్ నిలదీశారు. కోవర్టులు ఎవరో, తెలంగాణ కోసం కొట్లాడిన వారు ఎవరో... ఈ రోజుతో తేలిపోయిందని స్పష్టం చేశారు. నీ గురువుపై విశ్వాసం చూపించడానికి.. తెలంగాణ విధ్వంసం కావలసిందేనా? అంటూ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకెందుకు రెండు రాష్ట్రాలు, ఇద్దరు ముఖ్యమంత్రులు? నిన్ను ఎన్నుకున్న పాపానికి.. చెరిపేయి సరిహద్దులు! అంటూ సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. తెలంగాణా మీద నీ అక్కసు చల్లారుతుందేమో! జై తెలంగాణా అనాల్సిన బాధ నీకు తప్పుతుందేమో!.. ఒక్క మాట గుర్తు పెట్టు-కో.. ఒక్క బొట్టు- నీరు అక్రమంగా అప్పజెప్పినా, మరో పోరాటం చూస్తావంటూ సీఎం రేవంత్ రెడ్డికి కేటీ-ఆర్ ఘాటు-గా వ్యాఖ్యానించారు. ప్రాంతేతరుడు మోసం చేస్తే తరిమి, తరిమి కొడతాం! ప్రాంతం వాడు మోసం చేస్తే ఇక్కడే పాతి పెడతాం! తెలంగాణను పీక్కుతింటు-న్న రాబందుల పని తప్పక పడతామని ఈ సందర్భంగా కేటీఆర్ హెచ్చరించారు. చర్చలకు రమ్మని సవాళ్లు విసరడం..పారిపోవడం రేవంత్‌కు అలవాటు అయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ రాజకీయాల్లో ప్రతిపక్ష, అధికార పార్టీల నడుమ సవాళ్ల పర్వం కొనసాగుతోంది. మరోసారి సీఎం రేవంత్ రెడ్డిపైకేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు తెలంగాణ భవన్‌లో జరిగిన దళిత బంధు సాధనసమితి సమావేశంలో రేవంత్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాసినప్పుడు రేవంత్ రెడ్డి లాంటి దొంగలు, లంగలు పదవుల్లోకి వస్తారని ఊహించలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందుకే ఐదు సంవత్సరాల పాటు- పదవిలో ఉండే విధంగా రాజ్యాంగం రాశారని అన్నారు. లేకుంటే దేశంలో రేవంత్ లాంటి మోసాగాళ్లను రీకాల్ చేసే వ్యవస్థను కూడా ప్రవేశపెట్టేవారని అన్నారు. రేవంత్‌కు దమ్ముంటే.. కూలిందంటున్న మేడిగడ్డ బ్యారేజి మీదనే చర్చ పెడదాం అని.. చర్చకు.. రా అని సవాలు విసిరి చర్చకు వెళితే రేవంత్ రెడ్డి పారిపోయిండని చురకలు అంటించారు. చర్చకు వస్తవా అని పిలిచి పారిపోయిన పిరికి సన్నాసి రేవంత్ రెడ్డి అని సెటైర్లు వేశారు. మరొకసారి నాగార్జునసాగర్ కట్టపైన చర్చకు వస్తావా అని సవాల్ విసిరిండని.. రేవంత్ రెడ్డికి తెలివిలేక కాళేశ్వరాన్ని కులేశ్వరం అంటు-న్నారని ఫైరయ్యారు. నాగార్జునసాగర్ కట్టమీద కాదు.. కానీ మేడిగడ్డ బ్యారేజ్ మీద చర్చకు రావాలని సవాలు విసిరారు. తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గం చివరి మడి వరకు నిలిచిన నాయకుడు కేసీఆర్ అన్న సంగతి రేవంత్‌కు తెలుసునని కేటీ-ఆర్ అన్నారు. ముఖ్యమంత్రి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని కేటీ-ఆర్ ఫైరయ్యారు. ఇచ్చిన హామీలు అమలు చేయమంటే.. సీఎం రంకెలు వేస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఏం పీక్కుంటారో పీక్కోండని సీఎం పదేపదే అంటున్నారని.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఏం పీక్కుంటారో చూపిస్తారని కేటీఆర్ చురకలంటించారు. రాజకీయాల్లో తిట్లు- వాడడం తమకు ఇష్టం లేదని చెప్పారు. కానీ రేవంత్ రెడ్డికి ఆయన భాషలో చెప్తేనే అర్థమవుతుందని మాట్లాడాల్సి వస్తుందని.. కుక్క కాటుకు చెప్పు దెబ్బ అన్నట్లు- మేము కూడా తిట్లు వాడక తప్పడం లేదని వ్యాఖ్యలు చేశారు.

## బనకచర్లపై చర్చ జరగలేదని అంటారా ?

మొదటిపేజీ తరువాయి..

ఉండదని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్టు, ఇతర అంశాల పరిష్కారానికే కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారని హరీష్ చెప్పారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967